సంపుటము – II
నెం. 1

25 మార్చి, 1998
బుధవారము,
(శక సం. 1920),
చైత్రం – 4.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజీ నెం.
1.	సభా కార్యక్రమము	1
2.	ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు	2
3.	జీరో అవర్	30
4.	అర్జీల సమర్పణ	41
5.	సభా సమక్షంలో ఉంచిన పత్రములు	44
6.	ప్రభుత్వ బిల్లు:	
	1998, ఆంధ్రప్రదేశ్ వేతనములు ఫించను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు. (ప్రవేశపెట్టబడినది)	45
7.	304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు:	
	(1) అనంతపురం జిల్లాలో వర్షాభావ పరిస్థితుల గురించి.	45
	(2) మెదక్ జిల్లాలోని జిన్నారంలో దళితులు, బలహీన వర్గాలవారిపై దౌర్జన్యాల గురించి.	72

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1998.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	: శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	: శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	: శ్రీ పి. చంద్రశేఖర్
	శ్రీమతి కె. ప్రతిభా భారతి
	శ్రీ కర్రా సుబ్బారెడ్డి
	శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్
	శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	: శ్రీ సి. వెంకటేశన్
కార్యదర్శి	: శ్రీ ఎస్. డి. కమలాకర్
సంయుక్త కార్యదర్శులు	: శ్రీ బి. వి. శర్మ
	శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు
ఉప కార్యదర్శులు	: శ్రీ కె. తుల్జానందసింగ్
	శ్రీ అహమద్ అతావుల్లా
	శ్రీమతి టి. అంజనిబాయి
	శ్రీ టి. వి. సత్యనారాయణ
	శ్రీ కె. వి. డేవిడ్ జ్ఞానకన్
సహాయ కార్యదర్శులు	: శ్రీ ఖాజామొయినుద్దీన్
	శ్రీ ఆర్. భాస్కరన్
	శ్రీ ల్తైకూర్ రెహమాన్ అన్సారి
	శ్రీ ఆర్. అంజయ్య
	శ్రీ సయ్యద్ అహమద్
	శ్రీ ఎస్. వి. రామిరెడ్డి
	శ్రీమతి వి. జయకుమారి
	శ్రీమతి ఇందిరాగాంధి
	శ్రీ పి. కాశిరాజు
	శ్రీ కె. హరినారాయణరావు
	శ్రీ పి. వెంకటరామారావు
చీఫ్ రిపోర్టర్	: శ్రీ ఎస్. రాజ సదారామ్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

(పదమూడవ సమావేశము : ఏడవ రోజు)

బుధవారం, మార్చి 25, 1998.

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

(కాంగ్రెస్, సి.పి.ఐ., సి.పి.ఎం. పార్టీలకు చెందిన సభ్యులు తమతమ స్థానాలలో లేచి నిలబడి తమ ఎడ్జర్న్మెంట్ మోషన్లను చర్చకు తీసుకోవలసిందిగా కోరారు)

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- సర్, పార్ట్ టైమ్ లెక్చరర్లను ఎస్మా చట్టాన్ని ఉపయోగించి అరెస్టు చేస్తున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):- 2 సంవత్సరాల క్రిందట వారి డిమాండ్లను అంగీకరించారు. .....

(అంతరాయం)

Mr. Deputy Speaker:- Please take your seats. There is one adjournment motion. The Adjournment Motion given notice of by Sri N. Raghava Reddy, Sri Ch. Rajeswara Rao, Sri M.A. Gafoor, Sri D. Raja Gopal, Sri N. Narasimha Reddy, Sri Jakka Venkaiah, Sri S. Venkata Veeraiah, Sri T. Chenchaiah, Sri K. Ramulu, Sri K. Bojji, Sri Vanka Satyanarayana, Sri Ch. Raji Reddy, Sri V. Narayana Rao, Sri P. Nageswara Rao, Sri K. Ramakrishna, Sri Ch. Vittal Reddy, Sri C. Satyanarayana, Sri G. Yadagiri Reddy, Sri K. Subba Raju with regard to the arrest of sixty Part-Time Junior Lecturers in Osmania University Campus creating serious situation has been disallowed.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, 2 సంవత్సరాల క్రింద అంగీకరించిన డిమాండ్లను అమలుపరచకుండా వారిపై 'ఎస్మా'ను ఉపయోగించడం అనేది చాలా అన్యాయం. ఇది ఉద్యోగులపట్ల గవర్నమెంటుయొక్క వైఖరిని తెలియజేస్తున్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు 304 క్రింద నోటీసు ఇవ్వండి, నేను ఎలౌ చేస్తాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- మీరు దానిని 304 క్రింద మార్చండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను ఎలా చేస్తాను.

ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు

కనక దుర్గమ్మ వారధినుండి ట్రాఫిక్ మళ్లింపు

61—

*4724-(కె)-సర్వశ్రీ ఎ. బాబూరావు (చేపురుపల్లి), గద్దె రామమోహన్ (గన్నవరం), ఎస్. స్వామిదాస్ (తిరువూరు):- పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కృష్ణా బ్యారేజ్ మీద భారీ వాహనాల రాకపోకలను నిరోధించి, విజయవాడ గుంటూరుల మధ్య ట్రాఫిక్‌ను కనకదుర్గమ్మ వారధి మీదుగా మళ్లించిన విషయం వాస్తవమేనా;

(ఆ) కనకదుర్గమ్మవారధి టోల్‌గేటు కాంట్రాక్టరు నుండి వచ్చిన వత్తిడి కారణంగా ఆ విధంగా చేసిన విషయం వాస్తవమేనా;

(ఇ) లేనిచో, ట్రాఫిక్‌ను మళ్లించటానికిగల కారణాలెవ్వి?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- (అ) అవునండీ.

(ఆ) లేదండీ.

(ఇ) బారేజి కుడిప్రక్కగా, దెబ్బతిన్న ఎనిమిది స్కోర్ తూముల గేట్లస్థానే క్రొత్త వాటిని అమర్చే పనిని సాగునీటి శాఖ అధికార్లు చేపట్టడానికి వీలుగా, 01-11-1996 నుండి 31-7-1997 తేదీవరకు ప్రకారం బారేజిమీద ట్రాఫిక్‌ను నిషేధించడం జరిగింది. కొత్తవాటిని తిరిగి అమర్చిన తరువాత 31-7-1997 తేదీనుండి అన్ని వాహనాల రాకపోకలను పునరుద్ధరించడమయింది.

శ్రీ ఎ. బాబూరావు:- అధ్యక్షా, ఈ గేట్లు దాదాపు 8 మాసాలు మూసివేసామని చెబుతున్నారు. గేట్లు అమర్చింది వేసవికాలంలో - 3 మాసాలు పనిచేశారు. ఇంతకాలం మూసివేయడంవల్ల పబ్లిక్‌కు నష్టమేకాకుండా, ఆర్.టి.సి.కి సుమారు రోజుకు రూ. 50,000/- టోల్ గేట్లకు డబ్బు చెల్లించే పరిస్థితి ఏర్పడింది. గవర్నమెంటు ఆర్డరు ప్రకారం మూసివేశారు కాబట్టి మళ్ళీ లెఫ్ట్ స్లైడ్ గేట్లు అమర్చవలసిన అవసరం వుంది. ఈ విషయంపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ–పడమర):– అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. ఈ ట్రాఫిక్ డైవర్షన్ చేసి ఇబ్బంది కలుగజేస్తున్న పరిస్థితుల గురించి గతంలో జీరో అవర్ సందర్భంగా నేను తెలియజేశాను. తరువాత పిటిషన్‌ద్వారా తెలియజేసిన తరువాత తమరి నాయకత్వాన విజయవాడ నగరానికి ప్రత్యేకంగా వచ్చి మీరు తీసుకున్న చర్యలవల్ల 97వ సంవత్సరం 7వ మాసం నుండి ట్రాఫిక్ యధాతథంగా పునరుద్ధరించబడింది. ప్రజలు సంతోషిస్తున్నారు. కాని ఇదే సందర్భంలో ప్రైవేటు వాహనాలను ఎలో చేయడంలేదు. అందువల్ల ఇబ్బందికరమైన పరిస్థితి వుంది. అక్కడ కాంట్రాక్టర్లు కుమ్మక్కవుతున్నారు. ప్రైవేటు, భారీ వాహనాలను అనుమతించేందుకు చర్యలు తీసుకోవాలి. దీనికి సంబంధించినంత వరకు ఆర్. అండ్ బి.కి సంబంధించిన ఒక కాంట్రాక్టరు చర్యలవల్ల ఇదంతా జరిగిందనే అభిప్రాయం వినవస్తోంది. ఇటీవల కనకదుర్గమ్మ వారధి గురించి ఒక కాంట్రాక్టరు కోటానుకోట్ల రూపాయలు చెల్లించకుండా అర్ధాంతరంగా వెళ్ళిన మాట వాస్తవమేనా? ఎందుకంటే అక్కడ పెద్ద ఆందోళన జరుగుతోంది. దీనిమీద చర్యలు ఏమి తీసుకునా రు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఈ నోకరు తూముల గేట్ల రిప్లేస్‌మెంట్ కోసం క్రేన్లు, ఇతర పరికరాలను బ్యారేజ్‌మీద వుంచి పనులను చేయవలసి వుంటుంది. కాబట్టి, ఆ కారణంగా వాహనాలను నిషేధించడం జరిగింది. ఎప్పుడైతే గవర్నమెంటు ఆర్డరువల్ల ట్రాఫిక్‌ను రిస్టోర్ చేసామో అప్పటినుండి అన్ని వాహనాలు తిరుగుతున్నాయి. సుబ్బరాజుగారు చెప్పింది – భారీ ప్రయివేటు వాహనాలను అనుమతించడంలేదని అన్నారు. బ్యారేజ్ పాడవకుండా ఎక్కువ బరువు కలిగిన వాహనాలను నిషేధించి వుండవచ్చు. అటువంటివి ఏమైనా వుంటే ఎగ్జామిన్ చేసి తగు చర్యలు తీసుకుంటాము. ఆర్. అండ్ బి. కాంట్రాక్టర్‌కు సంబంధించి సరియైన సమాచారం ఇవ్వలేదు అయినా. ఆ విషయంమీద కూడా తగు విధంగా చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూర్):– అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని ఒకటి కోరుతున్నాను. టోల్‌గేట్లవద్ద డబ్బులు కలెక్టు చేయడంలో ఏమైనా గైడ్‌లైన్స్ వున్నాయా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇది ఈ ప్రశ్నకు సంబంధించింది కాదు.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:– దీనికి సంబంధించిందే We want to know. దీనికి గైడ్‌లైన్స్ ఏమిటి? ఏ రకంగా కలెక్టు చేస్తారు, బ్రిడ్జి నిర్మాణానికి కావలసిన మొత్తం అంతా ఎంత కాలంలోపల కలెక్టు చేయాలనుకుంటున్నారు, నిర్మాణం ఎప్పటిలోగా పూర్తవుతుంది అనే పర్టిక్యులర్స్ బ్రిడ్జి దగ్గరపెడతారా? ఎందుకంటే కొన్ని పాతబ్రిడ్జెస్ వారి డబ్బు కలెక్టు అయిన తరువాత కూడా ఇంకా కలెక్టు చేస్తూ, మోయలేని భారాన్ని ప్రజలమీద పెడుతున్నారు. ఉదాహరణకు కల్వూరు బ్రిడ్జివద్ద 15, 16 సంవత్సరాలుగా డబ్బు కలెక్టు చేస్తున్నారు. ఆ పర్టిక్యులర్స్ ఏమైనా బ్రిడ్జిముందు పెడతారా? బ్రిడ్జి ముందరపెడితే సరిపోతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇది ఆర్. అండ్ బి.కు సంబంధించింది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- దీనికి సమాధానం నేను చెప్పగలిగినా నేను చెప్పకూడదు. ఆర్. అండ్ బి. మినిస్టర్ గారిద్వారా తెలుసుకోవడం మంచిది.

మహిళా ఆర్థిక సహాయ సంస్థ డిపాజిట్లు

62—

*7041-(వ్రా)- సర్వశ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్), ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్), గాదె వెంకటరెడ్డి (పర్చూరు), డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు), కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు), జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి), డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్), ఇ. పత్రాపరెడ్డి, ఎన్. వెంకట రామరాజు (కైకలూరు):- స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రభుత్వ శాఖ ఏది కూడా తన డబ్బును ప్రయివేటు బ్యాంకులో డిపాజిటు వేయరాదను ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించి మహిళా ఆర్థిక సహాయ సంస్థ 1994-97 సంవత్సరముల కాలంలో కోట్లాది రూపాయలను ఆర్యన్ సహకార బ్యాంకు అనే ప్రయివేటు రంగ బ్యాంకులో ఫిక్స్‌డ్ ఎకౌంటులో డిపాజిటు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) గడువు ముగిసినమీదట కార్పోరేషనువారు డబ్బును వాపసు తీసుకొనగోరినపుడు, ఆర్థిక క్లిష్ట పరిస్థితివల్ల ముందు చేసిన డిపాజిట్లను తిరిగి చెల్లింపజాలమని ఆ బ్యాంకు అశక్తతను వ్యక్తం చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో డబ్బును రాబట్టడానికై ఆ బ్యాంకుపైన, అందుకు బాధ్యులైన అధికారులపైన కూడా తీసుకున్న చర్య ఏమిటి?

మహిళా, శిశు సంక్షేమ శాఖమంత్రి (శ్రీమతి పి. అరుణ):- (అ) అవునండి. హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థ లిమిటెడు 1993-94లో హైదరాబాదు, నల్లకుంటలోని ఆర్యన్ సహకార అర్బన్ బ్యాంకు లిమిటెడు బ్రాంచిలో రూ.180.00 లక్షలను ఫిక్సెడ్ డిపాజిట్లుగా ఉంచింది.

(ఆ) డిపాజిటు పరిపక్వకాలం పూర్తయిన తర్వాత రూ.180.00 లక్షలకుగాను 1997 సంవత్సరంలో రూ. 17.00 లక్షల మొత్తాన్ని బ్యాంకు చెల్లించింది. పరిపక్వ కాలం పూర్తయిన తర్వాత ఎంత వత్తిడిచేసినప్పటికి మిగిలిన రూ.163.00 లక్షల మొత్తాన్ని బ్యాంకు సదరు కార్పొరేషనుకు చెల్లించలేదు.

(ఇ) ఫిక్సెడు డిపాజిటును వడ్డీతోపాటు రూ. 1,95,30,891.55 పైసల చెల్లింపు నిమిత్తం సదరు కార్పొరేషను హైదరాబాదులోని సిటి సివిలు కోర్టులో 13-10-1997 తేదీన

ఆర్యన్ సహకార అర్బన్ బ్యాంకు లిమిటెడుపై డబ్బును రాబట్టే దావాను దాఖలుచేసింది. సహకారరంగ బ్యాంకుల్లో డబ్బును డిపాజిటు చేయడం/డిపాజిట్లను నవీకరించడంద్వారా తప్పుడు నిర్ణయం తీసుకున్నందుకు సదరు కార్పొరేషను యొక్క అప్పటి మేనేజింగు డైరెక్టరుపై కూడ ప్రభుత్వం క్రమశిక్షణా చర్యను ప్రారంభించింది. విచారణ పురోగతిలో ఉంది. బ్యాంకుపై క్రిమినలు దావాను దాఖలు చేయవలసిందిగా కూడ 27-11-1997 తేదీన హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సహాయ సంస్థ లిమిటెడు మేనేజింగు డైరెక్టరును మండలి ఆదేశించింది.

9.10 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమయినది. ఎందుకంటే మహిళా, శిశు సంక్షేమ శాఖ సుమారు 1 కోటి 80 లక్షలు ఒక ప్రైవేట్ బ్యాంకులో డిపాజిట్ చేయడం జరిగింది. అలా మహిళా శిశు సంక్షేమ శాఖ డిపాజిట్ చేయవచ్చా? ఆ విధంగా డిపాజిట్ చేసిన తరువాత ఆ పరిపక్వకాలం పూర్తయిన తరువాత 17 లక్షల మొత్తాన్ని మాత్రమే చెల్లించడం జరిగిందని రెండవ ప్రశ్నకు చెప్పారు. 3వ ప్రశ్నకు రూ. 1,95,30,891.55 పైసల చెల్లింపు నిమిత్తం సదరు కార్పొరేషను హైదరాబాదులో సిటి సివిలు కోర్టులో 13-10-1997న ఆర్యన్ సహకార అర్బన్ బ్యాంకు లిమిటెడ్‌పై డబ్బును రాబట్టే ధావాను దాఖలు చేసింది అని అన్నారు. అసలు ఆర్యన్ సహకార బ్యాంక్ దివాలా తీసిందా, ఉన్నదా? బ్యాంక్ ఉన్నట్లయితే, డబ్బు ఎందుకు రికవరీ చేయలేదు. ప్రైవేట్ బ్యాంక్‌లో నార్మ్సుకి వ్యతిరేకంగా ప్రభుత్వ డబ్బును డిపాజిట్ చేసిన ఆ మేనేజింగ్ డైరెక్టర్ ప్రస్తుతం సర్వీస్‌లో ఉన్నారా, లేదా?

శ్రీ కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):- అది మీ ప్రభుత్వ పాలనలోనే జరిగింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అది 1993-94 అయినప్పటికి మేము మా బాధ్యత నెరవేరుస్తున్నాము. మంత్రిగారికి తమద్వారా మనవిచేసేది ఏమిటంటే, ఈ బ్యాంక్‌వారు డిపాజిటు పరిపక్వకాలం పూర్తయిన తరువాత డబ్బును చెల్లించకపోవడంవల్ల సిటీ సివిల్ కోర్ట్‌లో కేసు వేశారని అన్నారు. సదరు అధికారులమీద ఏమి చర్యలు తీసుకున్నారు? వారిని వెంటనే సస్పెండ్ చేయాలి. ఆ బ్యాంక్ యొక్క ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది? ఆ బ్యాంక్ నుండి డబ్బు రాబట్టుకోవడానికి సిటీ సివిల్ కోర్ట్‌లో కేసు వేయడంకన్నా వేరే పద్ధతిలో చేసి, ఆ బ్యాంక్ లైసెన్స్ క్యాన్సిల్ చేయవచ్చు కదా? ఇటువంటి అర్బన్ బ్యాంక్‌లు చాలా వస్తున్నాయి. ఎక్కువ వడ్డీ ఇవ్వడంతో పబ్లిక్ డిపాజిట్స్ చేస్తున్నారు. ప్రజలు నష్టపోతున్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ సదరు అధికారిని సస్పెండ్ చేయకుండా ఎందుకు ఊరుకున్నారు.

శ్రీమతి పి. అరుణ:- గౌరవసభ్యులు జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, బ్యాంక్‌లో డబ్బు వేశారు, ప్రైవేట్ బ్యాంక్‌లో ఎందుకు వేశారని అడిగారు. 1993-94లో అప్పుడున్న డైరెక్టర్ బ్యాంక్‌లో వేయడం జరిగింది. ప్రైవేట్ బ్యాంక్‌లో వేయకూడదని అప్పుడున్న నార్మ్సులో లేదు. డైరెక్షన్ మాత్రమే ఇవ్వడం జరిగింది. వేయకూడదని లేదు. మా దృష్టికి 1996లో వచ్చింది. మేము ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర్ చేశాము. మేనేజింగ్ డైరెక్టర్, కామేశ్వరరావుగారు ఆయన స్వయంగా వచ్చి విచారణ చేసి రిపోర్ట్ ఇచ్చారు. దానిమీద

మా సెక్రటరీగారు సంతృప్తిచెందక జి·ఏ·డి·కి దీనిని రెఫర్ చేశారు· దీనిమీద ప్రభుత్వం తక్షణ చర్య తీసుకోవడానికి సివిల్ కోర్టులో కాకుండా క్రిమినల్ కేసు కూడా బుక్ చేయడం జరిగింది·

శ్రీ ఎం· కోదండరెడ్డి:— అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చాలా అమాయకంగా సమాధానం చెబుతున్నారు· 1992లో ఇదేవిధంగా, సమస్య తలెత్తింది· ప్రభుత్వ సొమ్ము ఒక ప్రైవేట్ బ్యాంక్‌లో డిపాజిట్ చేశారు· ఈ విషయంలో అశోక్ గజపతిరాజుగారు ఇటువైపు నుండి పెద్దగా అల్లరి చేశారు· అప్పుడు ప్రభుత్వం ఆదేశం ఇచ్చింది· ఇకముందు అంటే భవిష్యత్తులో ప్రభుత్వానికి సంబంధించిన డబ్బుని ఇటువంటి ప్రైవేట్ బ్యాంకులలో డిపాజిటు చేయవద్దు అని అన్నారు· కిక్‌బ్యాగ్స్‌కి ఆశపడి అధికారులు ప్రభుత్వ డబ్బును అక్కడ డిపాజిట్ చేస్తున్నారు· ప్రతిభాభారతిగారు అది కాంగ్రెస్‌పార్టీ పరిపాలనలో ఉన్నప్పుడు జరిగిందని అన్నారు· తమరిద్వారా మనవిచేసేది ఏమిటంటే, ఇది అంతా ప్రభుత్వానికి సంబంధించిన సొమ్ము· ఎవరి కాలంలో అయినా ఇది ప్రజల సొమ్ము· సదరు మేనేజింగ్ డైరెక్టరుమీద ఏ విధమయిన చర్య తీసుకున్నారు? ఈ విధంగా డిపాజిటు చేసిన వాటిపై కోర్టుకు వెళితే ఎంతకాలం పడుతుంది? బ్యాంక్ దివాళా తీస్తుంది· అధికారులు వెళ్ళిపోతారు· కార్పొరేషన్ పోతుంది· ప్రభుత్వం ఇన్ని సంవత్సరాలుగా ఎందుకు ఊరుకుంది? ప్రభుత్వం ఏ విధమయిన చర్య తీసుకుంటుంది? కేవలం కోర్టులో కేసు ఉందని, చేతులు దులుపుకున్నామని చెప్పడం మంచి పద్ధతికాదు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:— మంత్రిగారు మాట్లాడుతూ, అతిత్వరలోనే చర్య తీసుకోబడు తుందని అన్నారు· 1994 నుండి ఇప్పటివరకూ ఉన్నా త్వరలోనే అని అన్నారు· అసలు డిపాజిట్ పెట్టింది వడ్డీతోబాటు రూ·1,95,30,891·55 పైసలు బాకీ రావలసి ఉంది· మొత్తం పోయిందా? వడ్డీ కూడా ఇవ్వలేదు· అసలు ఆ బ్యాంకికి ఆస్తులు ఏమి ఉన్నాయి? ఎవరి పేరుతో ఉంది· అసలు ఏమయినా ఆ పరిశోధన వివరాలు ఉన్నాయా? ప్రశ్న వేసిన తరువాత విచారణ వారి కాలంలో జరిగితే అది ఎందుకు బయటపడలేదు అనడం భావ్యంకాదు· మీ పరిపాలనలో అయ్యింది అంటే అయిపోతుందా? అసలు ఎవరి కాలంలో జరిగింది అనేది నిరూపించి తప్పు ఫలానా వారిది అని చెప్పి శిక్ష వేయడం వారికి లేదా? ఇది ప్రజల డబ్బు కాదా? వారిది, వీరిది వారికాలం, వీరి కాలం అనడం ఏమిటి?

శ్రీమతి వి· అరుణ:— కోదండరెడ్డిగారు చెప్పారు· దోషులు ఎవరయినా శిక్షింపడం జరుగుతుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను· ఆల్‌రెడి క్రిమినల్ కేసు పెట్టడం జరిగింది· ఒకసారి మేనేజింగ్ డైరెక్టర్‌ని పిలిపించి ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర్ చేయడం జరిగింది· 1993లో ఇది జరిగింది· రెండు సంవత్సరాలు ఆగాము· డబ్బులు వస్తాయని అనుకున్నాము· 1996లో దీనిమీద చర్య తీసుకోవడానికి ఫైల్ మూవ్‌చేసి వెంటనే డబ్బులు చెల్లించవలసిందిగా బ్యాంక్‌వారికి చెప్పడం జరిగింది· 17 లక్షల రూపాయలు వారు అప్పటి కప్పుడు చెల్లించారు· వారు ఇచ్చిన రిపోర్ట్‌మీద మా సెక్రటరీ, మేము సంతృప్తిచెందక మళ్ళీ జి·ఏ·డి·కి పెట్టాము· గత నెలలో ఎంక్వయిరీ జరగడం, ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర్

చేయడం జరిగింది· దోషులు ఎవరయినా తప్పకుండా శిక్షించడం జరుగుతుంది· గౌరవ సభ్యులు రాఘవరెడ్డిగారు చెప్పారు· తప్పు ఎవరు చేసినా బ్యాంకులో వేసిన మొత్తం, వడ్డీ, అన్ని వివరాలతో నావద్ద సమాచారం ఉంది· తప్పుచేసిన వారిని శిక్షించడం జరుగుతుంది· ఎవరు చేశారన్నది-వారందరికి తెలుసు·

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- 1 కోటి 95 లక్షలు రావలసి ఉంది· సదరు మేనేజింగ్ డైరెక్టర్‌ని ట్రాన్స్‌ఫర్ చేశామని అన్నారు· ఇది ప్రజల సొమ్ము· దావా వేశామన్నారు· అసలు ఆ బ్యాంక్‌కి ఏమయినా ఉందా? సొమ్ము రాబట్టడానికి ఉందా? ఊరికే కోర్ట్‌కి వెళ్ళి ఇంజక్షన్ అదీ అనడం కాదు· ప్రజా ధనం రాబట్టడంకోసం బ్యాంక్ దగ్గర డబ్బు ఉందా? ఈ విధంగా చేసిన అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశాము, ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర్ చేశామని అన్నారు· మనీ ప్రొటెక్షన్ కావాలి· అసలు పొజిషన్ ఏమిటి? బ్యాంక్‌వద్ద డబ్బు ఉందా? దివాలా తీసిందా? కారకులయిన సదరు అధికారి ఎక్కడ ఉన్నారు· వారిని ఎందుకు సస్పెండ్ చేయలేదు·

9:20 ఉ· శ్రీ డి· నాగేందర్:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థవారు ఆర్యన్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో ఒక కోటి 80 లక్షల రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినట్లుగా మంత్రిగారు సమాధానం చెప్పారు· Out of Rs.1,80,00,000/- the Bank has paid a sum of Rs. 17 lakhs after its maturity in the year 1997. దీంట్లో 17 లక్షల రూపాయలు ఇంట్రస్ట్ రూపంలో వారు ఇచ్చారని చెప్పడం జరిగింది· కోటీ 80 లక్షల రూపాయలు ప్రభుత్వ ధనం రూల్స్‌కి వ్యతిరేకంగా డిపాజిట్ చేస్తే, తోటి శాసనసభ్యులు మీ (కాంగ్రెస్) హయాంలోనే అని అంటున్నారు· మీ హయాంలో జరిగిందా? మా హయాంలో జరిగిందా అని వివరించడంవల్ల ప్రజలు చూస్తున్నారు· అసలు అంత పెద్ద మొత్తంలో డబ్బుని డిపాజిట్ చేసిన ఎం·డి· ఎవరు? వారిపైన ఏ రకమైన చర్యలు తీసుకొన్నారు? ఆయన మన రాష్ట్రంలో ఇప్పటికీ పని చేస్తున్నారా? ఆయనపై ఏమి చర్యలు చేపడతారో తెలియజేయండి·

శ్రీ అసదుద్దీన్ ఓవైసి (చార్మినార్):- అధ్యక్షా,······

శ్రీ డి· నాగేందర్:- మంత్రిగార్ని సమాధానం చెప్పమనండి· మేము ఒకటి చెపుతుంటే వారు వేరొకటి చెపుతుంటారు·······

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఏమి మాట్లాడినా అవి రికార్డుల్లోకి పోవు·

Sri.Asaduddin Owaisi:- Speaker Sir, I have a few supplementaries to ask. The Aryan Co-operative Urban Bank has many branches in the City. I want to know whether the Government has made any representation to the Reserve Bank of India to

cancel their permission. Secondly, why hasn't the Government, as of now, filed attachment petition in respect of the assets of this Bank? Thirdly, why hasn't the Government initiated any criminal action against the Managing Director concerned? These are the questions on which I want the Government to respond.

శ్రీమతి పి. అరుణ:- అధ్యక్షా, అప్పుడున్న ఎం.డి. శ్రీ జి. కామేశ్వరరావు, 1983 ఐ.ఎ.ఎస్. బ్యాచ్ మణిపూర్ క్యాడర్‌కి చెందిన వారు. ఆయన అక్కడ నుండి ఇక్కడికి డెప్యుటేషన్‌పైన రావడం జరిగింది. ఆయనను ఈ కార్పొరేషన్‌కి ఇన్‌ఛార్జ్‌గా వేయడం జరిగింది. మూడు సంవత్సరాలు పూర్తైన పిదప కేంద్ర ప్రభుత్వానికి రెఫర్ చేయడం జరిగింది. ఆయనపై కేసులు ఫైల్ చేశాము. ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకొంటున్నాము. జి.ఎ.డి. ద్వారా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి పంపడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఆనాడు ఉన్న నార్మ్స్ ప్రకారంగా ఆ బ్యాంకులో డిపాజిట్ వేయడం జరిగింది. ఇందులో అతనికి ఫేవర్ చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదు. దోషులు ఎవరైనా ప్రభుత్వం ఖచ్చితంగా శిక్షిస్తుందని తెలియజేస్తున్నాను. క్రిమినల్ కేసు కూడా పెట్టాము. అటాచ్‌మెంట్ విషయమై తప్పకుండా చర్యలు తీసుకొంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ ప్రశ్న మేము వేశాము. లిస్టు ప్రకారంగా పేర్లను పిలిచి మాకు అవకాశం ఇవ్వండి. మమ్మల్ని మాట్లాడనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ ప్రశ్న అయిన తరువాత నుండి సిగ్నేటరీలు కాని వారిని ఎవర్నీ పిలవను. మీరు కూడా అందుకు ఒప్పుకోవాలి. మీరు కూర్చోండి నేను ఇస్తాను.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, సభాధ్యక్షుల వారి అనుమతి మేర ఎవరైనా మాట్లాడవచ్చు. అందరికి అవకాశం దొరుకుతుంది. ఉమెన్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డబ్బు అంత పెద్ద మొత్తములో ప్రయివేటు బ్యాంకులో డిపాజిట్ చేయుటకు అనుమతించిన ఉన్నతాధికారి ఎవరు? ఆ ప్రయివేటు బ్యాంకు నిర్వాహకులు ఎవరు? వారిద్దరి మధ్య సంప్రతింపులు జరిగితేనే తప్ప అందులో డిపాజిట్ చేయరు. ఎం.డి. అనుమతినిచ్చిన ప్రభుత్వాధికారి ఎవరు? వారు అనుమతి ఇవ్వందే ఈ కార్యక్రమం జరుగదని తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. అరుణ:- అధ్యక్షా, ఇది 1993-94వ సంవత్సరంలో డిపాజిట్ వేయడం జరిగింది. ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ అన్నది సెపరేట్ బాడీ. దీనికి ఛైయిర్ పర్సన్

ఉంటారు· ఫ్రెయిర్ పర్సన్ మరియు ఎం·డి· ఇద్దరు కలసి ఫ్రెండ్లీగా చేసి డిపాజిట్ చేశారు· ఇది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగింది· అప్పటి ఫ్రెయిర్ పర్సన్ శ్రీమతి పి·జె· అమృత కుమారి, మాజీ ఎం·ఎల్·ఎ· ఈ అంశం రెండు సంవత్సరాల క్రితం మా దృష్టికి వచ్చింది· కాంగ్రెసు హయాంలో జరిగింది కాబట్టి అప్పుడు ఉన్న వారి డీలింగ్స్ నాకు ఎట్లా తెలుస్తాయి? ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నించి ఆ డబ్బుని బ్యాంకు నుండి తీసుకువచ్చి సద్వినియోగపరచాలన్న ఉద్దేశ్యంతో ఉంది· సివిల్ సివిల్ కోర్టులో క్రిమినల్ కేసు పెట్టాము· సంబంధిత అధికారులపైన, బ్యాంకుపైన చర్యలు తీసుకొంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను·

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:– అర్బన్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యాజమాన్యం ఎవరు?

శ్రీమతి పి· అరుణ:– ఇది ప్రయివేటు బ్యాంకని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను·

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ఇందులో రెండు ఇష్యూలు ఉన్నాయి· అది ప్రయివేటు బ్యాంకు· నిబంధనలకు విరుద్ధంగా అందులో డిపాజిట్ చేశారు· అలా చేయడానికి వీలు లేదు· 1993–94లో డిపాజిట్ చేస్తే 1998 అయినా ఇంకా ఏమీ చర్యలు చేపట్టలేదు· ఆ కాలంలో పనిచేసిన ఎం·డి· గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి వెళ్ళారని అన్నారు· ఐ·ఎ·ఎస్· అధికారిపై చర్యలు తీసుకోవాలంటే కేంద్ర ప్రభుత్వంకి వ్రాసి చర్యలు తీసుకోవాలి· It requires permission of the Government of India. I agree with that. But there are instances where the IAS Officers are suspended even without getting permission from the Government of India. Why is the Government not taking action to suspend the officer who is responsible for depositing the huge amount againslt the rules and regulations of the Government? Why have

9·30 ని· you not taken steps for the attachment of the properties of the Bank? Thirdly, whether the Bank is in existence or not and whether it has already collapsed? The Government should give information as to who are the managing partners of the Bank etc., This is all the information we want. Unless we get this information, we cannot proceed further. The Government cannot give proper answer without this. Sir, therefore, it is better to postpone the question or to appoint a House Committee in this regard. This is our request, Sir.

శ్రీమతి పి. అరుణ:— అధ్యక్షా, ముందుగానే నేను మనవి చేశాను. ఇది సెపరేట్ బ్యాంకు. ఐ.ఎ.ఎస్. క్యాడర్‌కి చెందిన అధికారులను శిక్షించేందుకు ఎంక్వయిరీ చేయవలసిందిగా జి.ఏ.డి. అధికారులకు రెఫర్ చేశాము. వారు క్లారిఫికేషన్‌కోసం కేంద్రానికి పంపించడం జరిగింది. వారి నుండి వచ్చిన ఎక్స్‌ప్లనేషన్ మాకు సంతృప్తికరంగా లేకపోవడంవల్ల తిరిగి జి.ఏ.డి. వారికి రెఫర్ చేయడం జరిగింది. ఆ బ్యాంకు యిప్పుడు వుందా లేదా అని గౌరవ సభ్యులు అడుగుతున్నారు. గౌరవ సభ్యులకు నేను చెప్పేదేమంటే ఆ బ్యాంకు వుంది. అది యింకా నడుస్తూనేవుంది. ఆ బ్యాంకు మీద కూడా చర్యలు తీసుకుంటామని తమద్వారా మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ధనాన్ని, ప్రజల ధనాన్ని సద్వినియోగపరచాలనే మేము చూస్తున్నాము. అసలే అంశం అప్పటో్ వున్న కాంగ్రెసు ప్రభుత్వమే చేపట్టింది. ఆ దుర్వినియోగంలో ఐ.ఏ.ఎస్. అధికారులు వున్నప్పటికీ ప్రభుత్వ పరంగా తీసుకోవలసిన చర్యలకోసం మేము గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సమాచారం తెలియచేయడం జరిగింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— మీరు ఎటాచ్‌మెంట్‌కు పెట్టండి.

డా. డి. ఎల్. రవీంద్రారెడ్డి:— ప్రభుత్వం అప్పుడు ఏ పార్టీది అనికాదు. అధికారంలో ఎవరు వున్నారని కాదు. అమృత కుమారి వుందా? మరొకరు వున్నారా? అని కాదు. ప్రభుత్వం అన్నది కంటిన్యువస్ ప్రాసెస్. కామేశ్వరరావుగారు ఇందుకు బాధ్యులు అన్నారు. ఆయన యిప్పుడు యిక్కడ లేరు మణిపూర్‌లో వున్నారన్నారు. అంటే వారిని వదలి వేస్తారా? ఈనాడు మహిళా కోపరేటివ్ బ్యాంక్స్, సొసైటీలు పుట్టగొడుగుల్లా ఈ హైదరాబాదులో చాలా ఏర్పడ్డాయి. అర్బన్ బ్యాంక్స్ ఆఫీసర్స్ ఒక శాతం, 2 శాతం కమీషను కోసం నేషనలైజ్డ్ బ్యాంక్స్‌లోకాకుండా ప్రయివేట్ బ్యాంక్స్‌లో డబ్బులు వేస్తున్నారు. జి.ఓ.లకు విరుద్ధంగా డబ్బు డిపాజిట్ చేస్తున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— ఈ విషయాలు ఇటీవల నా దృష్టికి వచ్చాయి. ఒకటి రెండు డిపార్ట్‌మెంట్స్‌లో ఈ విధంగా జరిగినట్లుగా తెలిసింది. నేను వారికి ఇనస్ట్రక్షన్స్ యిచ్చాను. ఈ కార్పొరేషన్స్ పైనా, డిపార్ట్‌మెంట్స్‌పైనా ఎవరు ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకోవలసిందిగా తెలియజేయడం జరిగింది. వారిపై ఎంక్వయిరీ చేయించి తప్పకుండా తగు యాక్షను తీసుకుంటానని మీద్వారా తెలియజేసుకుంటున్నాను. మీద్వారా నేను అధికారులకు తెలియజేసేదేమంటే, ప్రయివేటు కార్పొరేషన్స్ అయినా సరే, చిన్న చిన్న బ్యాంకులు అయినా సరే వారిపై తప్పకుండా యాక్షను తీసుకుంటాను. I will take action. Wherever he is, I will take action.

(అంతరాయం)

ఒక ప్రక్కన మీరే అంటారు. ఆయన లేడు అంటారు. అన్నీ మీరే అంటారు. ఆయన ఎక్కడ వున్నాసరే, బాధ్యులైన వారిపై తప్పకుండా యాక్షను తీసుకుంటాను.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఏలేరు స్కాంలో సెంట్రల్ గవర్నమెంట్ అప్రూవల్‌లేదని సుఖేందర్‌రెడ్డిని వెంటనే సస్పెండు చేశారు. మరి ఈయనను ఎందుకు చేయడంలేదు. మీరే వాళ్ళను ఎంకరేజ్ చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంకటరెడ్డిగారూ ఇప్పటికే ఈ క్వశ్చన్‌పై అరగంట గడచింది. ఇంకా 8 ప్రశ్నలు వున్నాయి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఈ క్వశ్చన్‌ను పోస్టుపోన్ చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇందులో నిందితులైన కామేశ్వరరావు ఐ.ఏ.ఎస్. ఆఫీసరు, అతను యిప్పుడు ఢిల్లీలో వున్నారు. అతనిపైన మనం యాక్షను తీసుకోలేము. అతనినుంచి ఎక్స్‌ప్లనేషన్ మనం కోరాము. అతని నుండి ఎక్స్‌ప్లనేషన్ వచ్చింది. కనుక తప్పకుండా లీగల్‌గా అన్ని చర్యలు తీసుకుంటాము. ఇంకా ఏమైనా సజెషన్స్ యివ్వదలచు కుంటే మీరు సజెషన్స్ యివ్వండి. for taking better action. We are prepared to take action.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఎటాచ్‌మెంట్ ఆఫ్ ప్రాపర్టీ పెట్టండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మీరు హౌస్ కమిటీని వేయండి. అమృత కుమారా ఎవరన్నది బయటపడుతుంది. నేను తమద్వారా తెలిపేదేమంటే 1997లో 17 లక్షల రూపాయలు మాత్రమే బ్యాంకు వాళ్ళు చెల్లించారు. ఏలేరు స్కాంలో మీరు వెంటనే ఎలా సస్పెండు చేశారో, అలాగే యితనిని కూడా సస్పెండు చేయండి. అర్బన్ బ్యాంకు గూర్చి రిజర్వుబ్యాంకు వారికి మీరు లెటర్ రాశారా? ఎందుకు రాయలేదు? ఈ ఎటాచ్‌మెంట్ ఆఫ్ ప్రాపర్టీస్ గురించి రెవిన్యూ రికవరీ యాక్టు పెట్టండి. అలాగే ఐ.ఏ.ఎస్. అధికారిపై కూడా ఎటాచ్‌మెంటాఫ్ ప్రాపర్టీ పెట్టండి. సస్పెండు చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- జనార్ధన్‌రెడ్డి ఏమైనా మాట్లాడుతారు. వారికి మనం సమాధానం చెప్పలేము. దీనికి సంబంధించిన ఆఫీసరు గవర్నమెంటాఫ్ ఇండియాలో వున్నారు. మనం అక్కడ వున్న వారిని సస్పెండు చేయలేము. కేసు విషయమై మనం రెకమెండ్ చేయడం జరిగింది. అక్కడి నుండి సమాధానం వచ్చిన వెంటనే యాక్షను తీసుకుంటాము. ఈ విషయమై సెంట్రల్ గవర్నమెంటుకు మేము రాస్తున్నామని తమకు
9.40 ఉ. స్పష్టంగా తెలియజేస్తున్నాను. అనవసరంగా ఎంత సమయం అయినా రన్నింగ్ కామెంటరీ చేయడం ఇది వారి సభ్యత తెలియచేస్తుంది తప్ప ఇంకొకటి కాదు అని తెలియచేస్తున్నాను. ఈ కేసులో ఎవరైతే ఇన్‌వాల్వు అయినారో ఇన్‌క్లూడింగ్ బ్యాంక్ వారిపై ప్రభుత్వం ఏమేమి యాక్షన్స్ తీసుకోగల్గుతుందో అవన్నీ తీసుకొంటామని చెప్పి మీకు హామీ ఇస్తున్నాను. ఇది అవుతానే రెవ్యూ పెట్టుకొని తప్పకుండా యాక్షన్ తీసుకొంటాను.

UNANI HOSPITALS IN TWIN CITIES

63---

*3514-Q.- Sri Asaduddin Owaisi:- Will the Minister for Medical and Health be pleased to state:

(a) whether it is a fact that there is only one Unani Hospital at Charminar in Hyderabad whereas there are four Ayurvedic Hospitals in the City;

(b) whether it is also a fact that inspite of representations by the Public and employees on such Hospital has been set up to have inpatient facility;

(c) will the Government consider to open atleast two hospitals in the city; and

(d) if not, the reasons therefor?

Minister for Medical and Health (Dr. N. Janardhan Reddy):- (a) There is only one Unani Hospital and one Ayurvedic Hospital at Charminar in Hyderabad.

(b) No sir. No representations have been received from the public and the employees to set up hospital to have in-patient facility. The fact is that the present hospital is having in-patient facility.

(c) & (d) No Sir. The Government is not considering to open any new Unani Hospital in the city since the existing Unani Hospital at Charminar is having 180 beds and statistics show that full bed capacity is not being utilised.

Sri Asaduddin Owaisi:- Hon'ble Deputy Speaker Sir, my question (a) is "whether it is a fact that only one Unani Hospital at Charminar in Hyderabad, whereas there are four Ayurvedic Hospitals in the city;". The answer given by the Hon'ble Minister states that there is only one Unani Hospital which I know.

I would like to know as to how many Ayurvedic Hospitals are there in the city. Secondly, the Director of the Indian Medicine has issued an Order wherein he wants to close down the 15 bedded Unani Hospital which is working at Khilwat. Recently, the Government has issued a G.O., after a long hunger strike undertaken by the Unani students regarding shifting of Ayurvedic Hospital from the Unani Hospital premises. But it has not been implemented so far. Further, I would like to know whether the Government is contemplating to open any more Unani Hosptials in the neighbouring districts also since there is a need for it. Lastly, the Abdul Haq Unani college is suffering a lot as it is not getting any grants. On this we had meeting with the Hon'ble Minister but so far no grants were released.

I want the Hon'ble Minister to give specific answeres to these five questions.

Dr.N. Janardhan Reddy:- Sir, there is only one Ayurvedic Hospital in the City i.e., at Erragadda. The posts are not sanctioned, only the beds from this hospital have to be shifted but that is not a new hospital.

There are another 15 Unani Dispensaries in the city and 15 Dispensaries are working in the areas adjacent to the city. In the existing Unani Hospital at Charminar the bed strength is 180 and we have decided to increase the bed strength to 200. The average occupancy of this bed strength is only 74%. If we increase the present bed strength by another 20 beds that would be sufficient for the needs of Hyderabad city.

Sri Asaduddin Owaisi:- The Government has issued a G.O., to shift the Ayurvedic Hospital from the premises of Unani Hospital. I would like to know whether the Government is going to implement it or not.

Regarding the Unani Dispensary at Khilwat, the Director of Indian Medicine has issued an order to shift the Dispensary which is serving poor people of that area. I request the Minister to give specific answer to the above.

Dr.N. Janardhan Reddy:- The Government has decided to shift the Ayurvedic Hospital to Sardar Mahal. Presently, the Circle 1 and 2 Municipal Offices are occupying the Sardar Mahal. Pucca buildings are under construction for the Municipal Offices. Once the Municipal Offices are shifted office from the Sardar Mahal, we will shift the Ayurvedic Hospital to Sardar Mahal.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు):- చార్మినార్‌దగ్గర ఉన్న యునాని ఆసుపత్రికి సంబంధించి ప్రశ్న అడిగారు. రాష్ట్రవ్యాప్తంగా యునాని ఆసుపత్రులలో డాక్టర్లు లేరు, పోస్టులు అన్నీ ఖాళీగా వున్నాయి. మేము పోయినసారి అడిగినప్పుడు కూడా యునాని డాక్టర్లను తొందర్లో భర్తీ చేస్తామని చెప్పారు. దానికి సంబంధించి స్టెప్స్ ఏమి తీసుకొన్నారు. ఇటువంటి ఆసుపత్రి కర్నూలులో ఉన్నది. మైనారిటీస్‌కు సంబంధించినది అని ఎందుకు అన్నానంటే ఈ యునానీ ఆసుపత్రులకు ఎక్కువగా మైనారిటీ పీపుల్ పోతున్నారు. కర్నూలు - నా సొంత నియోజకవర్గంలో ఒక ఆసుపత్రి ఉన్నది. చాలా దయనీయమైనటువంటి పరిస్థితిలో ఉంది. హైదరాబాదులో ఉన్న ఆసుపత్రికి పేషెంట్స్ రావడంలేదు కాని అక్కడ ఉన్న ఆసుపత్రికి పేషెంట్స్ పోతున్నారు. కాని ఆసుపత్రి అభివృద్ధి గురించి కాని బడ్జెటు ఎలకేషన్‌కాని లేదు. మీరు ఎప్పుడు యునానీ డాక్టర్లను భర్తీ చేస్తారు? కర్నూల్‌లో యునానీ ఆసుపత్రి బిల్డింగ్ కడతారా? లేదా? దానిపైన స్పష్టంగా చెప్పాలని అడుగుతున్నాను.

Dr.N. Janardhan Reddy:- Sir, there is one Abdul Haq College Hospital situated at Kurnool. We have released grants to this college.

Sri M.A. Gafoor:- What about the Government Hospital at Kurnool?

Dr.N. Janardhan Reddy:- Every year we are releasing grants and medicines to Government Hospital at Kurnool.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, నేను ఆసుపత్రికి సొంత బిల్డింగ్ విషయం అడిగాను.

Dr.N. Janardhan Reddy:- We will consider it. I will have discussion with the Hon'ble Member and sort it out.

శ్రీ కె· సుబ్బరాజు:- అధ్యక్షా, ఈ యునానీ డిస్పెన్సరీస్ నిరుపేదలైనటువంటి ముస్లిం మైనారిటీస్ వినియోగుంచుకొనేటటువంటివి· ఈ డిస్పెన్సరీల్లో డాక్టర్లు లేక మందులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు· విజయవాడలో ఉన్న డిస్పెన్సరీలో కూడా డాక్టర్స్ లేక మందులు లేనటువంటి పరిస్థితి ఉన్నది· ఇదే శాసనసభలో మైనారిటీస్ సంక్షేమం గురించి మాట్లాడేటప్పుడు హైదరాబాదులో ఉన్నటువంటి పద్ధతులలోనే రాయలసీమ, కోస్తా, ఇతర ప్రాంతాల్లో కూడా యునానీ ప్రాంతీయ ఆసుపత్రులు ఏర్పాటు చేస్తామనేటటువంటి దానిమీద పరిశీలిస్తామని చెప్పారు· అది ఎంతవరకు వచ్చింది, ఎప్పుడు చేస్తారు అనేటటువంటిది తమరిద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను·

9:50 ఉ· శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, ఇక్కడ నాకు బాధ కలిగించే విషయం ఏమంటే ఆయుర్వేదిక్ హాస్పటల్ హిందువులది, యునానీ హాస్పటల్ ముస్లింలది అనటం· ఇది మంచి పద్ధతా? ప్రతి పార్టీవారు కూడా యునానీ హాస్పటల్ అనగానే ముస్లింలది అనటం మంచి పద్ధతికాదు· ఈ విధానానికి స్వస్తి చెప్పాలి· ఆయుర్వేదిక్ హాస్పటల్ సర్దార్ మహల్‌కు మార్చమని మున్సిపల్ కమీషనర్‌గారు స్పెషల్ ఆఫీసర్‌గారికి చెప్పారు· ఆయుర్వేదిక్ హాస్పటల్ తమ ప్రెమిసిస్‌లోవద్దని యునానీవారు అంటున్నారు· ఆయుర్వేదంకొరకు వచ్చేవారిలో ముస్లింలే ఎక్కువ, యునానీకొరకు ముస్లింలే కాదు హిందువులు కూడా వస్తున్నారు· కనుక ఆయుర్వేదిక్ హాస్పటల్ తప్పకుండా సర్దార్ మహల్‌కు షిఫ్టు చేయాలి· దీనిపై మంత్రిగారు స్పష్టమైన హామీ ఇవ్వాలి·

Dr.N. Janardhan Reddy:- One Doctor has filed a case in A.P.A.T. regarding filling up of vacancies and the Tribunal has stayed the proceedings. We will pursue the case in A.P.A.T., and see that the posts are filled up.

In regard to medicines, we are making available all the medicines to the Hospital and whoever comes to the hospital our Doctors are giving treatment, irrespective of community, caste or sex.

With regard to shifting of Ayurvedic Hospital, we will shift it when once the Municipality vacates the Sardar Mahal.

మహబూబ్‌నగర్ జిల్లాలో ఎస్.సి., ఎస్.టి.ల నిధుల దుర్వినియోగం

64 —

*6792—శ్రీమతి కె. ప్రతిభా భారతి, శ్రీ శీతంసెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), శ్రీమతి ఏర్నేని సీతాదేవి (ముదినేపల్లి), సర్వశ్రీ చింతల రామచంద్రారెడ్డి (వాయల్పాడు), జి. వీరశివారెడ్డి (కమలాపురం):— పంచాయతీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మహబూబ్‌నగర్ జిల్లా, కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్ పేట్, కోసిగి మండలాలలో ఎస్.సి., ఎస్.టి. నిధులను ఏ విధమైన పనులు చేపట్టకుండానే దుర్వినియోగం చేసినట్లు ప్రభుత్వానికి ఏమైనా ఫిర్యాదులు అందినవా;

(ఆ) మండల పరిషత్ సర్వసభ్య సమావేశపు మినిట్స్‌లో నమోదు చేసి కేవలం రెండు నెలల వ్యవధిలో రూ. 10 లక్షలు దుర్వినియోగం చేయబడినవా;

(ఇ) అయినచో, అందుపై తీసుకున్న చర్య యేమి?

పంచాయతీరాజ్ శాఖమంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాదరావు):— (అ) లేదండీ. స్థానిక వార్తా పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగానూ, స్థానిక శాసనసభ్యుల ఫిర్యాదుల ఆధారంగానూ, అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రిగారి కార్యాలయ ఆదేశాలమేరకు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్‌ను, నారాయణపేట ఆర్.డి.ఓ.ను, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు వచ్చిన ఫిర్యాదులు విచారించమని విచారణకు ఆదేశించాము.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:— అధ్యక్షా, మంత్రిగారు జిల్లా కలెక్టర్‌ను, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను విచారణకు ఆదేశించామని అన్నారు. వారిని ఎప్పుడు విచారణకు ఆదేశించారు? వారు రిపోర్ట్ ఇచ్చారా? ఇస్తే ఆ రిపోర్ట్ సారాంశం ఏమిటి?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:— అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్‌ను, ఆర్.డి.ఓ.ను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను 9.7.97న విచారణకు ఆదేశించాము.

శ్రీ ఎస్.వెంకటేశ్వరరావు:—స్పీకర్ సర్, ఈ కొడంగల్ నియోజకవర్గంలోని బొమ్రాస్ పేట మండలంలో నిబంధనలకు విరుద్ధంగా మండల పరిషత్‌కు సంబంధించిన నిధులు ఏమైనా దుర్వినియోగం జరిగిందా, అంటే లేదండీ, లేదండీ, ఈ ప్రశ్నకు తావులేదని సమాధానం ఇచ్చారు. శాసనసభ్యులు ఇచ్చినటువంటి ఫిర్యాదుమేరకు విచారణ జరిపించామని కూడా అన్నారు. మండల పరిషత్ ఒక తీర్మానం చేయకుండానే ఫైనాన్స్ అండ్ ఫర్నిచర్

క్రింద రూ· 64,000, సిటింగ్ ఫీజులు క్రింద రూ· 20,000, స్టేషనరీ క్రింద రూ·44,600, ఆఫీసు బోర్డు క్రింద రూ·7,000, జీపు కిరాయి క్రింద రూ·46,109, కంటింజెన్సీ క్రింద రూ· 34,000, మోటారు వెహికిల్స్ క్రింద రూ·20,000, బోర్డు వేయకపోయినప్పటికీ వేసినట్లుగా చూపించి రూ·52,013 మొదలగు ఖర్చులు చేసినట్లుగా చూపించారు· ఈ విధంగా తీర్మానం లేకుండా ఖర్చు చేసిన దానిపైన సమగ్రమైన విచారణ జరిపి బాధ్యులైన అధికారులమీద సత్వరమైన చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్· సూర్యనారాయణ (కొడంగల్):— ఈ విషయాన్ని పంచాయతీరాజ్ మంత్రిగారి దృష్టికి తీసుకురావటం జరిగింది· ఆ తరువాత పత్రికలలో కూడా వచ్చింది· తీసుకున్న డబ్బును కొడంగల్‌లో ఒకపోటి కూర్చొని అధికారులు బయటపెట్టి రికార్డు తయారుచేస్తుంటే ఆ అధికారులకు ధైర్యం చెప్పి పోలీస్ కంప్లెయింట్ ఇప్పించవటం జరిగింది· ఆ తరువాత ఆ అధికారులను పిలిపించి ఎస్·పి· దగ్గర, మిగిలిన వారివద్ద తప్పుడు సమాచారం ఇప్పించటానికి కృషి చేశారు· దీనిపై కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నది· ఇప్పుడు కూడా నిధులు దుర్వినియోగం చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి· మండల ప్రెసిడెంట్ గతంలో జరిగిన మండల పరిషత్ మీటింగ్‌కు మినిట్స్ ఉన్నప్పటికి కూడా వాటిని ప్రక్కనపెట్టి క్రొత్త మినిట్స్ ఎగ్జిక్యూట్ చేయమని అధికారులను అడిగితే వారు వ్యతిరేకించి ఆ విషయం జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ జిల్లా అధికారులు ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నారు· పాత రిజల్యూషన్ మాత్రమే ఎకౌంట్‌లోకి తీసుకోండి క్రొత్తగా తయారు చేసింది తీసుకోవద్దని, అది ఫేక్ రిజల్యూషన్ అని, ఆ విధంగా చేసినవారిపై క్రిమినల్ చర్య తీసుకోవాలని కోరినప్పటికీ జిల్లా అధికారుల నుండి ఎటువంటి సమాధానం అందలేదు· అక్కడ ఉన్నటువంటి ఎకౌంట్స్ తీసివేయటానికి మొన్న కూడా ఒక పథకం వన్నారు· దానిమీద కూడా అధికారులు ఇంకా రియాక్ట్ కాలేదు·

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:— అధ్యక్షా, కొడంగల్ నియోజకవర్గంలో మూడు మండలాలు ఉన్నాయి· బొమ్మాన్‌పేట, కోడంగల్, కొసిక మండలాలలో గౌరవసభ్యుల ఆరోపణలమేరకు ఆర్·డి·ఓ· గారిని, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను విచారణకు ఆదేశించటం జరిగింది· వారు విచారణచేసి రిపోర్టు కూడా కలెక్టర్‌కు సబ్‌మిట్ చేశారు· బొమ్మాన్‌పేట విషయంలో మండల పరిషత్ తీర్మానానికి అనుగుణంగానే పనులు జరిగాయని ఈ విచారణ సారాంశం· నాసిరకం పనులు జరిగాయని, నిధులు దుర్వినియోగం జరిగిందని వచ్చిన ఆరోపణలపై కూడా ఇన్‌స్పెక్టు చేయటం జరిగింది· ఎటువంటి అవకతవకలు జరగలేదని అధికారులు రిపోర్టు ఇచ్చారు· కొడంగల్ విషయానికి వస్తే అక్కడ ఉన్న రికార్డులు అన్నీ కోర్టు అధీనంలో ఉన్నాయి· వాటిని అధికారులు చూడటానికి అధికారం లేదు· ఈ ప్రశ్న వచ్చినప్పుడు ఆయా రికార్డుల జిరాక్సు కాపీలు పొందలేకపోయినప్పటికీ వాటిని చూసి రిపోర్టు తయారుచేసుకునే అవకాశం ఇవ్వమని కోర్టువారినికోరామని నేను అధికారులను కోరాను· కొసిక విషయానికి వస్తే 1994 నుండి అక్కడ ఎటువంటి యాక్టివిటీస్ లేవు, అక్కడ ఏమీ ఖర్చుకాలేదు· జరిగిన విచారణ సరిపోదు ఇంకా సమగ్రమైన విచారణ కావాలని ఎవరైనా అభిప్రాయపడితే ఇంకా ఉన్నతమైన విచారణ చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది·

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి):— అధ్యక్షా, ఒక గౌరవనీయ శాసనసభ్యుడు ఈ పిటీషన్ ఇవ్వటం జరిగింది. ఎంక్వయిరీ చేసేటప్పుడు కనీసం పిటీషన్ ఇచ్చినవారిని అడగాలి, కాని వారిని అడగలేదు. స్పెసిఫిక్ ఎలిగేషన్ చేస్తూ ఒక పిటీషన్‌ను మామూలు పౌరుడు ఇచ్చినప్పటికే అతనిని పిలిచి అడగాలి, ఇక్కడ ఒక లెజిస్లేటర్ పిటీషన్ ఇచ్చాడు, ఎంక్వయిరీ అప్పుడు ఆయనను తప్పకుండా పిలిపించి అడగాల్సిన బాధ్యత ఉంది. రెండవ విషయం ఏమంటే మండల ప్రజా పరిషత్‌లో ఎస్.సి., ఎస్.టి. పనులకు ముందుగానే అడ్వాన్స్ చెల్లిస్తున్నారు. ప్రారంభించిన పనులకే బిల్స్ రాక పెండింగ్‌లో ఉంటుంటే అడ్వాన్స్‌లు ఎట్లా ఇస్తున్నారో క్లారిఫై చేయ్యాలి. కొడంగల్ మండలంలో మొత్తం ఆరు మండలాలు ఉన్నాయి. గౌరవ శాసనసభ్యులు ఆరింటిమీద పిటీషన్ ఇచ్చారు. విచారణ పర్యవసానంగా వారిమీద ఏదైనా యాక్షన్ ఇనిషియేట్ చేశారా? ఇనిషియేట్ చేసినట్లయితే వాటిజ్ ది స్టేజ్?

10.00 ఉ. శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్):— అధ్యక్షా, కొడంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగారు ఇదివరకు చాలాసార్లు చెప్పడం జరిగింది. ఒకటిన్నర సంవత్సరం నుండి ఎంక్వయిరీ జరుగుతోంది. మహబూబ్‌నగర్ జిల్లాకు జిల్లా పంచాయతి అధికారిని పోస్టు చేయడంలేదు. ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించిన పథకాలేకాక టోటల్‌గా జె.ఆర్.వై. నిధులను సర్వంమలు దుర్వినియోగం చేస్తున్నారు. ప్రతిచోట ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయి. తొందరగా జిల్లా పంచాయతి అధికారిని పోస్టు చేస్తారా?

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:— అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు వారు ఏ ఫిర్యాదు అంశాలను ప్రస్తావించారో ఆ అంశాల అధారంగా విచారణ చేయడం జరిగింది. ఆ వివరాలన్నీ చెప్పడం జరిగింది. మండలంలో ఎడ్వాన్స్ ఇవ్వడం కరెక్టుకాదు. ఆ విధంగా ఎడ్వాన్స్ ఇచ్చినందుకు ఆ ఎం.పి.డి.ఓ.ను సస్పెండ్ చేయడం జరిగింది. ఆ అధికారి సస్పెన్షన్‌లో ఉండగానే రిటైర్ కూడా కావడం జరిగింది. పూర్తిగా విచారణ కావాలంటే సూపరింటెండింగ్ ఇంజనీరు స్థాయి అధికారిచేత విచారణకు ఆదేశించడానికి అవకాశముంది. నిధుల దుర్వినియోగం గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి, అవకతవకలు చేసిన సంబంధిత అధికారులపైన చర్య తీసుకుంటాము. అలాగే జిల్లా పంచాయతి అధికారిని పోస్టు చేయడం కూడా అయింది.

INCOME THROUGH CHECK POSTS

65---

*7097-Q.-Sarvasri N. Jayaraju (Nagur), S.V.Ch. Appala Naidu (Bobbili) and B. Lakshmana Rao (Narsannapet):- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that all the vehicles passing through various check posts in the State are not recorded;

(b) whether it is also a fact that though there is a possibility of earning of Rs. 300 crores through check posts, the revenue earning is only Rs. 4 crores; and

(c) if so, the steps proposed by the Government to curb corruption and improve the revenue?

Minister for Finance and Legislative Affairs (Sri P. Ashok Gajapathi Raju) (Deputising Chief Minister):- (a) Yes Sir. Vehicles which carry certain Agricultural/Horiticulture Dairy, Poultry products are not recorded as they are generally exempt from tax.

(b) No, Sir.

(c) Does not arise.

శ్రీ ఎన్. జయరాజు:- అధ్యక్షా, మంత్రిగారు రాష్ట్రంలో చెక్‌పోస్టులలో వెళుతున్న వాహనాలను రికార్డు చేయని మాట వాస్తవమేనని అంటూ కొన్ని వ్యవసాయ, ఉద్యానవనాల, పాడి, కోళ్ళ పరిశ్రమ ఉత్పత్తులను రవాణా చేస్తున్న వాహనాలకు పన్ను మినహాయింపు ఉందని తెలియజేశారు. వ్యవసాయానికి సంబంధించి కొన్ని అపరాలు అయినటువంటి మినుములు, పెసలు లాంటి పంటలున్నాయి. వాటి విషయంలో ఆయా చెక్‌పోస్టులలో కొంత ఫీజు వసూలు చేయడం జరుగుతున్నది. స్పెసిఫిక్‌గా వ్యవసాయానికి సంబంధించిన ఏయే ఉత్పత్తులపై చెక్‌పోస్టులలో ఫీజు వసూలు చేస్తారో స్పష్టం చేయాలని మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో వివిధ శాఖలకు చెందిన చెక్‌పోస్టులు అంటే కమర్షియల్‌ట్యాక్స్, ఫారెస్టు, మార్కెట్‌యార్డు మొదలైనవి ఎన్ని ఉన్నాయో, వాటి వార్షికాదాయం ఎంత అనే విషయాన్ని తెలియజేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. కొన్ని చెక్‌పోస్టులలో స్పష్టంగా ఆదాయం రాని విషయం వాస్తవమేనా? వాటి విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. లక్ష్మణరావు:- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో చెక్‌పోస్టులు ఒక ప్రహసనంగా మారిపోయాయి. ఎక్కడ విఘ్నేశ్వరాలయం కనబడితే కొబ్బరికాయ కొట్టడం ఎంత సహజమో ఎక్కడ చెక్‌పోస్టులు కనబడితే ఆ లారీకి చెందిన క్లీనర్ చెక్‌పోస్టులోకి అలా వెళ్ళి, ఇలా రావడం అంతే సహజం. అంతేకాని వారు నమోదు చేసుకున్న అంకెలుగాని, వాల్యుయేషన్‌గాని, నిర్దిష్టంగా జరగడంలేదు. మంత్రిగారు కొన్ని మినహాయింపులు ఇచ్చినట్లు తెలియజేయడం జరిగింది. అగ్రికల్చర్‌కు సంబంధించిన ఉత్పత్తులపై కూడా వ్యాయస్థ కమర్షియల్ ట్యాక్సులు వసూలు చేస్తున్న విషయం కూడా పరిగణనలోకి తీసుకోవాలి. చెక్‌పోస్టులలో ఫీజులు వసూలు చేసేటప్పుడు నామినల్‌గా వసూలు చేస్తున్నారు తప్ప పూర్తిగా వాటి విలువను గుర్తించకపోవడంవల్ల ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని నష్టపోవడం జరుగుతున్నది. కాబట్టి వాటిని పటిష్ఠం చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:– అధ్యక్షా, ప్రశ్న అడగడంలో కొంత తప్పు ఉంది. శ్రీ ఎన్. జయరాజుగారు కమర్షియల్ ట్యాక్స్ చెక్‌పోస్టులను దాటి ఇతర చెక్‌పోస్టులకు వెళ్ళిపోయారు. అగ్రికల్చరల్ కమాడిటీస్ మైజ్, రాగి, జవార్, బాజ్రా, ఎగ్స్, వెజిటబుల్స్, ఫ్రూట్స్ ఇలాంటి కమాడిటీస్‌కు కమర్షియల్ ట్యాక్స్ ఉండదు కాబట్టి అవి రికార్డుకావు చెక్ పోస్టులలో. కమర్షియల్ ట్యాక్స్ చెక్‌పోస్టులు are not primarily to collect revenue there. It is to record transactions. ఇటీవలే 16 చెక్‌పోస్టులను కంప్యూటరైజ్ చేయడం జరిగింది. అంతా పర్‌ఫెక్ట్‌గా ఉందని నేను అనను గాని 1996–97లో కమర్షియల్ ట్యాక్స్ చెక్‌పోస్టులలో రెవిన్యూ అంతకుముందు సంవత్సరానికి పోల్చుకుంటే బాగానే పెరిగింది. We are continuously improving this. అయితే మిత్రులు చెప్పారు. లారీలు తొందరగా వెళ్ళి తొందరగా వస్తున్నాయి. ఫిజికల్‌గా ప్రతి వెహికిల్‌ను చెక్ చేయడంలేదని. అది వాస్తవం. ఫిజికల్‌గా అన్ని వెహికిల్స్‌ను చెక్ చేయాలంటే హైవేమీద వెహికిల్స్ నడిచే అవకాశముండదు. సెలెక్టివ్‌గా చేస్తున్నారు. సమాచారం కోసం చేస్తున్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచాలనే అభిప్రాయంతో ప్రభుత్వానికి సలహాలనిస్తూ ఈ క్వశ్చన్‌ను వేస్తున్నాము. కాని వారు దాచిపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో ఫారెస్టు చెక్‌పోస్టులలోగాని, కమర్షియల్ ట్యాక్స్ చెక్‌పోస్టులలోగాని ప్రభుత్వ ఆదాయానికి గండిపడే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మీకు కావాలంటే రుజువు చేస్తాము. మీరు ఒక రోడ్డు ద్వారా ప్రయాణం చేస్తే అర్థమవుతుంది. అంబర్‌పేట్ చెక్‌పోస్టుకు వెడదాము. కొన్ని లక్షల రూపాయలు పట్టుకోవచ్చు. మేము కావాలనే ఆరోపణలు చేయడంలేదు. ఈ చెక్ పోస్టులు కేవలం ప్రయిమరీ కోసం పనిచేస్తున్నాయి. ఇదివరకు రామారావుగారు చెప్పేవారు. మీరైనా మారు వేషాలు వేసుకొని వెళ్ళండి. ఒకరినో, ఇద్దరినో పట్టుకోండి. చెక్‌పోస్టులలో రాష్ట్రానికి రావలసిన ఆదాయం రాకుండా చేసే ప్రయత్నాలు జరుగుతుంటే పట్టుకుందామనే ప్రయత్నాలు ఏమి జరుగు తున్నాయో చెబుతారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు కొన్నింటికి మాత్రమే పన్ను మినహాయింపు ఉందని చెబుతున్నారు. దయచేసి వేటికి పన్ను మినహాయింపులున్నాయో, వేటికి పన్నులున్నాయో చెబుతారా? ట్యాక్స్ ఎవేషన్ లేదని ప్రభుత్వం భావించడంలేదని చెబుతున్నారు. చెక్‌పోస్టులలో లారీలు అటువెళ్ళి ఇటు వస్తున్నాయని ఒప్పుకుంటున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఆదాయం కొంత పెరిగిందనే భావంతో సంతృప్తి పడుతున్నారా? దానిని పూర్తిగా అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? లోపాలు అరికడతామని చెబుతున్నారు. అంబర్‌పేట్ చెక్‌పోస్టులో ఒక లారీని కూడా పట్టుకోవడంలేదు. అది రోడ్డు ప్రక్కన ఉంది దాన్ని మార్చి వేరే స్థలంలో పెట్టమని చెప్పాము. ఎస్టిమేట్స్ కమిటీ రెకమెండ్ చేసినా దానిని పట్టించుకోకుండా ప్రభుత్వం ఎందుకు వ్యవహరిస్తుందో అర్థంకావడంలేదు. ప్రక్కనే ఉన్న రెండెకరాల స్థలంలోకి మార్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటే బాగుంటుంది. ప్రభుత్వం ఆ పని చేస్తుందా అని అడుగుతున్నాను.

10·10 ఉ· శ్రీ పి· అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడడానికి పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం· ఎవ్వరినీ విడిచిపెట్టే సమస్యే లేదు· నాగేశ్వరరావుగారు చెప్పిన దానితో మేము అంగీకరిస్తున్నాం· టాక్స్ ఎగవేత జరుగుతున్న విషయాల గురించి మా దృష్టికి తీసుకువస్తే ఎంక్వైరీ చేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరంలేదు· కమర్షియల్ టాక్స్‌కు సంబంధించి ఆ డిపార్టుమెంట్‌లో కంప్యూటరైజ్డ్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగింది· Government is also closely watching. We are having a special look at the check-posts. అయితే ప్రతి వాహనాన్ని చెక్ చేయాలి, సోదా చేయాలంటే యిక మన రాష్ట్రంలో వ్యాపారం కొనసాగదు, యిండస్ట్రీస్ కూడా మూతపడతాయి· ఆ విధంగా చెక్ చేయడానికి ప్రాక్టికల్‌గా సాధ్యము కాదని మీద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను· చెకింగ్ సెలెక్టివ్ బేసిస్‌మీద చేపడుతున్నాము· ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్‌లను కూడా మన రాష్ట్రంలో స్థాపించాము· రోడ్స్ డైవర్షన్ కూడా చేశాం, మిగతా చెక్‌పోస్టులలో ఆవిధంగా గనుక చేయకపోతే ట్రాఫిక్ యిబ్బంది వస్తుంది· నాగేశ్వరరావుగారు ఏదో చెక్‌పోస్టు గురించి చెప్పారు· అది చూడడానికి మాకు ఎటువంటి అభ్యంతరంలేదు· We will get information on that. The Hon'ble Members are all free to visit these check-posts and give their advice.

A.C.B. RAIDS IN 1996

66---

*4187-Q.-Sarvasri M. Kodanda Reddy, J.C. Diwakar Reddy, D. Nagender, Kanna Lakshminarayana and K.R. Suresh Reddy (Balakonda):- Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that as per the statement made by the Director General of A.C.B., A.P. State on 6th November, 1996, illegal assets worth Rs. 7.85 crores was unearthed by A.C.B. in 37 cases during the year 1996; and

(b) if so, the details of the persons involved together with the assets possessed over and above their known sources of income be placed on the Table of the House?

Sri P. Ashok Gajapathi Raju:- (a) Yes, Sir.

(b) A statement in placed on the Table of the House.

Statement placed on the Table of the House in reply to Clause (b).

Sl.No.	Details of the Officers against whom cases of disproportionate assets were registered by the A.C.B. during the year 1996. (i.e., 1.1.96 to 31.10.96)
(1)	(2)
1.	Additional Divisional Engineer, A.P.S.E.B., Kakinada.
2.	Assistant Engineer, A.P.S.E:B., Bukkarayasamudram, Anantapur District.
3.	Deputy Commissioner of Commercial Taxes, Visakhapatnam.
4.	Commercial Tax Officer, Autonagar, Vijayawada.
5.	Commercial Tax Officer, R.P. Road Circle, Secunderabad.
6.	Commercial Tax Officer, Division-I, Vijayawada.
7.	Senior Assistant, O/o. the Commercial Taxes Officer, Suryaraopet, Vijayawada.
8.	Chief Electrical Inspector to Government, A.P., Hyderabad.
9.	Divisional Forest Officer, Social Forestry, Sangareddy.
10.	Forest Range Officer, Desert Development Programme, Anantapur.
11.	Sub-Divisional Forest Officer, Sathupally, Khammam District.
12.	Assistant Planning Officer, Huda, Hyderabad.
13.	Assistant Excise and Prohibition Superintendent, Nalgonda District.
14.	Assistant Excise Superintendent, Eluru.
15.	Director, Local Fund Audit, A.P., Hyderabad.
16.	Municipal Commissioner, Vijayawada.
17.	Assistant Engineer, Municipal Corporation, Visakhapatnam.
18.	Assistant Engineer, Municipal Corporation, Warangal.
19.	Dark Room Assistant, King George Hospital (Govt)., Visakhapatnam.
20.	Executive Engineer, Panchayat Raj, Kavali, Nellore District.

(1)	(2)
21.	Executive Engineer, Panchayat Raj, Gudur, Nellore District.
22.	Deputy Executive Engineer, Panchayat Raj Department, Kurnool District.
23.	Deputy Executive Engineer, Panchayat Raj, Kakinada.
24.	Commandant, VIII Battalion, Kondapur, Ranga Reddy District.
25.	Assistant Commissioner of Police, Task Force, Hyderabad.
26.	Deputy Superintendent of Police, Peddapuram, East Godavari District.
27.	Inspector of Police, O/o. Police Commissioner, Visakhapatnam.
28.	S.I. of Police, Kakinada.
29.	Chief Engineer, Kakinada Port.
30.	Additional Director, Government Printing Press, Hyderabad.
31.	Mandal Deputy Surveyor, Revenue Department, Kallur Mandal, Kurnool District.
32.	Motor Vehicle Inspector, R.T.A. Office, Hyderabad East, Hyderabad.
33.	Motor Vehicle Inspector, Karimnagar.
34.	Executive Engineer, District Scheduled Castes Service Co-operative Society Limited, Machilipatnam, Krishna District.
35.	Assistant Executive Engineer, Sree Krishna Devaraya Co-operative Oil Seeds Growers Union Limited, Hindupur, Anantapur District.
36.	Divisional Engineer (Ele.), T.T.D., Tirupathi, working at Vijayawada.
37.	Food Inspector, Vizianagaram.

Out of the 37 cases registered during 1.1.1996 to 31.10.1996 (referred to above) investigation in respect of 2 cases i.e., (1) against the Senior Assistant, working in

the Office of the Commercial Tax Officer, Suryaraopet, Vijayawada (S.No.7 of the list) and (2) Chief Engineer of Kakinada Port (i.e., S.No.29 of the list) was completed and in respect of Senior Assistant working in the office of the Commercial Tax Officer, Suryaraopet, Vijayawada prosecution was recommended and chargesheet filed in the Special Court against the Delinquent Officer and the same is pending trial and in respect of Chief Engineer, Kakinada Port dropping of action was recommended and the recommendation made by the Bureau is under examination. The remaining 35 cases are under investigation.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, తమరి ద్వారా ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. ఈ ప్రశ్నపై చాలా వివరంగా చర్చ జరుగవలసిన అవసరం వుంది. యిందులో ఎంతోమంది ఉన్నతాధికారులను ఎలిమినేట్ చేయడం జరిగింది. చాలామంది ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ల పేర్లు కూడా యిందులో లేవు. కాబట్టి నేను మనవి చేసేదేమంటే, ఈ ప్రశ్నను రేపటికి మొదటి ప్రశ్నగా పోస్ట్‌పోన్ చేయమని కోరుతున్నాను. మేము దీనికి సంబంధించి చాలా వివరాలు అందిస్తాము, అది ప్రభుత్వానికి ఉపయోగకరంగా వుంటుంది, అదేవిధంగా చర్యలు తీసుకోవడానికి కూడా వీలుగా వుంటుంది. తద్వారా అవినీతిని అరికట్టడానికి అవకాశం వుంటుంది. దీనిని రేపటికి మొదటి ప్రశ్నగా పోస్ట్‌పోన్ చేయమని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- అధ్యక్షా, తమరు ఒకసారి ప్రశ్నను చూడండి. The question worded by the Hon'ble Members is "Whether it is a fact that as per the statement made by the Director General of A.C.B.?" This is a statement of A.C.B.ఇప్పుడు వారు మరికొన్ని విషయాల గురించి అడుగుతున్నారు. కావున అది మీ విజ్ఞతకు విడిచిపెట్టడం జరుగుతోంది.

Mr. Deputy Speaker:- It is postponed.

విశాఖ ఉక్కు కర్మాగారములో ప్రమాదములు

67——

*5084-సర్వశ్రీ పి. శ్రీనివాసరెడ్డి (బాన్సువాడ), కె. చిట్టినాయుడు (పాడేరు), పి. సింగన్నదొర (పోలవరం), ఎ. సుదర్శన్ (సూర్యాపేట), శీతంశెట్టి వెంకటేశ్వరరావు, శ్రీమతి కె. ప్రతిభా భారతి, శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి:- కార్మిక, ఉపాధి కల్పనా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1996 సంవత్సరంలో విశాఖపట్టణం ఉక్కు కర్మాగారములో జరిగిన ప్రాణాంతక ప్రమాదములెన్ని?

(ఆ) ఆ కర్మాగారములో ప్రమాదములను అరికట్టుటకు ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి?

కార్మిక, ఉపాధికల్పనా శాఖామంత్రి (శ్రీ టి· శ్రీనివాసయాదవ్):— (అ) ఎనిమిది ప్రాణాంతక ప్రమాదాలు సంభవించాయి·

(ఆ) ఫ్యాక్టరీలో సమగ్రమైన తనిఖీలు చేయుటే కాకుండా, తనిఖీల సమయంలో గమనించిన ఉల్లంఘనలకు ప్రాసిక్యూషనులను ప్రారంభించడం కూడ జరిగింది· ప్రమాదాలకు గురైన వారిలో ఎక్కువ మంది కాంట్రాక్టు కార్మికులైనందువల్ల, వారిలో భద్రత జాగరూకతలను పెంపొందించడానికై కాంట్రాక్టు కార్మికులకు, కాంట్రాక్టర్లకు భద్రతావిషయంలో శిక్షణ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది·

శ్రీ పి· శ్రీనివాసరెడ్డి:— అధ్యక్షా, గౌరవ మంత్రిగారు 1996లో జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది చనిపోయారని మనవి చేశారు· చనిపోయిన కార్మికులకు ఇండస్ట్రీస్ యాక్టు ప్రకారం ఎక్స్‌గ్రేషియా గాని లేకపోతే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ భద్రత గాని ఏమయినా కల్పించారా? ఇది మొదటి ప్రశ్న అధ్యక్షా·

ఇక రెండో ప్రశ్న: ఈ ప్రమాదాలకు సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని మంత్రిగారు చెబుతున్నారు, వారిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయవలసిందిగా మీద్వారా కోరుతున్నాను·

ఇక మూడవది: ప్రమాదాలు సంభవించకుండా, వాటిని అరికట్టడానికి శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని ఆయన చెబుతున్నారు· అయినప్పటికీ రోజురోజుకు ప్రమాదాలు పెరుగుతూనే వున్నాయి· ప్రైవేటు ఆర్గనైజేషన్స్‌లో రోజురోజుకు ప్రమాదాల సంఖ్య పెరిగిపోతోంది· అవి ప్రభుత్వ దృష్టికి రానీయకుండా, అక్కడ వున్నటువంటి వారితో కాంప్రొమైజ్ అయి, వారికి చట్టరీత్యా యివ్వవలసిన డబ్బు చెల్లించకుండా, తక్కువ మొత్తంలో యిస్తూ, కేసులను ప్రైవేటుగా మేనేజ్‌మెంట్‌వారు సెటిల్ చేస్తున్నారు· కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం వారు ఏవయినా చర్యలు తీసుకుంటారా?

శ్రీ టి· శ్రీనివాసయాదవ్:— ప్రమాదానికి గురైన ఎనిమిది మందిలో ఆరుగురు కాంట్రాక్టు లేబర్, మిగతా యిద్దరు రెగ్యులర్ కార్మికులు· వారికి చట్టరీత్యా చెల్లించవలసిన నష్టపరిహారమేగాకుండా, సుమారు రూ· 5·85 లక్షలు మేనేజ్‌మెంట్ నుంచి కూడా యిప్పించడం జరిగింది· కార్మికులకు, యాజమాన్యానికి మధ్య సరైన అవగాహన కుదర్చడానికి రాష్ట్ర వ్యాప్తంగా వర్క్‌షాపులను నిర్వహించడం జరుగుతోంది· చట్టపరమయిన చర్యలు తీసుకుంటూ, 1996లో సుమారు 1030 కేసులను ప్రాసిక్యూషన్‌కు చేపట్టడం జరిగింది·

కాలువల నిర్వహణ

68—

*4503- సర్వశ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్), కె. రామకృష్ణ (అనంతపూర్), కె. సుబ్బరాజు:- చిన్నతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కాలువల నిర్వహణ బాధ్యతను రైతులకు అప్పగించాలను ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వమునకు కలదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి?

చిన్నతరహా నీటిపారుదల శాఖామంత్రి (శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి):- (అ), (ఆ) అవునండి. 1997, ఆంధ్రప్రదేశ్ రైతుల సాగునిర్వహణ పద్ధతి చట్టాన్ని రూపొందించిన ఫలితంగా, రాష్ట్రంలోవున్న 10,292 నీటి వినియోగదారుల సంఘాలకు, మరియు రైతు సంఘాలకు చెందిన 173 పంపిణీ కమిటీలకు కూడ ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించింది.

రైతు సంఘాలద్వారా మాత్రమే అన్ని సాగునీటి పనులు అనగా - ప్రాథమిక స్థాయిలో నీటి వినియోగదారుల సంఘాలు, పంపిణీ స్థాయిలో పంపిణీ నిర్వహణ కమిటీలు, ప్రాజెక్టు స్థాయిలో ప్రాజెక్టు కమిటీలు మేనేజిమెంటుకు, నిర్వహణలకు ఈ చట్టం వీలుకల్పిస్తున్నది.

శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, యిది చాలా ముఖ్యమయిన ప్రశ్న, అయితే చివరిలో వచ్చింది. రాష్ట్రంలో దాదాపు 30 లక్షల ఎకరాలకు పైగా చెరువుల క్రింద సాగు అవుతోంది. ప్రభుత్వం యిటీవల రాష్ట్రంలో 10292 నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు కూడా నిర్వహించింది. ప్రభుత్వం ఆ ఎన్నికలకోసం పెద్ద ఎత్తున ఖర్చు చేసింది. ఇంత పెద్ద మొత్తంలో 38 లక్షల ఎకరాలు దీనికింద సాగు అవుతున్నప్పటికీ, మీరు బడ్జెట్‌లో రూ. 20 కోట్లు మెయిన్‌టెనెన్స్ క్రింద కేటాయించారు. అది ఏ మూలకు సరిపోదు, దీనికి ఏమి సమాధానం చెబుతారు?

రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల, కరువు ప్రాంతాలలో, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు లేనిచోట్ల ఈ చెరువుల మీద చాలా మంది ఆధారపడివున్నారు. వందల సంఖ్యలో చెరువులు తెగిపోయాయి. వాటిని ఎప్పటిలోగా రిపేర్ చేస్తారు? దీనికి కొంత డబ్బును కేటాయించామని చెబుతున్నారు, ఆ డబ్బు కూడా 'జన్మభూమి'తో ముడిపెట్టి, డబ్బు ఎవ్వరికీ అందకుండా, పనులు చేయని పరిస్థితి వుంది. ముఖ్యమంత్రిగారు కూడా యిక్కడే వున్నారు, ఆయన వింటే బాగుంటుంది, దీనికి ఆయన సమాధానం చెబితే బాగుంటుంది. నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు జరిపారే తప్ప, వాటికి ఎంత యింపార్టెన్స్ యివ్వాలో అంత ప్రాధాన్యత యివ్వడంలేదు. చెరువులు అనేకం తెగిపోయాయి. ఒకవైపు మేజర్ యిరిగేషన్ ప్రాజెక్టులకు, వాటర్ షెడ్లకు డబ్బు ఖర్చు పెడుతున్నారే తప్ప, తెగిపోయిన చెరువులను రిపేర్ చేయకుండా వాటిపట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహిస్తోంది. ముఖ్యమంత్రిగారు స్పందిస్తే బాగుంటుంది. దీనికి డబ్బులు కేటాయించాలి. మంత్రిగారికి యింట్రెస్ట్ వుండవచ్చు, కాని ముఖ్యమంత్రిగారు దీనికి స్పందించి అన్సర్ చేయాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రామకృష్ణగారు చెప్పినట్లు సుమారు పదివేల వాటర్ యూసర్స్ అసోసియేషన్స్‌కు ఎన్నికలు నిర్వహించాము. దానితోబాటు ట్రైయినింగ్ ప్రోగ్రామును ఏర్పాటు చేసి అధికారాలు కూడా యిచ్చాం. ప్రిలిమినరీ స్థాయిలో, డిస్ట్రిబ్యూషన్ స్థాయిలో ఎన్నికలు పెట్టి కమిటీలను ఫైనలైజ్ చేయడం జరిగింది. మేజర్, మీడియం మరియు మైనర్ ఇరిగేషన్స్‌కు సంబంధించి ఎస్టిమేషన్స్ తయారుచేసి డబ్బులు కూడా యిచ్చాము. యునానిమస్‌గా సెలెక్టు అయిన సంఘాలకు రూ. 30 వేలు, ఆ విధంగా కానివాటికి రూ. 30 వేలు, అదేవిధంగా ఒక హెక్టారుకు రూ. 15 వందల దాకా డబ్బులు

10:20 ఉ. యివ్వడం జరిగింది. ఫస్టు ఫేజు క్రింద ఈ డబ్బులు ఖర్చుపెడితే మరల రీఇంబర్సు చేయడానికి సిద్ధముగా ఉన్నాము. అదేవిధంగా స్పెసిఫిక్ వర్క్సు ఉన్నట్లయితే కలెక్టర్సును, వాటర్ యూజర్సు అసోసియేషన్ వారిని ఎస్టిమేట్సు తయారు చేయమన్నాము. వారు ఎస్టిమేట్సు తయారు చేస్తే డబ్బులు ఇవ్వటానికి సిద్ధముగా ఉన్నాము. మిమ్మలను కోరేదేమిటంటే మీమీ నియోజకవర్గాలలో ఉన్న వర్క్సును కోట్ చేస్తే, డబ్బులు దుర్వినియోగం కాకుండా పనులు చేయగలిగితే, డబ్బులు ఇవ్వడానికి సిద్ధముంగా ఉన్నాము. అయితే కాంట్రాక్టర్స్ లేకుండా వాటర్ యూజర్సు అసోసియేషన్ వారు కాని, రైతులు కాని ఈ పనులు చేసేటట్లయితే ఎంత అయినా ఇస్తామని తెలియ చేస్తున్నాను.

మీకు అప్పీలు చేస్తున్నాను. చాలామంది మెంబర్సు మాట్లాడాలి అనుకుంటున్నారు. ఇది చాలా ముఖ్యమైన సబ్జక్టు. ప్రభుత్వానికి దీనిపైన చాలా ఇంట్రెస్టు ఉంది. అందరికీ అవకాశం ఇవ్వండి. ఫీడ్ బాక్ తీసుకొని దీనిపైన చర్యలు తీసుకుంటాము. అవసరమైతే రెండు గంటలు దీనిమీద మాట్లాడితే బాగుంటుందని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- I will allow two hours discussion.

ప్రయివేటు పాలిటెక్నిక్కులలోని క్యాడర్ల ఏకీకరణ

69——

*6002- సర్వశ్రీ డి. రాజగోపాల్ (అచంట), పాటూరు రామయ్య (నిడుమోలు), ఎం.ఎ. గఫూర్, ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ):- సాంకేతిక విద్యాశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎల్.ఇ.ఎన్.అండ్ టి.ఇ. శాఖవారి 23-12-1982 తేదీనాటి జీ.ఒ.ఎం.ఎస్. నెం. 948, ప్రకారం 1982లో ప్రభుత్వ పాలిటెక్నిక్కులలోని ఉద్యోగులతో సమంగా ప్రయివేటు అన్ ఎయిడెడ్ పాలిటెక్నిక్కులలోని డెమానుస్ట్రేటర్లు, అసిస్టెంటు లెక్చరర్ల క్యాడర్లను ఏకీకరణ చేయాలను ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఆ) లేనిచో, ఆ ఉత్తర్వులను ప్రయివేటు అన్ ఎయిడెడ్ పాలిటెక్నిక్కులకు విస్తరింప చేయుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

సాంకేతిక విద్యాశాఖామంత్రి (శ్రీ పి·వి· రత్నయ్య):— (అ) లేదండి·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ డి· రాజగోపాల్:— స్పీకర్ సర్, ఈ ప్రయివేటు అన్ ఎయిడెడ్ పాలిటెక్నిక్ కాలేజీలలోని డెమానుస్ట్రేటర్లు, అసిస్టెంటు లెక్చరర్ల క్యాడర్లకు సంబంధించి గవర్నమెంటు కాలేజీలలోనూ జీతభత్యాలు ఒకే విధంగా అమలు జరగడంలేదు· ప్రయివేటు అన్ ఎయిడెడ్ పాలిటెక్నిక్ కాలేజీలలో వారికి చాలా నష్టం జరుగుతున్నది· వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు· మంత్రిగారు, మీరు ఇప్పటికైనా వారికి న్యాయం చేయటానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు? రెండవది ప్రయివేటు ఎయిడెడ్ పాలిటెక్నిక్‌లలో సిబ్బందికి, గవర్నమెంటు స్టాఫ్‌కు ఒకే విధంగా ఇవ్వాలని జి·ఓ· ఉన్నప్పటికి ఇంప్లిమెంటు చేయడం లేదు· వెస్టుగోదావరి వీరవాసం పాలిటెక్నిక్‌లో చాలాసార్లు రిప్రజెంటేషన్సు ఇచ్చాము· మేనేజ్‌మెంటు వారు గవర్నమెంటు పాలిటెక్నిక్‌లలోలాగా ప్రయివేటు పాలిటెక్నిక్‌లలోని స్టాఫ్‌కు శాలరీస్ ఇవ్వడంలేదు· మేనేజ్‌మెంటు మీద ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ పి·వి· రత్నయ్య:— గౌరవసభ్యులు చెప్పినట్లుగా గవర్నమెంటు కాలేజీలలో మాత్రమే ఇంప్లిమెంటేషన్ జరుగుతుంది· ప్రయివేటు అన్ ఎయిడెడ్ కాలేజీలలో ఈ క్యాడర్లకు ఎలాంటి పరిస్థితులలో అమలు జరగడంలేదు అనే దానిమీద ఒక కమిటీ వేసి వారికి న్యాయం కలిగే విధంగా చేస్తామని తెలియచేస్తున్నాను· స్కేల్సు విషయంలో కూడ ప్రయివేటు పాలిటెక్నిక్ కాలేజీలలో ఇప్పటివరకు గవర్నమెంటు పాలిటెక్నిక్ వారితో సమానంగా ఇవ్వడంలేదు· ఈ మధ్య ఎ·ఐ·సి·టి·యు· స్కేల్సు 1986 నుంచి ఇంప్లిమెంటు చేయవలసి ఉంటే ఇప్పటివరకు ఏ ప్రభుత్వంకాని అమలు జరపలేదు· రీసెంటుగా మన ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో దీని మీద ఒక మీటింగు జరిగింది· దీనివల్ల 3 కోట్ల 76 లక్షల రూపాయల అదనపు ఖర్చు ఉన్నప్పటికి ముఖ్యమంత్రిగారు అంగీకరించారు· దానిని ఇంప్లిమెంటు చేస్తాము· ప్రయివేటు పాలిటెక్నిక్ కాలేజీలలో ఈ స్కేల్సు అమలు చేసే విధంగా కొత్తగా వేసే కమిటీ చేత పరిశీలన చేయించి ఇంప్లిమెంటు చేయటానికి చర్యలు తీసుకుంటామని తెలియ చేస్తున్నాను·

గద్వాల పురపాలక సంఘంవారిచే భూసేకరణ

70——

*4411— శ్రీమతి వై· సీతాదేవి, సర్వశ్రీ ఎస్·వి·సిహెచ్· అప్పల నాయుడు, సి·కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్):— పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల పురపాలక సంఘం ఎకరాకు 20,000 రూపాయల ధర చొప్పున 42 ఎకరాల విస్తీర్ణంకల భూమిని సేకరించినదా;

(ఆ) నష్టపరిహారాన్ని ఎకరాకు 20 వేల రూపాయల నుండి 50 వేల రూపాయలకు పెంచుటకై భూయజమానులు సబ్ జడ్జీల కోర్టు నుండి ఉత్తర్వులను పొందిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) 42 ఎకరాల భూమి ధరను పెంచిన విషయంలో ఏదైనా కుంభకోణం జరిగినదా;

(ఈ) అయినచో, అందుపై తీసుకున్న చర్య ఏమి?

పురపాలకశాఖ మంత్రి (శ్రీ బి. సత్యనారాయణమూర్తి):– (అ) అవునండి. 40.01 ఎకరాల విస్తీర్ణంగల భూమిని సేకరించడం జరిగింది. భూ సేకరణ అధికారి, గద్వాల సబ్ కలెక్టర్ నిర్ణయించిన రేటు ప్రకారం, 30 శాతం సొలేషన్తో, ఎకరానికి రూ. 10,500/–ల చొప్పున నష్ట పరిహారాన్ని చెల్లించడమయింది.

(ఆ) అవునండి. భూసేకరణ చట్టంలోని 18వ విభాగం క్రింద, భూమి యజమానులు పిటిషనును దాఖలు చేసారు. దానిని గద్వాల సబ్–కోర్టుకు రిఫరు చేయడమయింది. గద్వాల సబ్–కోర్టు భూమి నష్టపరిహారాన్ని చదరపు మీటరుకు రూ.50/–ల చొప్పున పెంచింది. గద్వాల సబ్–కలెక్టరు, ఈ హెచ్చింపుపై హైకోర్టులో అపీలును దాఖలు చేశారు. హైకోర్టు 12.12.1996 తేదీన ఈ హెచ్చింపు రేటును చదరపు మీటరుకు రూ.50/–ల నుండి రూ. 22.50/–లకు తగ్గించింది. ఒక సీనియరు న్యాయవాదిద్వారా సుప్రీం కోర్టులో స్పెషల్ లీవు పిటిషనును దాఖలు చేయమని, మునిసిపల్ పరిపాలనా శాఖ కమీషనరు, డైరెక్టరు గద్వాల మునిసిపలు కౌన్సిల్ చెయిర్మన్ను కోరారు. గద్వాల మునిసిపలు కౌన్సిల్ కూడా ఎస్.ఎల్.పి.ని దాఖలు చేయాలని 31.3.1997 తేదీన తీర్మానించింది. ఆ ప్రకారంగా గద్వాల మునిసిపలు కౌన్సిల్ చెయిర్పర్సన్ సుప్రీంకోర్టులో నెం.24842/97, 13943/97 గల ఎస్.ఎల్.పి.ని దాఖలు చేశారు. సుప్రీంకోర్టు 13–8–1997 తేదీన ఎస్.ఎల్.పి.ని కొట్టివేసింది.

(ఇ) లేదండి.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ వై. సీతాదేవి:– అధ్యక్షా, గతంలో ఈ సభలో చాలాసార్లు చర్చకు వచ్చింది. ఏలేరు భూములు కాని, ఇతర భూములు, సోమశిల ప్రాజెక్టుక్రింద ఉన్న భూములకు సంబంధించి పదేపదే నష్టపరిహారం చెల్లించాలని కోర్టులకు వెళ్లడం జరుగుతున్నది. ఇటువంటి సమస్యలకు ప్రభుత్వం ఏమి పరిష్కారాలు చేయదలచుకుంది? వీటన్నిటికి పరిష్కార మార్గంకోసం ఒక సిస్టమ్ పెట్టండి. ఇటువంటి కేసులు హైకోర్టులో ఎన్ని పెండింగు ఉన్నాయి? ఇటువంటివి పునరావృతం కాకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, సీతాదేవిగారు చెప్పినట్లుగా ల్యాండ్ ఎక్విజిషన్మీద కొన్ని సమస్యలున్నాయి. దీనిగురించి ఎనాలసిస్ చేయగా 900 శాతం ల్యాండ్ ఎక్విజిషన్లో వాళ్లకు పేమెంటు ఇచ్చే పరిస్థితి వచ్చింది. దీనిపైన కూడ కొన్ని డాస్టిక్ డెసిషన్సు తీసుకోవాలని అనుకున్నాము. అవసరమైతే ఈ సెషన్లో డెసిషన్సు తీసుకొని మీ ముందు పెడతాను, మీరు కూడా చర్చిస్తే బాగుంటుంది. ఫీడ్బ్యాక్ ఇవ్వండి. దానిపైన చర్యలు తీసుకుంటాము.

జీరో అవర్

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నేను అడిగే సమస్య హౌసింగ్, రెవెన్యూ మినిస్టర్లకు సంబంధించినది. దీనిపైన ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు కాబట్టి సమాధానం ఇస్తే బాగుంటుంది. హైదరాబాదు నగరంలోనే కాకుండా, రాష్ట్రంలోని మిగులు భూములలో పేదలకు పట్టాలు ఇవ్వాలని నిర్ణయం చేశాము. హైదరాబాదులో ముషీరాబాద్ నియోజకవర్గంలో ఉదాహరణకు బాగ్‌లింగంపల్లిలో హౌసింగుబోర్డుకు కాంగ్రెసుపార్టీ అధికారంలో ఉన్నప్పుడు కొంత భూమి కేటాయించింది. కాని అప్పటికే ఆ స్థలంలో లంబాడీలు, దళితులు, వివిధ వృత్తులు చేసుకునే వారు 50 సంవత్సరాలనుంచి ఇళ్ళు కట్టుకొని, పూరి గుడిసెలు వేసుకొని కనీసావసరాలు లేకుండా అక్కడ జీవితం గడుపుతున్నారు. చాలా సందర్భాలలో వారిని తరలించడానికి కాంగ్రెసు ప్రభుత్వం, తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నం చేసింది. చివరికి హౌసింగుబోర్డు, కలెక్టరు, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గారు ఒక సమావేశం ఏర్పాటు చేసి వాళ్ళకు ఆ స్థలంలోనే మల్టీస్టోర్డు ఇళ్ళు కట్టించాలని నిర్ణయం చేశారు. దాని మినిట్సుకూడా ఉన్నాయి. ఈ పట్టాలను జన్మభూమి కార్యక్రమంలో ఇవ్వాలని నిర్ణయం చేస్తే మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్‌గారు ఒక సమావేశం ఏర్పాటు చేస్తే ఆ మీటింగుకు కలెక్టరేటుకు సంబంధించిన ఒక ఆఫీసర్ వచ్చారు కాని హౌసింగుబోర్డుకు సంబంధించిన అధికారి ఆ మీటింగుకు రానని భీష్మించుకుని ఉండడం జరిగింది. తరువాత పోలీసులను పెట్టి కూలగొట్టటానికి ప్రయత్నం చేశారు. ఈ విషయాన్ని ఈ రోజు పార్లమెంటులో ఉన్న హౌసింగు మినిస్టర్‌గారి దృష్టికి కూడా తీసుకువెళ్ళాను. ఆయన ఆ గుడిసెల మీద చర్య తీసుకోవద్దని ఆదేశాలు ఇచ్చారు. వారిని నా ఛాంబర్సుకు వచ్చి మాట్లాడమని నా ముందే ఆదేశాలు ఇచ్చారు. దురదృష్టం నిన్న సాయంకాలం ఒక అధికారి వెళ్లి బుల్డోజర్లు పెట్టి పోలీసులను అడ్డుపెట్టుకొని నాలుగు, ఐదు ఇళ్ళవరకు కూలగొట్టించారు. తరువాత నాకు సమాచారం తెలిసి నేను అక్కడికి వెళ్ళాను. ప్రభుత్వ మిగులు భూములను పేదలకు ఇవ్వాలని నిర్ణయించిన తరువాత అధికారులు వారికి ఇష్టం వచ్చినట్లుగా చేయడం, ప్రభుత్వానికి, హౌసింగుబోర్డుకు పొంతన లేకపోవడం చాలా

10.30 ఉ. బాధగా ఉంది. దీనివల్ల పేదలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. మరొకమాట నేను యిదివరకే మనవి చేశాను, రెవెన్యూ మినిస్టరుగారు, ముఖ్యమంత్రిగారు ఉన్నపుడు, ఎప్పటికప్పుడు ఎస్సైన్‌మెంటు కమిటీలు సమావేశం కావాలంటే, దీనివల్ల నిర్దుష్టమైన పట్టాలు యిచ్చి, యిళ్ళు కట్టే కార్యక్రమం బాగా జరుగుతుందన్న మాట మనవి చేస్తే, హైదరాబాదు నగరానికి ఎస్సైన్‌మెంటు కమిటీవద్దని రెవెన్యూ మినిస్టరుగారు చెప్పడం జరిగింది. దీనివల్ల కొన్ని అనర్థాలు జరుగుతున్నాయి హైదరాబాదు సిటీలో నూతనంగా పట్టాలు యివ్వాల్సిన సమయంలో పట్టాలు యివ్వకుండా ఆగిపోయాయి. పేదలు వసతులు లేక బజారున పడ్డారు. నేను మనవి చేసేది, వెంటనే హైదరాబాదు నగరంలోను, చుట్టుప్రక్కల మునిసిపాలిటీలలోను, రాష్ట్రంలోను పేదలకు పట్టాలు యిచ్చే ఒక నిర్దిష్టమైన కార్యక్రమంకొరకు సూచనలను, గైడ్‌లైన్సును సంబంధిత అధికారులకు యివ్వవలసిన అవసరం వుంది. దీనివల్ల ప్రత్యేకంగా బాగ్‌లింగంపల్లిలో జరిగిన విషయం గురించి రెవెన్యూ మంత్రిగారు వెంటనే కల్పించుకుని అధికారులను పిలిపించి న్యాయం చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను, సంబంధిత అధికారులు కలెక్టరుగాని, మునిసిపల్ అధికారులుగాని వారితో మాట్లాడి ఆ విషయాన్ని ఎట్లాగైనా పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తాను.

శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, ఇది చేనేత కార్మిక శాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది చేనేత కార్మికులు దినదిన గండంగా బ్రతుకులు ఈడుస్తూ అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు. వారి సమస్యల పరిష్కారంకోసం వారు ఒక మెమోరాండం యివ్వడం జరిగింది. అనేక జిల్లాలలో వారు ధర్నాలు నిర్వహిస్తున్నారు. అసిఫ్‌నగర్‌లో ఈ వేళ ధర్నా చేపట్టడం జరిగింది. మీద్వారా కోరేది, చేనేత కార్మికులకు ఐడెంటిటీ కార్డులు యిచ్చి, పరపతికోసం పాసు పుస్తకాలు కూడా యివ్వాలని. అదేవిధంగా, హరిజన గిరిజనులకు మాత్రమే ఐ.ఎ.వై. క్రింద యిళ్ళు యిస్తున్నారు. చేనేత కార్మికులకు కూడా ఆ వృత్తిలో వున్నవారికి యిళ్ళు యివ్వాలని కోరుతున్నారు. హౌస్ కం షెడ్‌కొరకు రూ. 35 వేలు యిస్తున్నారు. చేనేత కార్మిక సంఘంలో సభ్యులుగా వున్న వారికే యిస్తున్నారు. వారికి భీమా సౌకర్యం కూడా కల్పించాలని కోరుతున్నాను. మార్కెట్ సౌకర్యం కూడా కల్పించాలని కోరుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ విషయం నిన్న జీరో అవర్లో అడిగేరు. ఇదే క్వశ్చను. మళ్ళీ రిపీట్ చేయకండి.

శ్రీ కె. రామకృష్ణ:- వారు ధర్నాలు చేస్తున్నారు. ధర్మవరంలో సిల్కు చీరల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం స్పందిస్తే బాగుంటుంది.

శ్రీ నిమ్మల కిష్టప్ప:- అధ్యక్షా, గుర్తింపు కార్డులు విషయంలో మల్టీ ఐడెంటిటీ కార్డులు యివ్వాలని ప్రభుత్వం ఉద్దేశిస్తోంది. చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు యివ్వాలనే ఆలోచనలో వున్నాం. అందులోనే పాసు పుస్తకాల విషయాలు కూడా పొందు పరచాలనే ఉద్దేశంతో వున్నాం. ఇక ఐ.ఎ.వై. క్రింద చేనేత కార్మికులకు కూడా యిస్తున్నారు. చేనేత కార్మికులకు కూడా యివ్వాలని సెంట్రల్ గవర్నమెంటు గైడ్‌లైన్స్ వున్నాయి. జిల్లాలలో డి.ఎం.ఓ.లతో సంప్రదించి చేనేత కార్మికులు కోరితే తప్పకుండా ఆ రకంగా తీసుకోవచ్చు. చేనేత కార్మికుల గురించి గతవారం కమ్యూనిస్టు పార్టీలు కూడా అడగడం జరిగింది. వీటన్నిటికీ వారు కోరితే వ్రాతపూర్వకంగా ఆన్సర్ యివ్వడం జరుగుతుంది.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- అధ్యక్షా, నల్గొండ జిల్లాలో కరువు పరిస్థితి ఏర్పడింది. వరుసగా రెండు మూడు సంవత్సరాలు వర్షాభావంవల్ల తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. మంచినీటి సమస్య చాలా గ్రామాలలో తీవ్రంగా వుంది. కొన్ని గ్రామాలలో ట్యాంకర్లతో నీరు సరఫరా చేయాలని, వాటిని గుర్తించారు. చేతి బోర్లు 100 అడుగుల లోతువి కూడా ఎండిపోయాయి. 100 అడుగుల కంటే ఎక్కువ లోతువి సీజనులోనే పని చేస్తున్నాయి. చాలావరకు డిఫంక్టు అయిపోయాయి. కరువు పరిస్థితి గురించి, 12.3.97 డి.డి.ఆర్.సి. సమావేశంలో మునిసిపల్ మంత్రిగారు, హోం మంత్రిగారు పాల్గొన్నారు.

ఆపరిస్థితులలో రూ.7 కోట్లు మంచినీళ్ల నిమిత్తం యిస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదని డి.డి.ఆర్.సి.లో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ జిల్లాలో మంచినీళ్ళకొరకు ఒకటి, రెండు కిలోమీటర్లు దూరం పోవలసి వస్తోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి రూ.7 కోట్లు నిధులు మంచినీళ్ళకోసం కేటాయించాలని మీద్వారా కోరుతున్నాను. పరిస్థితి చాలా తీవ్రంగా వుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఇప్పటికే వాహనాలలో నీరు యిస్తున్నారు. పరిస్థితి చాలా తీవ్రంగా వుంది.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– గౌరవ సభ్యులు నేటి పరిస్థితి వివరించారు. ప్రభుత్వం మొన్ననే వారి జిల్లాకు రూ. 50 లక్షలు యిమ్మీడియెట్‌గా రిలీజు చేయాలని నిర్ణయించింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– యాభై లక్షలు ఏమూలకండి?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అవసరాన్ని బట్టి తప్పనిసరిగా తగినన్ని నిధులు అక్కడ మంచినీటి సమస్యరాకుండా ఖచ్చితంగా మంజూరు చేస్తాము. డబ్బు రిలీజు చేస్తాము. కలెక్టరునుంచి రిపోర్టు తెప్పించుకుంటాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రాఘవరెడ్డిగారు చెప్పినదానికి స్పెషల్ ఇంటెరెస్టు చూపించండి

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, కరీంనగరు జిల్లా కోరుట్లలో రక్షణ కల్పించడం గురించినది. అక్కడి ఛైయిర్ పర్సన్ మాధవి గారున్నారు. మునిసిపాలిటీ కరెంటు బిల్లు కట్టలేదని కరెంటు కనెక్షను తీసేశారు. అది చేసినది అకౌంట్స్ ఆఫీసర్ కరీంనగరుకు చెందిన విజయసింహారావు అనే ఆయన. ఆయన కోరుట్ల కమీషనరు దగ్గరకు వచ్చి నానా దుర్భాషలాడి దౌర్జన్యంచేసి, కరెంటును డిస్‌కనెక్టు చేశాడు. ఛైయిర్‌పర్సన్ మాధవిగారు సబ్ స్టేషనువద్దకు పోయి ధర్నా చేశారు. అక్కడ అప్పుడు ఎ.డి.గాని, ఎ.ఇ.గాని ఎవరూ లేరు. కేవలం మునిసిపల్ ఆఫీసుకేకాక, కోరుట్ల టౌనులో కూడా స్ట్రీట్ లైట్సుకు కరెంటు బందు చేశారు. ఎలక్ట్రిసిటీ బోర్డు అడిగిన రూ.90 వేలు కట్టడానికి వీరు సిద్ధంగా వున్నారు. అయితే అందులో వారి సబ్ స్టేషనుకు కట్టాల్సిన టాక్సు రూ. 17 వేలు మినహాయించుకుని మిగిలిన సొమ్ము యిచ్చారు. ఇది మెట్‌పల్లికి సంబంధించింది. అయితే కరీంనగరుకు చెందిన విజయసింహారావు అనే ఆయనకు మరి ఏమి పగవుందో ఏమో? ఎమ్మెల్యేగావున్న విద్యాసాగరరావుగారు ఎం.పీ.గా వెళ్ళిపోతే కక్ష సాధింపు జరుగుతోంది. కరెంటు డిస్‌కనెక్టు చేయడమేకాకుండా మాధవిగారు ధర్నా చేసినందుకు పోలీసులు తప్పుడు కేసులు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. కలెక్టరుగారు జోక్యం చేసుకుని చెప్పినప్పటికీ కరెంటు కనెక్షను యివ్వలేదు. మీరి 2 లక్షలు యివ్వాలని ఎస్.ఇ.గారు చెబుతూవుంటే, రూ. లక్షా యాభైవేలు అని ఎ.డి. అంటున్నారు. మునిసిపాలిటీ వారికి లక్షా 47 వేలు కట్టాల్సివుంది. బాకీ లేనపుడు యిలాంటి అధికార దుర్వినియోగం ఎలక్ట్రిసిటీబోర్డు వారు చేస్తున్నారు. వెంటనే మునిసిపల్ మంత్రిగారు తగు చర్య తీసుకుని ఛైయిర్‌పర్సనును కాపాడతారా లేదా? రక్షణ కల్పిస్తారా? స్ట్రీట్ లైట్సుకు, మునిసిపల్ ఆఫీసుకు కరెంటు కనెక్షను యిప్పించడానికి, ఆమెపై తప్పుడు కేసులు ఉపసంహారింపజేయడానికి తగు చర్యలు తీసుకోవాలి.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- కరెంటు డిస్‌కనెక్టు చేశారంటున్నారు. మొన్న అన్ని మునిసిపాలిటీ ఏరియాల్సు 1,2,3 క్వార్టర్సు ఎం.పి. టాక్సు, ప్రొఫెషనల్ టాక్సు, ఎంటర్‌టెయిన్‌మెంటు టాక్సులు రిలీజు చేశాము. పే చేయాల్సి వస్తే యిమీడియెట్‌గా కమీషనరుతో మాట్లాడి ఎలక్ట్రిసిటీ బోర్డు బకాయిలు చెల్లించడానికి ప్రయత్నం చేస్తాను. కరీంనగరు ఎస్.పి.తో మాట్లాడి కేసుల విషయం తెలుసుకుని ఛెయిర్‌పర్సన్‌గారికి న్యాయం చేస్తాను.

10.40 ఉ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- రాత్రి 7 గంటలకు అధికారాన్ని దుర్వినియోగపరిచారు. ఆయనను సస్పెండు చేయాలి. ఎకౌంట్సు ఆఫీసర్‌కు ఏమి సంబంధంలేదు. కరీంనగర్, మెట్‌పల్లికి ఏమి సంబంధం? ఎందుకు వచ్చారు? ఎందుకు డిస్‌కనెక్టు చేశారు? ఎందుకు కక్షసాధింపు చేస్తున్నారు. అక్కడ మా ఎం.ఎల్.ఏ. శ్రీ విద్యాసాగరరావుగారులేని సందర్భంగా, ఎం.పి.గా ఎన్నిక అయితే, కక్ష ఎందుకు?

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- మూడు డిపార్టుమెంట్సు ఉన్నాయి. ఒకటి, పోలీసు డిపార్టుమెంటు, రెండు, ఎ.పి.ఎస్.ఇ.బి., మూడు మునిసిపాలిటీ, నావరకు సంబంధించి దీన్ని డ్యూస్ పే చేసి డిస్‌కనెక్టు చేయకుండా చూడడం నా బాధ్యత. కరీంనగర్ ఛైర్‌పర్సన్ విషయం తెలుసుకుని న్యాయం చేస్తాను. ఎ.పి.ఎస్.ఇ.బి.కి సంబంధించి, అక్కడ ఎం.ఎల్.ఏ. వున్నా లేకపోయినా కక్షసాధింపు జరగదు.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- హైదరాబాదు ఓల్డు సిటీని డెవలప్‌చేయడానికి కే.శే. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు, ఖులి కుతుబ్‌షా డెవలప్‌మెంటు అథారిటీని స్పెషల్‌గా ఏర్పాటు చేశారు. మళ్ళీ శ్రీ ఎన్.టి. రామారావుగారి హయాంలో ఖులి కుతుబ్‌షా డెవలప్‌మెంటు అథారిటీకి చాలా ఫండ్సు ఇచ్చారు. అప్పుడు సుమారు 7–10 కోట్లు ఇచ్చారు ప్రతి సంవత్సరం. చాలా మంచి పని అయింది. కాని, యీ గవర్నమెంటు వచ్చిన తరువాత, చంద్రబాబునాయుడుగారు ఓల్డు సిటిలో చాలాసార్లు ఇన్‌స్పెక్షన్స్ పెట్టి పాదయాత్రలు చేశారు. పని అయింది కాని, 'కుడా' 1986 నుంచి రోడ్డు వైడెనింగు స్టార్టు చేసింది. మదీనా నుంచి చాంద్రాయణగుట్ట వరకు చేయాలి. కాని షాలిబండవరకు కూడా కాలేదు. 12 సంవత్సరాలు అయింది. షాలిబండవరకు కూడా పోలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కోపరేట్ చేస్తే అవుతుంది.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- యీ 12 సంవత్సరాలలో ఫండ్సు లేక 'కుడా' డీఫంక్టు అయింది. అడ్మినిస్ట్రేషన్ లేదండి. ఇండిపెండెంటు అడ్మినిస్ట్రేటర్ లేరు. ఎడిషనల్ కమీషనరు, సౌత్‌జోన్, ఎం.సి.హెచ్. గారిని వేశారు. చాలా మంచిది. ఆయనకు ఎడిషనల్ ఛార్జి ఇచ్చిన తరువాత కూడా ఫండ్సు లేక పనిచేయడంలేదు. ప్రతి నెల స్టాఫ్‌కు సాలరీస్ కింద 50 లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. పని లేదు అక్కడ. డెవలప్‌మెంటు యాక్టివిటీస్‌లేవు. ఓల్డు సిటీలో స్కూలు బిల్డింగ్సు కట్టాలి; డ్రైయినేజి సిస్టమ్ ఏర్పాటు చేయాలి; పార్కులు ఏర్పాటు చేయాలండి? ఆ బాధ్యత కులి కుతుబ్‌షా డెవలప్‌మెంటు అథారిటీవారికి వుంది. ఫండ్సు లేవు. కనీసం యీ బడ్జెట్‌లో ఒక్కమాట కూడా చెప్పలేదు. 'కుడా' పేరు కూడా తీసుకోలేదు ఈ బడ్జెట్‌లో కనీసం దీనికి ఒక 20 కోట్లు అయినా ఇవ్వండి?

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- గౌరవ సభ్యులు అమానుల్లాఖాన్‌గారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు 'కుడా' అభివృద్ధికోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. గత సంవత్సరం కూడా సుమారు 10-12 కోట్లు రిలీజ్ చేశారు. యీ సంవత్సరం ముఖ్య మంత్రిగారు దానికి గత సంవత్సరం కంటె రెట్టింపు బడ్జెట్ కేటాయించడం జరిగింది. గౌరవసభ్యులు బాగా సహకరిస్తున్నారు; శ్రీ అసదుద్దీన్ ఓవైసి, శ్రీ మహ్మద్ అమానుల్లా ఖాన్, మిగతా గౌరవసభ్యులుగాని ఓల్డు సిటీలో రోడ్ల వైడెనింగు గురించి కోపరేట్ చేస్తున్నారు. వారు అంతా కంప్లీట్ చేస్తారు. మొన్న కూడా రెండు కోట్లు కావాలంటే, రలీజ్ చేయడానికి అంగీకరించాము. మిగిలినవి ప్రభుత్వపరంగా పూర్తి చేస్తామని తెలియ చేస్తున్నాను.

Sri Asaduddin Owaisi:- Mr. Deputy Speaker, Sir, in Vijayawada the land grabbers are purposefully trying to encroach upon the properties belonging to minorities. They are targetting mainly the Christians and Muslims and as a result, one murder has also taken place on 12th March. The deceased was Nitil Krishna Bhagavan Das. One Muslim lady by name Asgari Begum has gone to the Court stating that on 30th January one anti-social element by name Satyam along with 30 other anti-social elements attacked her house and destroyed properties. She had filed a Writ Petition in the High Court asking for issuance of direction to the Police Commissioner, Vijayawada and the S.I. of the Patamata Police Station in Vijayawada. The High Court directed the Police Commissioner, Vijayawada to examine the inaction on the part of the S.I. This Satyam and the mafia gang are going on rampage wherever they see the minorities' properties and trying to encroach the properties. One 83 year old man by name Raoof of has divided his 4.95 acres of land into 14 plots. This Satyam is telling that this property belongs to him. The only asset and the whole life of Raoof is this property. If the Government does not come forward to the rescue of the minorities then, who will come? It is an established fact that important and powerful people are backing these people. If this is not stopped we will come on to the streets and we will demonstrate our power. The Government has to protect the minorities' properties. Despite the High Court's direction the S.I. of Patamata Police Station is not taking action. What is the Commissioner of Police, Vijayawada doing?

Sri A. Madhava Reddy:- Sir, I will make a statement on the murder of Bhagavan Das.

Sri Asaduddin Owaisi:- Let the Government arrest those people.

Sri A. Madhava Reddy:- I will give a statement within two or three days.

శ్రీ హెచ్. అప్పయ్యదొర (టెక్కలి):- అధ్యక్షా, ఇది నందిగామ మండలం, టెక్కలి నియోజకవర్గానికి సంబంధించిన విషయం. 18.3.98న 'ఈనాడు' పత్రికలో; అదేవిధంగా 19.3.98న 'వార్త' పత్రికలో వరుసగా, 'ఆకలి చావులు నందిగామ మండలంలో' అదే కాకుండా గిరిజన గ్రామాల్లో 'మృత్యు ఘంటికలు' అనే శీర్షికలో అయిదుగురు గిరిజనులు ఆకలి చావులతో చనిపోవడం జరిగింది అని వార్తలు వచ్చాయి. యజర్ల గౌరమ్మ 35 సంవత్సరాలు వయస్సు; పెద్దింటి సీతమ్మ, 65 సంవత్సరాల వయస్సు; భగితిపురం పోలయ్య (సొంటినూరు గ్రామం), రాముడు (నీలపురం) మొత్తం అయిదుగురు మరణించడం జరిగింది. దీనిపై రెవిన్యూ డిపార్టుమెంటు వారిని ఎంక్వయిరి చేయమని మీరు డైరెక్టు చేస్తే, ఎటువంటి రిపోర్టులు వస్తాయో మీకు తెలుసు. వాస్తవాలు పరిశీలన చేయాలంటే, ఒక టీమ్‌ను పంపించి అక్కడ గిరిజనులకు సంబంధించిన వాస్తవాలను తెలుసుకోవాలి. కాని, అధికారులు ఏమి చేశారంటే, దీనిపై నిర్లక్ష్యం చేశాము ఏమోనని తొందరగా తెలియచేయలేదు అని ప్రభుత్వం అడుగుతుందని, భీమాతో వారు న్యాయం చేయలేదు. టెక్కలికి సంబంధించిన ఆర్.డి.వో.ను సంగతి చెప్పక్కర లేదు. ఆయన నందిని పంది–పందిని నంది చేయగలడు. అటువంటి ఆర్.డి.వో.ను ఎంక్వయిరి చేయమంటే, నిష్పక్ష పాతంగా చేయలేదు. కాబట్టి డైరెక్టుగా ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను వేసి ఎంక్వయిరి చేయిస్తే
10.50 ఉ. వాస్తవాలు బహిర్గతమవుతాయి. తెలంగాణా ప్రాంతంలో ఆకలి చావులున్నాయను కుంటే, చివరకి నా నియోజకవర్గానికి కూడా విస్తరించిందని సభాముఖంగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అంతేకాదు. మరొక విషయం మనవి చెయ్యవలసిన అవసరం ఉంది. రెండున్నర సంవత్సరాల నుంచి అక్కడ పంటలు లేక ప్రజలు వలస పోతున్నారు అనే విషయం ఇంతకు ముందే ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఈనాడు ఈ శీర్షికలలో ప్రచురితమైన విషయాలు కూడా రెవెన్యూ మంత్రిగారికి తెలియచేశాను. ముఖ్యమంత్రిగారికి మనవి చేశాను. ఈ కటింగ్స్ వారికి ఇవ్వడం జరిగింది. మీకు కూడా ఇచ్చాను. సభద్వారా నేను చెప్పిన విషయాలలో ముందు వాస్తవ విషయాన్ని పరిశీలించండి. ఈ ప్రాంతంలో చాలావరకూ ప్రజలు జీవనభృతికోసం ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో మూడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. నందిగామ, టెక్కలి నియోజక వర్గంలో వజ్రకరూర్‌లలో వరుసగా రెండు సంవత్సరాలయింది ఆకలి చావులకు సంబంధించిన విషయం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్. త్వరగా ముగించండి.

శ్రీ హెచ్. అప్పయ్యదొర:- నాకు 5 నిమిషాలు టైం ఇవ్వండి. నేను ఎప్పుడూ టైం వేస్టు చెయ్యను. ఇది లైట్‌గా తీసుకోకూడదు. అందుకే మనవి చేయవలసిన అవసరం

వచ్చింది. ఇంతకు ముందు సమావేశాలలో కూడా రెవెన్యూ మంత్రిగారికి ప్రత్యేకంగా నేను మనవిచేశాను. మా ప్రాంతంలో వలసపోతున్నారు. గత రెండు సంవత్సరాలనుంచి కరువు మండలాలుగా ప్రకటించినా ఇంతవరకూ ఎటువంటి నిధులు మంజూరు చేయ్యలేదు. కారణం తెలియదు. నేను అధికార పక్షం మందలో చేరి ఉంటే, నాకు కూడా చెక్కో, ముక్కో ఇచ్చి ఉండేవారేమో, చేరకపోవడంవల్ల ఈ రకంగా చేస్తున్నారేమో నాకు అర్థంకాలేదు.

(ఇంటరప్షన్)

శ్రీమతి ఇ. సీతారామమ్మ:– మంద అనడం ఏమిటి? చాలా సీరియెస్ ఇష్యూ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ ప్లీజ్ కూర్చోండి.

శ్రీ హెచ్. అప్పయ్యదొర:– ఇది డిస్క్రిమినేషన్‌కి సంబంధించిన విషయం. గౌరవ మంత్రిగారు మంచివారు.

(గౌరవ సభ్యురాలు శ్రీమతి ఇ. సీతారామమ్మనుండి అభ్యంతరాలు)

"ఏమిటమ్మా ముసలివాడిని, నా మీద పడతావు. ఆలోచనలేకుండా, అర్థం లేకుండా అంటావు" అధ్యక్షా, సభ ఆర్డర్‌లో పెట్టండి. ఒకొక్కప్పుడు లైటర్ మూడ్‌మెంట్‌తో ఉండాలి. గౌరవ సభ్యురాలికి అర్థంకాదు. ఎప్పుడూ కూడా ముసలివాడిమీద పడుతుంది.

శ్రీమతి వై. సీతాదేవి:– అధ్యక్షా, ఆయన ఆ రకంగా మాట్లాడడం పద్ధతికాదు. ఆ మాట అనడం తప్పు.

శ్రీ హెచ్. అప్పయ్యదొర:– అన్‌పార్లమెంటరీ అయితే తప్పకుండా నేను క్షమాపణ చెబుతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అన్‌పార్లమెంటరీ కాదు. కూర్చోండమ్మా.

శ్రీ హెచ్. అప్పయ్యదొర:– నేను ప్రత్యేకించి కోరేది, వలసపోతున్నారు, నివారణకు సత్వర చర్యలు యుద్ధ ప్రాతిపదికమీద తీసుకోవాలని మనవి చేస్తున్నాను. వాటిమీద సమగ్ర దర్యాప్తు చేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నాను. ఇతర ప్రాంతాలలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఎటువంటి రాయితీలు ఇస్తున్నారో వీరికి కూడా అటువంటి రాయితీలే ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:– అధ్యక్షా, ఒక్క నిమిషం చెప్పనివ్వండి. పెద్దలు అప్పయ్యదొరగారు మా మందలో ఉండేవారు. సింహం ఆయనను తినేసింది.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):– సింహం సింహమే. ఎలుకలు ఎలుకలే. చిచ్చెలుకలు వేల కొద్దీ ఉంటాయి.

(ఇంటరప్షన్)

శ్రీమతి వై. సీతాదేవి:- అధ్యక్షా, ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది అన్‌పార్లమెంటరీకాదు. కూర్చోండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అన్‌పార్లమెంటరీ కాదు. రోజుకి ఒక పార్టీకి వెన్నుపోటు పొడిచేవారు వారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- శ్రీకాకుళం జిల్లాలో నర్సీదిగామ మండలంలో ఆకలి చావుల గురించి, గిరిజనులు పడుతున్న ఇబ్బందుల గురించి చెప్పారు. ఇంతకు ముందూ మాకు కూడా పేపర్ కటింగ్స్ ఇచ్చారు. చూశాను. వాటిలో చాలా దయనీయ వాతావరణం గురించి వ్రాశారు. అక్కడ తగినన్ని నిధులు ఇచ్చాము. ఏమయినా సరే దీనిమీద వెంటనే విచారణ చేసి, తగిన విధంగా చర్య తీసుకుంటాము. ఒక ఉన్నతాధికారిని అక్కడకు పంపి, వారికి కావలసిన వర్క్స్ విషయంలో సహాయం చెయ్యడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ ఆర్. గాంధీ:- అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి హైదరాబాదు సిటీలోగల దళిత నాయకుల సమస్య. సోషల్ వెల్‌ఫేర్ శాఖకు చెందినది. మంత్రిగారు లేరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రెవెన్యూ మంత్రిగారూ నోట్ చేసుకోండి.

శ్రీ ఆర్.గాంధీ (వేపంజరి):- ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి, జగజీవన్‌రామ్ జయంతి రోజున వారి విగ్రహాలకు గార్లెండ్ వేసేందుకు నిచ్చెన లేక చాలా ఇబ్బందిగా ఉంది. ముఖ్యమంత్రిగారు ఆ రోజులలో గార్లెండ్ వేయడానికి వస్తున్నారు కనుక టెంపరరీగా నిచ్చెన ఫిక్స్ చేస్తారు. తరువాత తీసివేస్తారు. రాష్ట్రంలో ఉన్న దళిత సంఘాలవారు హైదరాబాదుకు వస్తున్నారు. దళిత నాయకులను గౌరవించడానికి వెంటనే చర్య తీసుకోవాలి.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, నేను చెబుతాను. ల్యాడర్ గురించి అడిగారు. ఈ రోజే కమీషనర్‌గారిని పిలిచి, వెంటనే ఆ ఏర్పాటు చేయిస్తాము. పెట్టిస్తాము.

శ్రీమతి ఎ. అన్నపూర్ణాదేవి (ఆర్మూరు):- అధ్యక్షా, ఇది హోం శాఖ మంత్రిగారికి సంబంధించినది. ప్రభుత్వం 33 1/3 శాతం రిజర్వేషన్ మహిళలకు ఇస్తున్నారు. ఈ సందర్భంలో మహిళలకు చాలా ఉద్యోగాలు వస్తున్నాయి. కానీ ఉద్యోగాలు చేస్తున్న మహిళల పరిస్థితి సమాజంలో ఏ విధంగా ఉంటోందో కూడా ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఉదాహరణకు నా నియోజకవర్గం ఆర్మూరులో ఆర్మూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య ప్రయత్నం చేసింది. ఈ విషయం నేను ఇదివరకే హోం మంత్రిగారికి చెప్పాను. ఆమె ఎస్.సి.కి చెందిన స్త్రీ, పేరు పుష్ప.

10వ తేదీన ఫిబ్రవరి నెలలో కోర్టు ఆవరణలో ఆమె ఆత్మహత్యకు ప్రయత్నం చేస్తే, పోలీసు

11.00 ఉ. వారు కేసు రిజిస్టర్ చెయ్యలేదు. ఆమె ఆత్మహత్యకు పాల్పడేముందు చిన్న ఉత్తరం వ్రాసింది. నా ఆత్మహత్యకు కారణం పై అధికారులు నాపైన అసభ్యంగా ప్రవర్తించడం జరిగిందని, ఎస్.సి. మహిళ అయిన నన్ను చాలా వేధింపు చర్యలకు పాల్పడ్డారని చాలా స్పష్టంగా అందులో వ్రాసింది. అయినప్పటికీ కేసు రిజిస్టర్ చేయకపోగా పై అధికారి అయిన సి.ఐ. ఆవిడపైన లేని పోని అభాండాలు వేసి ఆమె మంచిదికాదని నాన ఛండాలంగా మాట్లాడడం జరిగింది. ఈ సంఘటన 10వ తేదీన జరిగితే 11వ తేదీవరకు కేసు రిజిస్టర్ చేయలేదు. ఈ విషయంలో ఆర్మూరు ప్రెస్ రిపోర్టర్లు ఒక ఎస్.సి. మహిళా కానిస్టేబుల్‌మీద హెరాస్‌మెంట్ జరుగుతున్నప్పుడు పోలీసువారు కేసు ఎందుకు రిజిస్టర్ చేయలేదని గొడవ చేస్తే అప్పుడు కేసు రిజిస్టర్ చేశారు. లేటు చేయడానికి కారణం ఏమిటి? కేసుని కావాలని కప్పిపుచ్చాలని పై అధికారుల మీదకు వచ్చి పడుతుందని కేసు రిజిస్టర్ చేయలేదు. ఫిబ్రవరి 10న ఎలక్షన్లు జరుగు తున్నాయి. ఎన్నికల హడావుడి ఉన్నా నేను వెళ్ళి ఎస్.పి.గారిని అడిగితే ఇమ్మీడియట్‌గా చర్య తీసుకుంటామన్నారు. తరువాత ఎ.ఎస్.పి.ని ఎంక్వయిరీకి వేశారని చూశాము ఎ.ఎస్.పి.ని ఎంక్వయిరీ పెట్టినప్పుడు అక్కడ ఎవరైతే ప్రధాన అధికారి ఉన్నారో ఆయన అక్కడే ఉంటే ఎంక్వయిరీ సరిగా జరగదు. కాబట్టి ఆ సి.ఐ.ని ఇమ్మీడియట్‌గా సస్పెండ్ చేయడమో లేకపోతే అతనిని లీవ్‌మీద పంపించడమో చేయాలి. ఏదో ఒకటి చేయకపోతే ఆయనను అక్కడే ఉంచనట్లయితే ఎంక్వయిరీ సరిగా జరగదు కాబట్టి మహిళా కానిస్టేబుల్‌కి న్యాయం జరగదు కాబట్టి ఖచ్చితంగా ఇమ్మీడియట్‌గా యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను. దీనికి స్పష్టంగా సమాధానం చెప్పాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఈ విషయంలో గౌరవ శాసనసభ్యురాలు అన్నపూర్ణమ్మగారు గతంలో నా దృష్టికి తెచ్చారు. సీనియర్ అధికారులకు చర్య తీసుకోమని చెప్పాను. మరలా వారు ఇప్పుడు నా దృష్టికి తెచ్చారు కాబట్టి ఏమి చర్య తీసుకున్నారో, ఎంతవరకు వచ్చిందో అవన్నీ కూడా విషయాలు తెలుసుకొని సభకు రేపో ఎల్లుండో సమాచారం తెప్పించి ఇస్తాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- హోం మినిస్టర్‌గారు చెప్పిన తరువాత కూడా ఇంతవరకూ ఎందుకు చర్య తీసుకోలేదు. గౌరవ సభ్యురాలు చెప్పిన తరువాత కూడా ఎందుకు చర్య తీసుకోలేదు? హోం డిపార్టుమెంట్‌లో అధికారులకు చెప్పినా కూడా ఎందుకు చర్య తీసుకోలేదు?

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మహిళా కానిస్టేబుల్ అందులోనూ ఎస్.సి.పైన హెరాస్‌మెంట్ జరిగితే మంత్రిగారు సమాధానం అలా ఉందేమిటి సర్? చర్య ఎందుకు తీసుకోలేదు?

(అన్ని పార్టీలకు సంబంధించిన శాసనసభ్యులు, మహిళా శాసనసభ్యులు ఈ విషయంలో వెంటనే చర్య తీసుకోవాలని డిమాండ్ చేయసాగారు).

(అంతరాయం)

శ్రీ ఎ. మాధవరెడ్డి:– నేను క్లియర్‌గా చెప్పాను. ఏ అధికారికి సంబంధం ఉన్నా, సందితులెవరైనా తప్పకుండా చర్య తీసుకుంటాము.

(అంతరాయం)

శ్రీ ఎం.ఎ.గఫూర్:– దళిత మహిళ మీద జరిగిన సంఘటన సర్.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– గౌరవ శాసనసభ్యురాలు ఆ సి.ఐ. అక్కడే ఉంటే న్యాయం జరగదని అంటున్నారు. ఆ సి.ఐ.ని అక్కడ నుంచి షిఫ్ట్ చేసి న్యాయం చేస్తాను.

(అంతరాయం)

శ్రీ కోళ్ల అప్పలనాయుడు (ఉత్తరాపల్లి):– అధ్యక్షా, ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్లీజ్ టేక్ యువర్ సీట్స్. అన్నపూర్ణమ్మగారు, సీతాదేవిగారు, గాంధీ అందరూ కూర్చోండి. మినిస్టర్‌గారు ఎంక్వయిరీ చేస్తామని చెప్పారు.

(అంతరాయం)

ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.

(అన్ని పార్టీలకు సంబంధించిన శాసనసభ్యులు ఈ విషయంలో న్యాయం కావాలని సి.ఐ.ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు కూర్చోండమ్మా. మినిస్టర్‌గారు రేపు చెబుతామన్నారు. వారు ఐ విల్ గివ్ ఆన్సర్ టుమారో అన్నారు. కూర్చోండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– గౌరవ శాసనసభ్యురాలు చెప్పారు. వారు చెప్పినట్లుగానే నేను సమాధానం కూడా చెప్పాను. సి.ఐ.ని అక్కడి నుంచి షిఫ్ట్ చేసి ఎంక్వయిరీ చేసి సి.ఐ. ఇన్వాల్వ్‌మెంట్ ఉంటే తప్పకుండా అతనిని రిమూవ్ చేస్తాము. అతని ఇన్వాల్వ్‌మెంట్ ఉంటే సస్పెండ్ చేయడంకాదు రిమూవ్ చేస్తామని చెబుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను చెప్పేది వినండి దయచేసి. ఎంక్వయిరీ చేసి సర్వీసు నుంచి రిమూవ్ చేస్తామన్నారు. ఇంకా అంతకన్నా ఏం చెప్పాలి?

శ్రీమతి ఎ. అన్నపూర్ణాదేవి:– గత నెల 10వ తేదీనాడు జరిగితే ఇమ్మీడియట్‌గా హోం మినిస్టర్‌గారు ఎస్.పి.గారికి చెబితే ఇప్పటికి నెలన్నెన అయింది. విచారణ చేయడానికి ఇంత జాప్యం ఎందుకు జరిగింది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎలక్షన్స్ అని మీరే చెప్పారు కదా.

శ్రీమతి ఎ· అన్నపూర్ణాదేవి:– నేను ఇలా వేసుకోవడానికి కారణం ఫలానా అని లెటరు వ్రాసినా కూడా ఎందుకు ఎంక్వయిరీ చేయలేదు? కాబట్టి వెంటనే యాక్షన్ తీసుకోవాలి·

(అంతరాయం)

11.10 ఉ· శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యురాలు నా దృష్టికి తీసుకవస్తే సీనియర్ అధికారులకు తగు చర్య తీసుకోమని చెప్పాను· ఇప్పటికి ఇప్పుడు ఏమి చర్య తీసుకొన్నారంటే నా దగ్గర సమాచారంలేదు సర్· అందుకనే నేను చెబుతున్నాను· డి·ఎస్·పి· ద్వారా వద్దు, ఎ·ఎస్·పి·ద్వారా వద్దు అంటున్నారు· అందుచేత ఎస్·పి· ద్వారా విచారణ చేయిస్తాను అంటున్నాను· సి·ఐ·ని అక్కడ నుంచి షిఫ్ట్‌చేసి ఎస్·పి· ద్వారా విచారణ చేయించి ఏ చర్య అయితే ఆ చర్య తీసుకొంటాము సర్·

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, సి·ఐ·ని సస్పెండ్ చేయమనండి· ఇప్పటికే ఒక నెల అయిపోయింది· ఇంతవరకు విచారణ జరగలేదు· ఎలాంటి చర్య తీసుకోలేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మినిస్టర్‌గారు చెప్పారు· విచారణలో తేలితే సర్వీసు నుంచి రిమూవ్ చేస్తామని చెప్పారు· ఇంతకంటే ఇంక ఏమి కావాలి· కోళ్ల అప్పలనాయుడుగారు మాట్లాడండి·

శ్రీ కోళ్ల అప్పలనాయుడు:– అధ్యక్షా, ఈ నెల 18వ తారీఖున విజయనగరం జిల్లా లక్కవరపుకోట మండలం చందలూరు గ్రామంలో ఘోరమైన అగ్ని ప్రమాదం జరిగింది· ఆ అగ్ని ప్రమాదంలో బడుగు బలహీనవర్గాల తాలూకు 77 ఇళ్ళు అగ్నికి ఆహుతి అయ్యాయి· అదే రోజున నా నియోజకవర్గానికి సంబంధించి విశాఖపట్టణం జిల్లాలో ఎ· కోడూరులో కూడ ఒక అగ్ని ప్రమాదం జరిగింది· అందులో కూడా చాలా నష్టం జరిగింది· నేను మనవిచేసేది ఏమిటంటే సాధారణంగా వేసవి వచ్చిందంటే మా జిల్లాలో అధికమైన అగ్ని ప్రమాదాలు జరుగుతూ వుండడం ఆనవాయితీ అయింది· నేను మనవిచేసేది ఏమిటంటే అక్కడ బలహీనవర్గాలు ఎక్కువగా వున్నాయి కాబట్టి కాస్త అన్ని జిల్లాలతోపాటు గాకుండా ఉత్తర ఆంధ్రాలో వున్న బలహీనవర్గాలకు మాత్రం ఎక్కువ సంఖ్యలో ఇళ్ళు కట్టించాలని కోరుతున్నాను· ముఖ్యంగా అగ్ని ప్రమాదానికి గురి అయిన గ్రామాలు గురివిందాడ, తుమ్మకాపల్లి, కొత్తవలస మండలంలో వున్నాయి· ఆ గ్రామాలలో కూడా ఇళ్ళు కాలిపోయాయి· అదేరకంగా లక్కవరపుకోట మండలంలో సీతారాంపురం, చందలూరు గ్రామాలు కూడా వున్నాయి· ముఖ్యంగా కె· కోటపాడు మండలంలో చంద్రంపేట, సింగెందరుపాలెం, గొట్లాము, రంగులనాయుడు పాలెం, ఎ· కోడూరు, బత్తివానిపాలెం గ్రామాలలో కూడా ఇళ్ళు అగ్నికి ఆహుతి అయ్యాయి కాబట్టి ముఖ్యంగా ఇందిరా ఆవాస యోజన పథకం క్రింద అదనంగా ఇళ్ళు శాంక్షన్‌చేసి వారిని ఆదుకోవాలని నేను కోరుతున్నాను· ముఖ్యంగా కొత్తవలస మండలంలో వున్న ఫైర్ స్టేషన్ సరిగ్గా పనిచేయడంలేదు· గొట్టాలు పాతవి అయిన పరిస్థితి వున్నది· ఫైర్ డిపార్ట్‌మెంట్ కూడా బాగాలేదు· అందుచేత వాటిని కూడా సరిచేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ప్రత్యేకంగా కొన్ని గ్రామాల గురించి మెన్షన్ చేశారు· సమాచారం నాకు ఇస్తే నేను వాటిపైన (ముఖ్యంగా గృహాలు కాలిపోయాయని అంటున్నారు కాబట్టి) తగిన విధంగా చర్య తీసుకోమని జిల్లా అధికారులకు చెబుతాను· సమాచారం యివ్వమనండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- టీ విరామంకొరకు సభను పదిహేను నిమిషములపాటు వాయిదా వేస్తున్నాను·

(టీ విరామంకొరకు సభ గం· 11-13 నిమిషములకు వాయిదాపడినది·)

11·30 ఉ· (టీ విరామం అనంతరం సభ తిరిగి ఉదయం 11·32 నిముషములకు ప్రారంభమైనది)

(గౌరవ ఉప సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు పిటిషన్స్ తీసుకుందాము·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- సిటీలో డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లం వుంది· అది తీసుకోండి· ప్రజలు మంచినీరు లేక బాధపడుతున్నారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముందు పిటిషన్స్ కానీయండి· ఆ తరువాత 304 వుంది· తరువాత తీసుకుందాము·

అర్జీల సమర్పణ

శ్రీ డి·యస్· రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, ఇది గౌరవ శాసనసభ్యులందరికీ సంబంధించిన సమస్య· గతంలో యస్·ఆర్·ఎ· కోటా క్రింద రెండు గ్రామాలు, రెండు హ్యామ్లెట్స్ లేదా రెండు గిరిజనవాడలు ఎలక్ట్రిఫికేషన్ చేయడంకోసం ప్రతి ఎం·ఎల్·ఎ·కి బాధ్యతలు అప్పచెప్పడమేకాకుండా, ఆ బాధ్యతను ఎలక్ట్రిసిటీబోర్డుకు అప్పగించడం జరిగింది· కానీ చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి యస్·ఆర్·ఎ· పథకం క్రింద ఎలక్ట్రిఫికేషన్ చేపట్టడమేలేదు· వైర్, కండక్టర్స్, మెటీరియల్ యివ్వడం కూడా బంద్ చేశారు· ఎన్నో హ్యామ్లెట్స్‌లో ఎలక్ట్రిఫికేషన్ ఆగిపోయింది· పోల్స్ ఎరక్టు కాబడి వైర్, మ్యాచింగ్ మెటీరియల్ లేక పని ఆగిపోయింది· ప్రతి సంవత్సరం ఒక్కొక్క ఎం·ఎల్·ఏ·కి రెండు గ్రామాల చొప్పున యివ్వవలసి వున్నది· ప్రభుత్వం వెంటనే దీన్ని కొనసాగించవలసిందిగా కోరుతూ పిటిషన్ యిస్తున్నాను· ఈ పిటిషన్‌ను పరిశీలించి ఈ పథకం కొనసాగించడం కోసం ఆదేశాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను·

(పిటిషన్‌ను గౌరవ ఉప సభాపతికి పంపడం జరిగింది)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎవరయితే పిటిషన్స్ యిస్తారో వారిని కూడా పిటిషన్స్ కమిటీకి ఆహ్వానించినప్పటికీ రావడంలేదు· వారు కూడా వస్తే సబ్జెక్టు క్లియర్‌గా తెలుస్తుంది· నేను ఆహ్వానం పంపుతాను· రావలసిందిగా కోరుతున్నాను·

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, ఇది మునిసిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న యన్.యం.ఆర్.లకు సంబంధించిన విషయం. 5 సంవత్సరాల కాలం పని చేసిన యన్.యం.ఆర్.లను జీ.వో.నెం. 212 ప్రకారం రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం వుంది. కానీ ప్రభుత్వం ఆ విధంగా రెగ్యులరైజ్ చేయడంలేదు. పైగా రివిజన్ పిటిషన్ పేరుతో కోర్టుకు వెళ్ళి కార్మికులకు యిబ్బంది కలిగిస్తున్నారు. సుప్రీంకోర్టు డైరెక్షన్ యిచ్చినప్పటికీ చేయడంలేదు. కార్పొరేషన్‌లో 300 పోస్టులు ఖాళీ వున్నా భర్తీ చేయడం లేదు. రెగ్యులరైజ్ చేయవలసిన వారిని చేయడంలేదు. వారిని రెగ్యులరైజ్ చేయడంకోసం చట్టపరమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్ గౌరవ ఉప సభాపతికి పంపడం జరిగింది)

శ్రీ యన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు గత నాలుగు మాసాలుగా జీతాలు లేవు. వారు తమ జీతాల సంగతి ఏమిటని నిలదీసి అడుగగా, రూ.52 కోట్లు కావాలని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డిసెంబర్ 1997లో ఆర్థిక శాఖకు వ్రాశారు. ఫిబ్రవరి 1998లో రెండు వాయిదాలలో ఆ డబ్బు చెల్లించబడుతుంది అని ఆర్థిక శాఖవారు జవాబు వ్రాశారు. ఇప్పుడు మార్చి అయిపోతూ వుంది. ఇంతవరకు ఒక్క వాయిదా డబ్బు కూడా యివ్వలేదు. ఉపాధ్యాయులు నాలుగు మాసాలుగా జీతాలు లేక ఉపవాసాలతో వుంటున్నారు. మార్చ్‌తో ఫండ్స్ కూడా ల్యాప్స్ అవుతాయి. అందువల్ల వెంటనే వీరికి జీతాలు యివ్వవలసిందిగా తమద్వారా కోరుతూ పిటిషన్ తమకు పంపుతున్నాను.

(పిటిషన్ గౌరవ ఉపసభాపతికి పంపడం జరిగింది)

శ్రీ ఎం.ఎ.గఫూర్:- అధ్యక్షా, తిరుపతి ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ వారి పిటిషన్ యిది. అక్కడి పాలకవర్గానికి కూడా వారు చాలాసార్లు మొర పెట్టుకోవడం జరిగింది. ప్రభుత్వం ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ చట్టాలేవీ యింప్లిమెంట్ చేయడంలేదు. వారిలో అశాంతి పెరుగుతోంది. లక్షలాదిమందికి యిన్‌కన్వీనియెన్స్ జరుగబోతోంది. ఈ పిటిషన్‌ను పిటిషన్స్ కమిటీకి పంపి న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్ గౌరవ ఉపసభాపతికి పంపడం జరిగింది)

11.40 ఉ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, 1994 సంవత్సరంలో రాష్ట్రంలోని 23 జిల్లాల నుండి 30 వేల మంది ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉద్యోగాలకొరకు పరీక్షకు హాజరయ్యారు. అందులో 1751 మంది సెలక్టు అయినప్పటికీ, ఎలక్షన్స్ పేరుతో సెలక్టు చేయకుండా ఆపడం జరిగింది. ఎలక్షన్స్ అయిన తరువాత కూడ ఇప్పటికి నాలుగు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఉద్యోగాల్లోకి తీసుకోలేదు. దానితో కోర్టుకు వెళ్ళితే, కోర్టుకూడ వెంటనే వారందరినీ ఉద్యోగాల్లో తీసుకోవలసిందిగా ఆదేశించినప్పటికీ, వారికి ఉద్యోగావకాశాలు కల్పించలేదు. మద్యనిషేధం సడలించినందువల్ల ప్రభుత్వానికి అదనంగా 3 కోట్ల రూ.లు అదనంగా ఆదాయం వస్తుంది. అంతేకాకుండా ఇప్పుడు డిపార్టుమెంట్‌కు కానిస్టేబుల్స్ అవసరం కూడ ఉంది. కాబట్టి ఈ 1751 మంది

నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించవలసిందిగా ఒక పిటీషన్‌ను పెట్టుకున్నారు· దీనిని దయచేసి పిటీషన్స్ కమిటీకి పంపి వారికి న్యాయం జరిగేటట్లు చూడండి·

(పిటీషన్ అందచేయబడింది)

శ్రీ కె· రామకృష్ణ:- ఆంధ్రప్రదేశ్ బాల సంఘం, జవహర్ బాల్‌భవన్, బాలల అకాడమీ ఈ రాష్ట్రంలో ఉన్న బాల, బాలికలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించాలి· అయితే గత నాలుగు సంవత్సరాల నుండి ఎటువంటి కార్యక్రమాల్ని సక్రమంగా నిర్వహించడంలేదు· గత మూడు మాసాల నుండి ఉద్యోగస్తులకు జీతాలివ్వడంలేదు· ఈ విషయమ్మై పిటీషన్‌ను మీకు సమర్పిస్తున్నాను· ఈ పిటీషన్‌ను పిటీషన్స్ కమిటీకి పంపి, చర్యలు తీసుకొంటే, రాష్ట్రంలోని లక్షలాది పిల్లలకు మేలు జరిగే అవకాశం ఉంది·

(పిటీషన్ అందచేయబడింది)

శ్రీ ఎన్· నరసింహారెడ్డి:- అధ్యక్షా, ఈ పిటీషన్‌ను రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ కాటాదారుల సంఘం తరఫున పంపుకొన్న పిటీషన్· ఇప్పుడు కొత్తగా వచ్చిన కొత్త ఛైర్మన్లు అక్కడ వర్క్ లోడ్ లేకపోయినప్పటికీ, కొత్త కాటాదారులు/దాడ్వాయిలకు లైసెన్సులు మంజూరు చేస్తున్నారు· దానివల్ల ఇప్పటికే ఉన్న దాడ్వాయిలకు ఉపాధి అవకాశం కోల్పోయే ప్రమాదం ఉంది· కాబట్టి ఈ పిటీషన్‌ను కమిటీకి పంపి, పరిశీలించ వలసిందిగా కోరుతున్నాను·

(పిటీషన్ అందచేయబడింది)

శ్రీ గాదె లింగప్ప (గూటి):- అనంతపురం జిల్లా ఎ·సి·ఎస్·, మిల్స్ ఎయిడెడ్ ప్రయిమరీ స్కూల్‌లో మూడు టీచర్ల పోస్టుల భర్తీకొరకు 1995లో అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేసింది· మాస్తానయ్య అనే వ్యక్తి డి·డి·తోసహా అప్లికేషన్ పెట్టుకున్నాడు· మూడు సంవత్సరాలనుండి ఆ పోస్టులను భర్తీ చేయక ఇప్పుడు ఆ నోటిఫికేషన్‌ను క్యాన్సిల్ చేసి, బి·సి·-ఎ కమ్యూనిటీకి చెందిన రోస్టర్ పాయింట్‌ను ఛేంజ్‌చేసి, ఒ·సి· (ఉమెన్) క్రింద మార్చారు· ఈ విధంగా చేయడంవల్ల అక్కడ ఉన్న బి·సి·లకు అన్యాయం జరుగుతున్నది· దీని విషయంలో స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ న్యాయం చేయవలసిందిగా కోరుతూ పిటీషన్ పంపుతున్నాను·

(పిటీషన్ అందచేయబడింది)

శ్రీ జి· ముద్దు కృష్ణమనాయుడు (పుత్తూరు):- అధ్యక్షా, ఈ పిటీషన్‌ను చిత్తూరు జిల్లా మామిడి అంట్లు తయారుచేసే వ్యక్తులు పెట్టుకున్న పటీషన్· చిత్తూరు జిల్లాలో "చిత్తూరు మామిడి" అనే ఫేమస్ అంటు పెడతారు· అయితే చిత్తూరు జిల్లా డి·ఆర్·డి·ఎ· వారు కాని, వాటర్‌షెడ్ ప్రాజెక్టు అధికారులు కాని, ఎస్·సి·, ఎస్·టి· కార్పొరేషన్స్ వాళ్ళుకాని ఆదిలాబాద్ వంటి తెలంగాణా జిల్లాల్లో, కృష్ణా జిల్లాలోని మామిడి అంట్లు కొంటున్నారు· దానివల్ల స్థానిక రైతులు ఉపాధి కోల్పోతున్నారు· అక్కడ నుండి తెచ్చిన

మొక్కలు 10 శాతం కూడ బ్రతకడం లేదు. కాబట్టి చిత్తూరు జిల్లాలోనే మామిడి అంట్లు కొనే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ పిటీషన్ పెట్టుకున్నారు. దానిని తమరికి పంపిస్తున్నాను.

(పిటీషన్ అందచేయబడింది)

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి (ఆళ్ళగడ్డ):- అధ్యక్షా, కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డ తాలూకా డి. వనపెంట గ్రామానికి అనుకొని ఉన్న చెరువు దగ్గర గండిపడి రెండుసార్లు మునిగి చాల ఆస్తినష్టం జరిగింది. జిల్లా కలెక్టరు రెండుసార్లు వచ్చి పరామర్శించడం తప్ప చెరువు రిపేర్లకొరకు ఎటువంటి చర్య తీసుకోలేదు. ఈ విషయాన్ని మీద్వారా శాసనసభ దృష్టికి తీసుకొని వస్తూ, అందుకు సంబంధించిన పిటీషన్ను పంపిస్తున్నాను. దానిపై వెంటనే చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్ అందచేయబడింది)

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, చిత్తూరు జిల్లా వాయల్పాడు నియోజక వర్గానికి సంబంధించినది. కలికిరి మండలం, మేడికుర్తి గ్రామ ప్రజలు తమ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శాంక్షన్ చేయవలసిందిగా కోరుతూ పిటీషన్ పెట్టుకున్నారు. కొద్ది నెలల క్రిందట ప్రజలవద్దకు పాలన కార్యక్రమం క్రింద గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ గ్రామానికి వచ్చినపుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేస్తానని చెప్పారు. కాబట్టి ఈ పిటీషన్ను కమిటీకి పంపి, అక్కడ హాస్పిటల్ ఖచ్చితంగా శాంక్షన్ చేయాలని కోరుతున్నాను.

(పిటీషన్ అందచేయబడింది)

Mr. Deputy Speaker:- All the papers are deemed to have been laid on the table of the House.

సభాసమక్షములో ఉంచిన పత్రములు.

A copy in each of the following Notifications with which certain rules have been made as required under Section 268 (4) of the A.P. Panchayat Raj Act, 1994.

Sl.No. G.O.Ms.No. Date

1. G.O.Ms.No.227 PR&RD (Pts.II) Dept. dt. 13-4-1995.
2. G.O.Ms.No.693 PR&RD (Pts.II) Dept. dt. 28-10-1995.
3. G.O.Ms.No. 113 PR&RD (Pts.II) Dept. Dt. 4-3-1996.
4. G.O.Ms.No.257 PR&RD (Pts.II) Dept. dt. 12-6-1996.
5. G.O.Ms.No.229, PR&RD (Accts.I) Dept. Dt. 17-6-1997.
6. G.O.Ms.No.15 PR&RD (Accts.IV) Dept. dt. 10-1-1995.

ప్రభుత్వబిల్లు
1998 ఆంధ్రప్రదేశ్ వేతనములు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది)

Sri T. Devender Goud (Deputising Chief Minister):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1998."

Mr. Deputy Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1998."

(PAUSE)

The Motion was adopted and the Bills was introduced.

304వ నిబంధన క్రింద ప్రస్తావించబడిన అంశములు
(1) అనంతపురం జిల్లాలో వర్షాభావ పరిస్థితుల గురించి:

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బాల్‌రెడ్డి, రామస్వామిలు కూడ నోటీసులిచ్చారు. వీరిది కూడ అనంతపురం జిల్లా గురించే కాబట్టి, రెండిటిని క్లబ్ చేసి తీసుకొంటున్నాను.

శ్రీ కె. జయరామ్:- అధ్యక్షా......

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, జంటనగరాల్లో ఉన్న నీటి సమస్యగురించి మాట్లాడ వద్దా..... హైదరాబాద్ సిటీలో మంచినీరు దొరకక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అనంతపురం గురించి అయిపోనీయండి.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- అధ్యక్షా, బాలయోగిగారు లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయిన సందర్భంగా మాట్లాడుతాను.......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ 304 తరువాత మాట్లాడండి.

శ్రీ కె. జయరామ్ (సింగనమల):– అధ్యక్షా, అనంతపురం జిల్లా కరువు కాటకాలకు ఎప్పుడూ నిలయమైన జిల్లా. అక్కడి ప్రజా జీవితం చాల స్థంభించిపోయింది. ఈ విషయంలో రాష్ట్రంలో ఉన్నటువంటి అనేకమందికి తెలుసు. అదే విధంగా ఇక్కడ ఉన్న శాసనసభ్యులందరికీ తెలిసిన విషయమే. దేశంలోనే అతి తక్కువ వర్షపాతం నమోదు అయ్యే ప్రాంతాల్లో అనంతపురం జిల్లా రెండవ స్థానం ఆక్రమిస్తుందని అనేక సందర్భాల్లో ఇక్కడ చెప్పబడింది. ఈ జిల్లాలో పరిస్థితులు చాల దారుణంగా ఉన్నాయి. దీనికి కారణం అసలే తక్కువ వర్షపాతం అయినప్పటికీ, ఆ తక్కువ వర్షపాతం కూడ ఈ సంవత్సరం పడకపోవడం వల్ల పెట్టిన పంటలన్నీ ఎండిపోయి, ప్రజలకు, పశువులకు పశుగ్రాసం దొరకక చాల ఇబ్బందిపడుతున్నారు.

(శ్రీ పి. చంద్రశేఖర్ అధ్యక్షస్థానం వహించారు)

ఈ సమస్యలన్నీ చాల సంవత్సరాల నుండి అనుభవంలో ఉన్న విషయాలే. ఇంత దారుణమైన పరిస్థితులు ఉన్నప్పటికీ, ఎప్పుడు కూడ ఈ జిల్లా గురించిగాని, ఈ కరువు పరిస్థితులను నివారించాలనికాని ఒక్క పథకం కూడ తయారుకాలేదన్నది అతిశయోక్తి కాదు అని నేను భావిస్తున్నాను. అనంతపురం జిల్లా ఎడారిగా మారిపోయే ప్రమాదం ఉందని అనేక మంది శాస్త్రజ్ఞులు చాల సందర్భాల్లో చెప్పినా, ఈ ఎడారి నివారణకు గాని, అక్కడ ఉన్న ప్రజల బాగోగులు చూడటానికి గాని ఇంతవరకు ఏ పథకం కూడ చేపట్టబడలేదు. కరువు పరిస్థితి గురించి ఈ అసెంబ్లీలో చాలసార్లు చర్చించాలని ప్రయత్నం చేసినప్పటికీ కూడ దానికి కూడ సమయం కరువు అయింది.

ఈ రోజు జిల్లాలో 20 లక్షల 50 వేల ఎకరాల్లో వేరుశనగ, తదితర పంటలు వేసుకోవడానికి యోగ్యమైన భూమి ఉంటే, ఈ సంవత్సరం వర్షాలు రానందువల్ల 17 లక్షల ఎకరాల్లో మాత్రమే పంట వేయడం జరిగింది. వచ్చిన వర్షం కూడ చాల తక్కువగానూ, చెదురుమదురుగా ఎక్కడో ఒకచోట పడినందువల్ల విత్తనాలు కూడ మొలకెత్తని పరిస్థితి నెలకొంది. పండిన కొంత పంట కూడ కాయలు కోసే టైమ్‌లో వర్షాలు లేనందువల్ల కూడ పంట చేతికి రాలేదు. ఈ విధంగా మొత్తం నాలుగైదు దశల్లో వర్షాలు రానందువల్ల మొత్తం పంట ఎండిపోయిన మాట వాస్తవం. ఈ విధంగా కేవలం 15, 20 శాతం మాత్రమే పంట చేతికి వచ్చింది. అది కూడ నాసిరకం విత్తనాలుగా తయారయ్యాయి. ఈ విధంగా అనంతపురం జిల్లాలో పెట్టిన పంటకు గిటుబాటు ధర లేక రాబడి లేదన్నది అనేమాట రికార్డుల మూలంగా మనకు తెలుస్తున్న విషయం. అనంతపురంజిల్లాలో 61 వేల ఎకరాల భూమిలో హెచ్.ఎల్.సి. ద్వారా నీరు వస్తే వరి పంటను వేయడం జరిగింది. అయితే ఆ వరి పంట కూడా దోమపోటు, ఇతర తెగుళ్ళవల్ల నష్టపడడం జరిగింది. ఒక్క మాటలో చెప్పాలంటే అనంతపురం జిల్లాలో ఈ సంవత్సరం ఏ రైతు కూడా – చిన్నకారుగాని, సన్నకారుగానీ, పెద్ద రైతులుగానీ – ఏ రైతుకూ ఒక్క ఎకరాలో కూడా పంట రాలేదనేది వాస్తవం. పంట వస్తుందనే ఉద్దేశంతో వేరుసెనగ పంటకు

11.50 ఉ.

విత్తనాలు, కలుపు తీయడానికి, ఇతర అనేక వ్యవసాయ కార్యకలాపాలకు వెచ్చించిన సొమ్ము కూడా రైతు ఈరోజు తీసుకోలేని పరిస్థితులలో వారి బ్రతుకులు దారుణంగా ఉన్నాయి. ఈ పరిస్థితిని గమనించిన ప్రభుత్వం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జిల్లాలో వున్నటువంటి 63 మండలాలను కూడా కరువు మండలాలుగా డిక్లేర్ చేసింది. కాని ఇప్పటికి సహాయక చర్యలు చాలా తక్కువగానే చేపట్టడం జరిగింది. కేవలం 3 కోట్ల 73 లక్షలు మాత్రం సహాయక చర్యలకు విడుదల చేయడం జరిగింది. కరువు మండలాలను డిక్లేర్ చేసినటువంటి జి.ఓ.లో ఫుట్‌నోట్‌లో ఏమని పేర్కొన్నారంటే ఏ మండలంలో అయితే నీటి పారుదల సౌకర్యం ఉందో ఆ మండలంలో ఈ జి.ఓ.లో వున్నటువంటి అంశాలు వర్తించవు అని పేర్కొన్నారు. నా నియోజకవర్గంలోని 6 మండలాలలో పార్షియల్‌గా ఇరిగేటెడ్ ఏరియా ఉంది. అదేవిధంగా రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాలలో కూడా హెచ్.ఎల్.సి. ద్వారా వచ్చే నీరు అన్ని మండలాలకు అందడంలేదు, అందడంలేదు అంటే అది లోకలైజ్డ్ ఏరియాకాదు. అలాంటి పరిస్థితులలో ఎక్కడైతే కొద్దికొద్దిగా నీరు వస్తుందో ఆ ఏరియాలకు ఈ జి.ఓ. వర్తించని పరిస్థితి వుంది. ఒక మండలంలోని అర్థ భాగం హెచ్.ఎల్.సి. నీరు వస్తే ఇంకో అర్థ భాగంలో రావడంలేదు. నీరు రాని ప్రాంతాలలో పంటలు ఎండిపోయే పరిస్థితి వుంటే ఈ జి.ఓ.ను ఆ ప్రాంతాలకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొని 63 మండలాలలోగల అన్ని గ్రామాలకూ జి.ఓ.ను వర్తింపజేస్తే బాగుంటుందని మా అభిప్రాయం. ఈ విధమైన పరిస్థితి వున్నటువంటి జిల్లాలో వెంటనే కొన్ని సహాయక చర్యలు చేపట్టకపోతే జిల్లాలోని ప్రజానీకం అంతా వలసపోయే పరిస్థితులు వస్తాయి. తాత్కాలికంగానైనా ఈ కరువును మనం ఎదుర్కోవాలంటే వెంటనే కరువు పనులు మంజూరుచేసి అక్కడ వున్నటువంటి ప్రజలకు ఏదో ఒక పని కల్పిస్తే వారు జీవించడానికి వీలుంటుంది. లేకుంటే ఈరోజు ప్రభుత్వం ఇస్తున్నటువంటి మూడున్నర రూపాయలకు కిలో బియ్యాన్ని కూడా కొనలేని పరిస్థితి వస్తుంది అని చెప్పడంలో అతిశయోక్తి లేదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాను. అది విధంగా 1997లో అధిక వర్షాలు రావడం మీ అందరికీ తెలుసు. అధిక వర్షాలు వచ్చినప్పుడు జిల్లాలో వున్నటువంటి పంచాయతీ రాజ్ ట్యాంకులు 244, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు 11 – మొత్తం 255 ట్యాంకులు అనంతపురం జిల్లాలో తెగిపోయాయి. వాటిని మరమ్మత్తు చేయడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకొంటుంది అనేది కూడా మేము తెలుసుకోగోరుతున్నాం. మాకు తెలిసినంతవరకు ఎక్కడ కూడా మరమ్మతు కార్యక్రమాలు చేపట్టబడ లేదని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఇంతకుముందు కూడా కొన్ని చిన్న చిన్న చెరువులు తెగిపోయాయి. వాటిని కూడా మరమ్మత్తు చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇప్పుడు జూన్, జూలై మాసాలలో మాన్‌సూన్ మొదలౌతుంది. అందువల్ల చెరువుల్ని మరమ్మత్తుచేస్తే వర్షం వచ్చినప్పుడు ఆ చెరువులలో నీరు నిలిస్తే వాటర్ టేబుల్ పెరిగి అక్కడి రైతులు బోర్లు వేసుకొని సేద్యం చేసుకొనే అవకాశం ఉంటుంది. అందువల్ల వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని మనవిచేస్తున్నాను. ఆ పని చేయకపోతే కరువు ఇంకో రెండు, మూడేళ్ళవరకు ఇదేవిధంగా కొనసాగే పరిస్థితులు ఉంటాయి. ఇక పశుగ్రాసం విషయానికి వస్తే పశుగ్రాసంకొరకు కొంత డబ్బు ఖర్చుపెట్టామని ప్రభుత్వం ఇచ్చిన

నోట్‌లో ఉంది. 16 లక్షల రూపాయలు ఇచ్చామని చెప్పారు. అయితే 16 లక్షల రూపాయలలో 6 లక్షల రూపాయలు ఖర్చుపెట్టారని నోట్ చెప్తున్నది. ఈ డబ్బును గడ్డి విత్తనాల సరఫరాకు ఇవ్వడం జరిగింది. అసలు నీళ్ళు లేవని మేము చెపుతుంటే ఏదో కొద్ది ప్రాంతంలో, బోర్ల క్రింద వున్నటువంటి ప్రాంతంలో మాత్రమే గడ్డి సరఫరా చేసే పరిస్థితి ఉంది. అలాకాకుండా నేను మనవిచేసేది ఏమిటంటే 1986-87వ సంవత్సరంలో కరువు వచ్చినప్పుడు జిల్లాలోని రెవెన్యూ డివిజన్లలో మూడు కేటిల్ కేంప్స్‌ను, అంటే ఒక్కొక్క డివిజన్‌లో ఒక కేంప్‌ను ఏర్పాటుచేసి పశువుల్ని అక్కడికి తీసుకువచ్చి మేపడం జరిగింది. ఇంకో సంవత్సరం రైతులకు వాళ్ళ వాళ్ళ ఊళ్ళలో సబ్సిడీ రేటుపైన పశుగ్రాసం సరఫరా చేయడం జరిగింది. అందువల్ల ఈ రెండు పథకాలలో ఏది మంచిదని ప్రభుత్వానికి తోస్తే ఆ పథకాన్ని చేపట్టి అక్కడ వున్నటువంటి పశువులను కాపాడాలని నేను కోరుతున్నాను. గడ్డి లేక ఇప్పటికే చాలా పశువులను కసాయివాళ్ళకు అమ్మేస్తున్నారు. ఇది చాలా దారుణమైన పరిస్థితి. కాబట్టి ఈ పరిస్థితిని ఎదుర్కోవాలంటే వెంటనే అక్కడ పశుగ్రాసాన్ని సరఫరా చేయాలని కోరుతున్నాను. ఇకపోతే ఋణాల విషయానికి వస్తే కరువు ప్రాంతంలో ఋణాల వసూళ్ళను వాయిదా వేయాలనేది ప్రభుత్వ సిద్ధాంతం. కాని ఋణాల వసూళ్ళకు ఈ రోజున నోటీసులు ఇస్తున్నారు. ఎందుకు నోటీసులు ఇస్తున్నారంటే మీరు తీసుకొన్న అప్పులను వసూలుచేయం కాని పాత బకాయీలను మాత్రం వదలిపెట్టము అని చెపుతున్నారు. అసలు కట్టడానికి డబ్బేలేకుంటే ఎరియర్స్‌ను మాత్రం ఎక్కడినుంచి కడతారు? ఎరియర్స్ అయినా, కరెంట్ లోన్ అయినా - ఏదైనా డబ్బే. డబ్బు కట్టడం చేతకాదని రైతులు చెపుతున్నారు కాబట్టి ఎరియర్స్ అయితేనేమి, కరెంట్ లోన్స్ అయితేనేమి - ఋణాల వసూళ్ళను వాయిదా వేస్తే రైతులకు కొంత ఊరట కలుగుతుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఋణాలను సాధ్యమైనంతవరకు రద్దుచేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తే బాగుంటుందని ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను. ఇక విత్తనాలను సరఫరా చేయడం జరిగిందని చెపుతున్నారు కాని రెండవ పంటకు తగినంత సహాయం అందించాలి. జిల్లాలో మొత్తం జూన్, జులై మాసాలలో వేరుశనగ, ఇతర పంటలు వేసే అవకాశం ఉంది. అప్పటికి జిల్లాలో దగ్గర దగ్గర ఏడున్నర లక్షల క్వింటాళ్ళ విత్తనాలు కావలసివస్తాయి. ఈ అవసరాన్ని గుర్తించి ఇప్పటికే బాధపడుతున్న రైతాంగానికి విత్తనాలు సరఫరాచేస్తే వారికి కొంత ఊరట కలుగుతుంది; జిల్లాలోని రైతాంగం వలసపోకుండా వుండే వీలుంటుంది కాబట్టి వారికి సహాయక చర్యలను చేపట్టాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె. సూర్యనారాయణ (కదిరి):- అధ్యక్షా, అనంతపురం జిల్లాలో కరువు ఏవిధంగా విలయతాండవం చేస్తోందో ఇంతకుముందు సోదరులు చెప్పారు...

శ్రీ ఫి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, పార్టీకి ఒకరి చొప్పున అవకాశం ఇవ్వండి...

శ్రీ బొత్స సూర్యనారాయణ:- రూల్ 304 క్రింద మేము నోటీసు ఇచ్చాం; ప్రభుత్వం తరఫున మేము ఫోకస్ చేసి అడుగుతున్నాం, సమస్య ఏమిటి?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- పార్టీకి ఒకరిని మాట్లాడనివ్వండి, ఏం అన్యాయం ఇది?..

ఛైర్మన్:- లిస్టు ప్రకారం పోతున్నాను, తరువాత మీకు అవకాశం ఇస్తాను..

12.00 మ. శ్రీ జొన్న సూర్యనారాయణ:- అధ్యక్షా, కరువు విలయతాండవం చేస్తున్న అనంతపూర్ జిల్లాను ప్రత్యేకంగా ఆదుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా చూచినప్పుడు కూడా కరువుతో దారుణంగా దెబ్బతిన్న జిల్లాలలో అనంతపూర్ ప్రథమస్థానంలో వుంది. అనంతపూర్ జిల్లాకు కరువు కొత్తకాదు. టెంపరరీ రిలీఫ్ ఇస్తూ, ఏదో చేశామని అంటే పూర్తిగా కరువు నివారణకాదు. దీనికి శాశ్వత నివారణ పద్ధతిలో చర్యలు తీసుకొంటే తప్ప కోలుకోలేని దయనీయమయిన పరిస్థితిలో మా జిల్లా ఉంది. ఇంతేకాక అతివృష్టి, అనావృష్టివలన కూడా మా జిల్లా దెబ్బతిన్నది. అక్కడి ప్రజలు గ్రామాలు వదిలిపెట్టి వృద్ధులను పిల్లలను ఇంటివద్ద వదిలి చుట్టుప్రక్కల వున్న బెంగుళూరు, తిరుపతి, మద్రాసు జీవనోపాధికోసం వలస వెళ్ళే పరిస్థితి ఏర్పడింది. ఇంతకుమునుపు సోదరులు చెప్పినట్లు జిల్లాలో పరిస్థితి ఏవిధంగా ఉందంటే మూడున్నర రూపాయలు కిలోకు పెట్టి బియ్యం కూడా కొనలేని దయనీయమయిన పరిస్థితిలో వున్నారు. ఇది వినడానికి చాలా బాధగా వుంది. ఈ కరువుకు ఎక్కువగా జిల్లాలో నూటికి 85 మంది ఉన్న రైతాంగం, కూలీలు బలవుతున్నారు. ప్రభుత్వపరంగా కొన్ని రిలీఫ్స్ ఇచ్చిన అనంతపూర్ జిల్లాకు ప్రత్యేకంగా కొన్ని రిలీఫ్స్ ఇవ్వాలని కోరుతున్నాను. భూమి రిజిస్ట్రేషన్ విషయానికి వస్తే కొనాలన్నా, అమ్మాలన్నా కూడా వారికి అందుబాటులోలేని పరిస్థితి ఉంది. కాబట్టి దీని విషయంలో రాయితీ ఇవ్వాలి. పంటలు వేసుకోడానికి కావలసిన విత్తనాల సరఫరా విషయంలో నాసిరకం విత్తనాలు, ఎరువులు ఇవ్వడంవలన కరువులో వున్న రైతు ఇంకా దారుణంగా నష్టపోతున్నాడు.

కరంటుకు సంబంధించి అనంతపూర్ జిల్లాకు ఒక ప్రత్యేకమయిన పరిస్థితి ఉంది. లిఫ్ట్ ఇరిగేషన్‌లో మాజిల్లాకు ఒక ప్రత్యేకమయిన పరిస్థితి వుంది. ఎందుకంటే ఒకే మోటారుతో బావినుండి నీరుతోడి పంటకు అందించే పరిస్థితి లేదు. బావినుండి బావిమధ్యకు తేవడానికి ఒక మోటరును వాడితే, మధ్యనుండి భూమిమీదకు తేవడానికి మరొక మోటరు వాడవలసిన పద్ధతిలో లిఫ్ట్ ఇరిగేషన్‌కు కొత్తభాష్యం చెబుతున్నది మా అనంతపూర్ జిల్లా. ఇటువంటి పరిస్థితిలో ఎంతయినా ప్రభుత్వం ఆదుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మాది ఎగువప్రాంతం. పైన వర్షం ఒక్క చుక్కపడినా దిగువకు దొర్లుకొని పోతుంది తప్ప నిలబెట్టుకోలేని పరిస్థితి మాది. అటువంటి పరిస్థితి వస్తే అనంతపూర్ జిల్లా బాగుపడుతుంది. వర్షపునీటిని నిలబెట్టడానికి ముందు వున్న చెరువులు తెగిపోయాయి. 244 పంచాయతీరాజ్ చెరువులు, 11 ఇరిగేషన్ ట్యాంకులు దెబ్బతిన్నాయి. వీటిని తప్పనిసరిగా రిపేరు చేసినప్పుడు మాకు న్యాయం జరుగుతుంది. ఇదే కాకుండా ఎగువ ప్రాంతంలోని కదిరి నియోజకవర్గంలో మద్దిలేరు, పెదవల్లి ప్రాజెక్టు శాంక్షన్ చేసినప్పటికీ ఇవి త్వరగా పూర్తి అయితే రైతులు నిలదొక్కుకొనే పరిస్థితి ఉంటుంది. ప్రస్తుతం

జరుగుతున్న విషయం స్పీడప్ చేయాలి. శాశ్వత ప్రాతిపదికగా కంబదూరు చెరువు, కొండారెడ్డి చెరువు, పండమానేరు చెరువుల పనులు త్వరగా పూర్తిచేస్తే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. జిల్లాలో ముఖ్యంగా రూ. 10%, 20%, 30% వడ్డీకి తెచ్చుకొని రెండు మూడు రోజులకే రోజువారీ వడ్డీగా ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. అక్కడ వున్న ఫైనాన్స్ సంస్థలు ఇంత భారీ వాడ్డీకి ఇచ్చి పేదలను దోచుకొనే పరిస్థితి ఉంది. దీనిపై ఒక చట్టాన్ని తెచ్చి అక్కడి ప్రజలను ఆదుకోవలసిన పరిస్థితి వుంది. బ్యాంకులు ఋణాలు ఇవ్వలేని పరిస్థితిలో రెండు మూడు వందల అప్పుకు విపరీతమయిన వడ్డీవేసి పేదజనాన్ని దోచుకొంటున్నారు. దీనిపై తప్పనిసరిగా చట్టం తెచ్చి వారిని కాపాడాల్సిన పరిస్థితి ఉందని కోరుతున్నాను.

త్రాగునీటికి సంబంధించి జిల్లాలో దారుణమయిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం అడపతడప ఇచ్చేది ఎట్టి పరిస్థితిలోనూ చాలదు. మునిసిపాలిటీలద్వారా కరువు నివారణ పథకంలో భాగంగా డ్రింకింగ్ వాటర్ తరలించడానికి ట్యాంకర్ ఇవ్వడమేకాకుండా, గ్రామాలకు కూడా త్రాగునీటి విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించి నీళ్ళు సమకూర్చాలి. ఇక పంటలు ఎండిపోవడానికి మూలకారణం అగ్రికల్చర్ అధికారులు అందరూ అని చెప్పలేముగానీ నూటికి 80 శాతం సబ్సిడీ వ్యవసాయపరంగా ఇస్తున్నామని చెబుతున్నా ఫీల్డ్‌వర్క్‌కు వచ్చేప్పటికి శాఖాపరంగా శ్రద్ధలేదు. కాబట్టి ప్రభుత్వం వ్యవసాయ శాఖపరంగా కొన్ని చర్యలు తీసుకొని దీనిని మరింత సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, అనంతపూర్ జిల్లా కరువు కేవలం ఈ సంవత్సరానిదికాదు. ప్రతి సంవత్సరం కూడా కరువు వస్తూనే వుంది. అసెంబ్లీలో చర్చ వస్తూనే వుంది. ప్రతి సంవత్సరం కూడా అనంతపూర్ జిల్లాకు సంబంధించిన సభ్యులు చర్చిస్తూనే వున్నారు. మంత్రులు ఏదో సహాయ కార్యక్రమాలు చేబడుతున్నామని చెబుతున్నారు కానీ ఈ కరువు ప్రతి సంవత్సరం తీవ్రం అవుతోంది. తప్ప ప్రభుత్వం ఇచ్చే రిలీఫ్‌వలన ఏమాత్రం ప్రజలకు ఉపయోగకరంగా లేదనేమాట మీద్వారా ప్రభుత్వానికి చెబుతున్నాను. అనంతపూర్ జిల్లాలో 6 లక్షలమంది రైతు కూలీలు ఉంటే అందులో రెండు లక్షలమంది వలసపోయిన పరిస్థితి జిల్లా కలెక్టరుగారు మీ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది తప్ప ఏమాత్రమూ సహాయ కార్యక్రమాలు చేపట్టలేదనే విషయం మీద్వారా మనవిచేస్తున్నాను. ఈ కరువు విషయంగా మేము అనంతపూర్‌లో జరిగిన డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో ప్రభుత్వదృష్టికి తెచ్చి దీనిపై రిజల్యూషన్ పాస్ చేయాలని కోరాము. ప్రభుత్వానికి ఎంతమంది హెచ్చరికలు చేసినా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు ఏమాత్రం చేపట్టకపోవడంపట్ల చాలా విచారంగా ఉందని మనవిచేస్తున్నాను. అనంతపూర్ జిల్లాలో ఎప్పుడయినా చెవిటిమేఘమో, గుడ్డిమేఘమో వస్తే - ఈ సంవత్సరం జూన్, జూలై మాసాలలో ఒకరకంగా వర్షాలు పడినమాట వాస్తవమే. అయితే ఆగష్టు, సెప్టెంబరు మాసాలలో ఏ మాత్రమూ వర్షాలు రాలేదు కనుక ఈమారు గతంలో కంటే కూడా

మరింత అన్యాయంగా రైతు నష్టపోయిన పరిస్థితి ఉంది. దానికితోడు ప్రభుత్వ అలసత్వం, అధికారుల అలసత్వం రైతు ఈమారు ఎంతో నష్టపోయిన విషయం చెప్పవలసి వస్తున్నది. పురుగుల మందులు, సీడ్స్ నాసిరకం అయినాసరే సప్లయి చేస్తున్నారు. ఎన్నిసార్లు ఈ విషయం ప్రభుత్వదృష్టికి, అధికారుల దృష్టికి తెచ్చినా ప్రభుత్వం ఏమాత్రము చర్య తీసుకోని ఫలితంగా రైతులు నష్టపోయిన విషయం చెప్పవలసి వస్తున్నది.

12:10 మ. అట్లాగే కరెంటు విషయానికి వస్తే, కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో ఎవరికీ తెలిసే పరిస్థితి లేదు. ప్రభుత్వం 9 గంటలసేపు కరెంటు ఇస్తున్నామని చెబుతున్నది. కాని ఎవరికి ఇస్తున్నారో, ఎక్కడ ఇస్తున్నారో ఎవరికీ తెలియని పరిస్థితి వుంది. మేము ఇదివరకు కూడా చెప్పాము. ఇచ్చే కరెంటు 4 గంటలు కాని, 5 గంటలు కాని, ఎంతసేపైనా 'అన్-ఇంటరప్టెడ్'.గా పగటిపూట ఇచ్చినట్లయితే రైతులకు ఉపయోగకరంగా వుంటుంది. కాని ఆ రకంగా ఇవ్వడంలేదు.

మాకు ప్రధానమైన పంట వేరుశనగ పంట. అనంతపురం జిల్లాలో 'ప్యాడీ' వున్నా, పల్సెస్ వున్నా, చాలా తక్కువగా వుంటాయి. ఈ సంవత్సరం రమారమి 8 లక్షల ఎకరాలలో పంట వెయ్యాల్సివుంటే 6 లక్షల ఎకరాలలో కూడా సాగు కాని విషయం ప్రభుత్వ దృష్టికి కూడా వచ్చింది. ఈ వేసిన వేరుశనగ ఎకరానికి 10 మూటలు పండాల్సి వుండగా ఈ సంవత్సరం 2 మూటలు మాత్రమే పండాయి. అవి కూడా నాసిరకంగా పండాయి. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో సీడ్‌కు ఉపయోగపడే పరిస్థితిలేదు. అనంతపురం జిల్లాలో గ్రౌండ్ నట్ ప్రధానమైన పంట కాబట్టి, చిన్న రైతు, పెద్ద రైతు, సన్నకారు రైతు అని కాకుండా అందరికీ సబ్సిడీ క్రింద, ఫ్రీగా విత్తనాలు ఎరువులు ఇప్పించే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. మేము డి.డి.ఆర్.సి.లో గతంలో చెప్పాము.

పశువులను ప్రతి సంవత్సరమూ కసాయి వాళ్ళకు అప్పజెప్పే పరిస్థితి వున్నది. జత పశువులు 80, 85 వేల రూపాయలు వుంటే, వాటిని 5 లేక 6 వేల రూపాయలకు అమ్ముతున్నారు. మేత లేకపోవడంవలన ఆ విధంగా అమ్ముతున్నారు. కరువు వచ్చినపుడు క్యాటిల్ షెడ్స్ ఏర్పాటు చేయడం అనివాయితీగా వున్నది. దాని విషయం ఆలోచించమని చెబితే ఈనాటివరకూ ఎవరూ ఆలోచించలేదు. ఈ పరిస్థితులలో శాశ్వతమైన కరువు నివారణా పథకాలను తీసుకోవాలి తప్ప టెంపరరీగా పథకాలు చేపడితే దానివల్ల ఫలితముండదు.

అనంతపురం జిల్లాలో శాశ్వత కరువు నివారణ చర్యలు తీసుకోవాలంటే, హంద్రీ నీవా పథకం కాని, తుంగభద్రనుంచి ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కాని పారలల్ హైలెవెల్ కెనాల్‌కాని తీసుకోవాలి. ఈ విషయం మీద కర్నాటక ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందిస్తున్నారు. కాని దురదృష్టవశాత్తు ఈ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రిగారు ఏ మాత్రమూ ఈ విషయం గురించి ఆలోచించకుండా వున్నారు. ఈ ప్రభుత్వమూ, ఈ ముఖ్యమంత్రిగారూ ఎంత అవకాశవాదులనేది నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు.

రాజకీయంగా ... అవకాశవాది. రాజకీయంగా తీసుకోవలసిన నిర్ణయం తీసుకోవడంలేదు. ఈ ఫ్లడ్ ఫ్లో కెనాల్ పథకంవల్ల కృష్ణా, గుంటూరు వాళ్లకు అన్యాయం చేయమని అడగడంలేదు. 20 టి.ఎం.సి.ల నీరు వృథా పోతోంది, దానిని ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు తీసుకోవాలి, రైతులను ఆదుకోవాలి. ముఖ్యమంత్రిగారు కమ్యూనల్. ఆయన అక్కడ వుండే బి.జె.పి.తో చేతులు కలిపారు. రూ. 80.00 కోట్లు......

(అధికార పక్ష సభ్యులనుండి తీవ్ర అంతరాయం)

సర్, కొంచం సేపు మాట్లాడనివ్వండి. 2 నిమిషాలు టైమ్ ఇవ్వండి.....

ఛైర్మన్:- మీరు కావాలంటే రిలీఫ్ అడగండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అనంతపురం జిల్లాను రక్షించాలంటే రాజకీయంగా చిత్తశుద్ధి వుండాలి. కాంగ్రెస్ వాళ్లం మొదటినుండీ చెబుతూనే వున్నాము. హైలెవెల్ కెనాల్‌కాని, లేక ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కాని లేకపోతే అనంతపురం జిల్లాను కరువు నుండి రక్షించే అవకాశంలేదు; అని మేము చెబుతున్నాము. మేము అధికారంలో వున్నప్పుడు కూడా ప్రయత్నం చేశాము. అప్పుడు అక్కడ వున్న కర్నాటక ప్రభుత్వం స్పందించలేదు. ఇప్పుడు కర్నాటక ప్రభుత్వం స్పందించింది. ఆ స్పందనకు ప్రతిస్పందన ఇవ్వవలసిన ముఖ్యమంత్రిగారు ఇవ్వలేదని మా ఆవేదన తప్ప ఎవరో ఒకరిని క్రిటిసైజ్ చేయాలని మా ఉద్దేశ్యంకాదు. హంద్రీనీవా చిత్తూరు, అనంతపురం జిల్లాలకు ప్రాణప్రదమైనది.

బడ్జెట్‌లో రూ. 85.00 కోట్లు అలాట్ చేయడం జరిగింది. ప్రతి సంవత్సరమూ ఎలాట్ చేస్తున్నారు. కాని ఈనాటికీ ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. మిగతా మిత్రులు కూడా చెబుతున్నారు. ప్రభుత్వమేమో సర్వే చేయడానికి ఆర్డర్ చేసింది. సర్వే చేసిన తరువాత పిల్లర్స్ కట్టినవారికి చెక్కులు ఇచ్చారు. అవి కూడా ఆనర్ కాలేదు. దాని గురించి ఆలోచించండి మిత్రమా. అంతేకాని ముఖ్యమంత్రిగారికి వంత పాడాలని అనుకోకండి. మిమ్మల్ని ఎం.ఎల్.ఎ.లను చేసిన అనంతపురం జిల్లా ప్రజలకు న్యాయం చేయండి. తాత్కాలికమైన సహాయంవల్ల లాభంలేదు. ఒక రోజుకో, 2 రోజులకో తాత్కాలికంగా సహాయం చేసినందువల్ల లాభంలేదు. శాశ్వతంగా కరువు నివారణ చేయడానికి ఈ రెండు పథకాలనూ ప్రభుత్వం ఈ సంవత్సరమైనా చిత్తశుద్ధితో అమలు చేయాలి. కేవలం బడ్జెట్‌లో అంకెలు చూపించి గుండు సున్నాన చూపించే పద్ధతి మానుకోవాలని నేను మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, ఇంతక్రు ముందు మా జిల్లాకు చెందిన సోదర శాసనసభ్యులు చాలా విషయాలు చెప్పడం జరిగింది. మంత్రిగారు ఇచ్చిన నోట్‌లో కూడా

స్పష్టంగా పేర్కొన్నారు. ముఖ్యంగా జూలై నెలలో 82 శాతం తక్కువ వర్షాలు పడడంవల్ల చాలావరకు విత్తనాలు కూడా వేయలేదు; దాదాపు రెండున్నర లక్షల ఎకరాలలో వేరుశనగ విత్తనాలు వేయలేదని మంత్రిగారు స్టేట్‌మెంట్‌లోనే పేర్కొన్నారు.

మంత్రిగారికి మీద్వారా మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం ఏమనుకుంటోందంటే, ఎవరైనా మా మండలంలో కరువు వచ్చిందంటే కరువు మండలంగా డిక్లేర్ చేసెయ్యడమే తప్ప, డిక్లేర్ చేసిన తరువాత అక్కడ ఏమి జరుగుతోంది, మనం ఏమి చేస్తున్నాము అనేది లేదు. నేను ఒక విషయం బాధాకరంగా చెబుతున్నాను. ఇంతకు ముందున్న కాంగ్రెస్ ప్రభుత్వానికీ ఈ ప్రభుత్వానికీ తేడా ఏమిటంటే కరువు ప్రాంతంగా డిక్లేర్ చేయమని వారితో ఫైట్ చేయవలసి వచ్చేది. కాని ఈ ప్రభుత్వం ఉదారంగా ప్రకటించేస్తోంది. 800 మండలాలను రాష్ట్ర వ్యాప్తంగా కరువు మండలాలుగా ప్రకటించిందే తప్ప ఏ మాత్రమూ ప్రజలను సక్రమంగా ఆదుకోవడంలేదు.

వందలకోట్ల రూపాయల పంట నష్టం సంభవించినపుడు వారందరినీ ఆదుకోవడం కష్టమే అయినప్పటికీ ఈ ప్రభుత్వం కనీసం ప్రయత్నం చేస్తోంది, మమ్మల్ని ఆదుకోవడానికి ముందుకు వస్తోందన్న భావన ప్రజలలో కలుగజేయవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది. అనంతపురం జిల్లాలో 18 లక్షల ఎకరాలలో వేరుశనగ పంట పండించేవారు. అదంతా నాశనం అయింది. వారి పంట దిగుబడి చూస్తే ఎకరానికి 5, 6 బస్తాలు కూడా రాలేదు. ప్రతి పంటవేసిన రైతులు కూడా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

ఏ జిల్లాలోనూ లేనట్లుగా వందల, వేల సంఖ్యలో కాకుండా లక్షల సంఖ్యకు చేరేటట్లు హైదరాబాదుకు, కర్నాటకకు వారు వలస పోతున్నారు. వ్యవసాయ కార్మికులు భవన నిర్మాణ పనులలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఇంతమంది వలసలు పోతున్న ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వందగ్గర డబ్బు లేదు కాబట్టి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఇ.ఎ.ఎస్. ఫండ్స్ అయినా ఎక్కువ తీసుకొచ్చి వారిని ఆదుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైన వుంది. ఈ రోజు 20 ఎకరాలు, 30 ఎకరాలు వున్న రైతులు కూడా తమ పశువులను మేపుకోలేని పరిస్థితిలో వున్నారు. ఇండ్లలో వున్న వారు కూడా సరియైన తిండి తినలేని పరిస్థితిలో వున్నారంటే చాలా ఆశ్చర్యం కలుగుతుంది.

మీద్వారా ఈ ప్రభుత్వానికి మనవి చేసేదేమంటే, ఈ గవర్నమెంటు కరువు మండలాలుగా ప్రకటించిన తరువాత, గత శాసనసభ సమావేశాలలో వృద్ధాప్య పెన్షన్లను కరువు ప్రకటించడం జరిగింది. ఆ సందర్భంగా అనంతపురం జిల్లాలో 22,000 వృద్ధాప్య పెన్షన్లను కరువు పెన్షన్లను ఇస్తామని ప్రకటించారు. అది కూడా 'మే' నెల వరకూ మాత్రమే ఇస్తారు. మే నెలలో వర్షంవస్తే రావచ్చు కానీ పంటలు పండవు, కరువు తీరదు.

అందుచేత ఈ ప్రకటించిన కరువు పెన్షన్లను 1998 జనవరి వరకూ వారికి పొడిగించాలని కోరుతున్నాను.

అదే విధంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా, ప్రత్యేకించి రాయలసీమ జిల్లాలలో అనేక చెరువులు గండ్లు పడి, అవి ఇప్పటికీ పూడ్చలేదు; ఆ పనులు చేపట్టలేదు. పెద్ద ఎత్తున కరువు నివారణ పనులు చేపట్టేటపుడు బండి, ఎద్దులు వున్న రైతు కూడా బ్రతకడానికి అవసరమైన పనులను చేపట్టాలి. అటువంటి పనులను చేపట్టాలంటే రోడ్లు, చెరువులు, మట్టికట్టలు, గుంటలు ఏవైతే బ్రీచ్ అయ్యాయో, అవన్నీ పునర్నిర్మాణం చేస్తే రైతులను
12.20 మ. ఆదుకోవచ్చు వ్యవసాయ కూలీలకు పనులు కల్పించడానికి వీలులేకుండా ఉంది కరెంటుకి సంబంధించి చూసినట్లయితే, క్రొత్తగా కనెక్షన్స్ ఇచ్చినచోటపోల్స్ ఇవ్వడం లేదు. క్రొత్తగా ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వడం లేదు. వారికి కండక్టర్స్, పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వడానికిగాను మరుకుగా చర్యలు చేపట్టాలి. ఈనాడు రైతాంగానికి వేరుశనగ విత్తనాలు లేవు. దాదాపు రెండు లక్షల క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు ఇస్తేనేగాని రైతులు వేరుశనగ పంట వేసుకునే పరిస్థితిలేదు. రూ. 2/- లేదా రూ. 2.50 ల సబ్సిడీ కాకుండా 75 శాతం సబ్సిడీ కావాలి. దానికోసం రూ. 28 కోట్లు కావాలి. జిల్లా కలెక్టర్ అందించిన నివేదికను ఈ విషయంలో అమలుపరచకపోతే వచ్చే సంవత్సరం వర్షం వచ్చినా రైతులు పంట వేసుకునే పరిస్థితిలేదు.

ఇంతకుముందు గౌరవసభ్యులు దివాకరరెడ్డిగారు మాట్లాడారు. శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. హంద్రీనీవా పథకాలు చేపట్టాలి. ముఖ్యమంత్రిగారు గత పార్లమెంట్ ఎన్నికల ముందు 1996కి పూర్వం ఉరవకొండలో జరిగిన లక్షమంది బహిరంగసభలో శంఖుస్థాపన చేశారు. బడ్జెట్‌లో కేటాయిస్తున్నామని తూ. తూ మంత్రం వేశారు. ఇప్పటికీ చేపట్టలేదు. రూ. 100 కోట్లు ఇప్పటికయినా కేటాయించి మొత్తం పనులు చేస్తే 39 మండలాల్లో కరువు పనులు చేపట్టడానికి అవకాశం ఏర్పడుతుంది. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ ఎన్.టి. రామారావుగారు ఏదయితే ప్రకటించారో అది చేస్తే హంద్రీనీవా పథకాన్ని పెద్ద ఎత్తున ప్రారంభించినట్లు అవుతుంది. ఇతర ప్రాంతాలతోపోలిస్తే, అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలకు న్యాయం జరగదు. మొత్తం రాష్ట్రం అంతటా 800 మండలాలు అంటే కాదు. ఇంకో 50 మండలాలు కరువు మండలాలుగా ప్రకటిస్తారా? మా అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలకు న్యాయం జరగాలంటే వెంటనే ఆలోచించాలి. ఇక్కడ మూడు సంవత్సరాలు వరుసగా కరువు విలయ తాండవం చేస్తోంది. ఆ ప్రాంతాలను ఆదుకోవాలి. ఈనాడు జిల్లా పరిషత్తు ఛైర్మన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు అంతా రెవెన్యూ శాఖామంత్రి, ముఖ్యమంత్రిగార్లను కలవడానికి వచ్చారు. వారంతా ఆందోళన చెందుతున్నారు.

7 మున్సిపాలిటీలు ఉండి, రూ. 310 లక్షల డ్రింకింగ్‌వాటర్‌కి కావాలంటే, రూ. 75 లక్షలు మాత్రమే ఇస్తున్నారు. ఈ విధంగా, త్రాగడానికి నీరు ఇవ్వడంలో విఫలత చెందితే, రేపు మేము ప్రజాప్రతినిధులుగా ఎలా అక్కడికి వెళ్ళాలి. ఈనాడు డ్రింకింగ్ వాటర్, అగ్రికల్చర్, యానిమల్ హజ్బెండ్రీ, పంచాయితీరాజ్‌కిగాను మొత్తం రూ. 122 కోట్లు ఇస్తేనేగాని అక్కడ కొన్ని పనులు జరగవు. ప్రతీదానికి అప్పులు ఇచ్చేవారు ఉన్నారు. ప్రపంచబ్యాంక్, నాబార్డ్ ఉన్నాయి. అన్నీ చెబుతూ ఉన్నారు. కూలి పని చేసేవారి పేర్లు నమోదు చేస్తే చాలు, ఎమ్.డి.వో. ఆఫీస్ పని కల్పిస్తామని అంటున్నారు. 20 లక్షల మంది దిక్కుతోచక వలసపోయే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం అందరికి సహాయం చేయకపోయినా ఫరవాలేదు; కనీసం ప్రభుత్వం ఆదుకోవడానికి ప్రయత్నిస్తోందనే భావన వారికి కావాలి. ఎవరు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఇది అవసరం. లేకపోతే ప్రజలు క్షమించరు.

ఈనాడు ఎం.ఎల్.ఏ. కమ్యూనిస్టు అయినా, తెలుగుదేశం అయినా ఎవరయినా కూడా గ్రామాలలోనికి పోలేని పరిస్థితి ఉంది. ఈనాడు మాజిల్లా పరిషత్తు ఛైర్మన్ ఆధ్వర్యంలో మా జిల్లావారంతా ఇక్కడకు వచ్చారు. పంచాయితీరాజ్, మైనర్ ఇరిగేషన్, రెవెన్యూ అన్ని శాఖలకు సంబంధించిన అర్జీని పంపుతున్నాను. దీనిని ఆధారంగా తీసుకొని మమ్ములను ఆదుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(అర్జీని ఛైర్మన్‌గారికి పంపడం జరిగింది.)

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, అనంతపురం జిల్లాలో ఏర్పడిన అనావృష్టి పరిస్థితుల విషయం గురించి మా పార్టీ తరఫున స్వయంగా ఒక డెలిగేషన్ అక్కడకు వెళ్ళి పరిస్థితిని స్వయంగా పరిశీలించి రావడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాను పర్యటించాము. అక్కడ చాలా దుర్భర పరిస్థితులు నెలకొని ఉన్నాయి. సగటు వర్షపాతంకన్నా తక్కువ వర్షం వచ్చింది. అసలు పంటలు వేయకపోయినా ఫరవాలేదు. వేసిన పంటలు పెట్టిన పెట్టుబడులు అంటే మొలకెత్తే మొలకలు వచ్చిన తరువాత అవన్నీ మాడిపోయాయి. లక్షలాది ఎకరాలలో రైతులుపెట్టిన పెట్టుబడి అంతా పోయి, ఎక్కడ చూసినా పరిస్థితి అప్పులమయం అయ్యింది. దీనికి ముఖ్య కారణం మంచినీటి కొరత, పశుగ్రాసం కొరత. ఇది కేవలం ఆ జిల్లాలోని పరిస్థితేకాదు. ఇతర జిల్లాలలో కూడా ఉండవచ్చు. అత్యల్ప వర్షపాతం ఉన్న ఈ జిల్లాలో తక్షణ సహాయక చర్యల ఆవశ్యకత ఎంతయినా ఉంది.

ఈ నోట్‌లో ప్రభుత్వం వైపు నుండి రూ. 75.00 లక్షలు మాత్రమే ఇచ్చారు. ఇతర చర్యలు ఉన్నాయి. అనంతపురం జిల్లాలో ఈనాడు ఉన్న దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రణాళిక ప్రభుత్వంనుండి రూపొందించలేదు. త్రాగునీటి కొరత, పశు గ్రాసం కొరత వీటన్నింటితోబాటు రైతులు పనులు కోల్పోయారు. అప్పుల పాలయినారు. ప్రత్యే రైతుల ఆత్మహత్యలు రాష్ట్రంలో చూస్తున్నాము. వేరుశనగ ఎక్కువగా పండే

ప్రాంతం రాయలసీమ ప్రాంతం. అక్కడ రైతులను ఆదుకోవడానికి యాక్షన్ ప్లాన్ ప్రభుత్వం నుండి రాకపోతే రెండవ రకమయిన ఆత్మహత్యలను చూస్తే పరిస్థితి రాయలసీమ ప్రాంతంలో నెలకొని ఉంది. లక్షలాది ఎకరాల వేరుశనగ రైతులు అప్పులపాయినారు. ప్రభుత్వంవైపు నుండి బ్యాంకుల్లో లోన్స్ రీ-షెడ్యూల్ చేస్తామని అన్నారు. అదికాకుండా తక్షణం రైతులను ఏ విధంగా ఆదుకుంటారో అనేది ప్రభుత్వం నుండి రావాలి. వేరుశనగ విత్తనాలు దొరకడంలేదు. రేపు వర్షాలు వస్తే అందుకు సంబంధించి సిద్ధం కావడానికి కూడా రైతులు తట్టుకోలేని పరిస్థితి నెలకొని ఉంది. బయట అప్పులు దొరకవు. బ్యాంకులు ముందుకు రావు. కాబట్టి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణం ముందుకు రావాలి.

ఇక మూడవ విషయం వ్యవసాయ కూలీలు. ఈ కరువు ప్రాంతాల నుండి చాలా పెద్ద సంఖ్యలో ఇప్పటికే వలస ప్రారంభమయ్యింది. చాలా మంది రైతులు బొంబాయి, కర్నాటక అంటే ఏ రైలు దొరికితే అందులో వెళ్ళిపోయే పరిస్థితి ఉంది. ఈ విషయం మేము పరిశీలించాము. తీవ్ర దుర్భిక్ష పరిస్థితి నెలకొని ఉంది. అక్కడ తక్షణ ఉపాధి కల్పించడం అత్యవసరం. ఉపాధి లేనట్లయితే ప్రజలు వలసపోయే ప్రమాదం ఉంది. బయట ఉపాధి దొరికే పరిస్థితిలేదు. ఒక స్పెషల్ యాక్షన్‌ప్లాన్ తయారుచేస్తే బాగుంటుంది. ఇ.ఎ.ఎస్. ఇతరత్రా నిధులు జన్మభూమి పేరుతోకాదు. వ్యవసాయ ఫించను పథకం కూడా ఉంది. అది తగినంత మందికి వర్తింపచేయమనండి. ఇప్పుడున్నది సరిపోదు. కరువు ప్రాంతాలకు నిధులు కావాలి. పనులు కల్పించాలి. చెరువులు, గుంటలు త్రవ్వాలి. మంచినీటికి ఇచ్చిన నిధులు సరిపోవు. రూ. 8 కోట్లు కావాలంటే రూ. 75.00 లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడం న్యాయంకాదు. మంచినీటికి నిధులు కల్పించాలి. యాక్షన్‌ప్లాన్ తయారుచేయాలి. గ్రామీణ ప్రజానీకాన్ని వలసపోయే విధానం నుండి తప్పించాలి. కరువు పీడిత ప్రాంతాలను ఆదుకోవాలి.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ):- అధ్యక్షా, ఈ రోజు 304కి సమాధానంగా ప్రభుత్వం ఇచ్చిన నోట్‌ని పరిశీలిస్తే, డిపార్ట్‌మెంట్ వరకే ఖర్చులను చూపించారుకానీ, అసలు జిల్లాలో ఉన్న వాస్తవ పరిస్థితులు లేవు. ఈనాడు రైతు కూలీలుగా ఉన్నవారు ఎంత మంది ఉన్నారు, వారిలో వలసపోతున్న వారు వలస పోయినవారు ఎంతమంది అన్నది వివరించ లేదు. చిన్న, సన్నకారు రైతులమీద ఈ కరువు ప్రభావం ఎంత చెప్పలేదు? కేవలం అంకెలకు పరిమితమయ్యింది. వర్షపాతం అంకెలతో చూపించారు. త్రాగునీటిమీద ఖర్చులు, వ్యవసాయరంగంమీద ఖర్చులు చూపించారు కాని ఇదంతా అంకెలతో కాకుండా మానవతా దృక్పథంతో చూడాలి.

దేశంలో అత్యంత కరువు పీడిత ప్రాంతం అనంతపురం జిల్లా. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన చర్యలతో సమానంగా ఈ జిల్లాను చెబుతున్నారుకాని ప్రత్యేక పరిస్థితులదృష్ట్యా

అదనపు సహాయాన్ని అందించినట్లు నివేదికలోలేదు. అది దృష్టిలో పెట్టుకొని, కలెక్టర్‌గారు ఒక నివేదికను పంపించినట్లు తెలుస్తోంది. కాని ఆ నివేదికను ఇక్కడ మెన్షన్ చేయలేదు. ఆ పరిస్థితి ఉంటే ఎలా? కలెక్టర్ అంటే ప్రభుత్వ యంత్రాంగం నుండి వచ్చింది. జిల్లా ప్రజాప్రతినిధులందరూ పార్టీలకు అతీతంగా అంటే కాంగ్రెస్, కమ్యూనిష్టు, తెలుగుదేశం అన్న బేధాభిప్రాయాలు లేకుండా జిల్లా వివిధ ఫోరమ్‌లలో కూర్చొని జిల్లా కలెక్టరుమీద వత్తిడి తీసుకువచ్చి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపించండనే అప్పుడే ప్రభుత్వం సహాయం చేసే అవకాశం ఉంటుందని చెబితేనే నివేదికను పంపించడం జరిగింది. కానీ దాని

12.30 మ. గురించి ప్రస్తావించలేదు. ఈ రోజు ఈ సాంప్రదాయాన్నే ఆధారంగా చేసుకొని మాట్లాడకుండా ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను వినాల్సిన అవసరం ఉంది. ముఖ్యమైన అంశాలను మీ దృష్టికి తెస్తున్నాను. నల్లమడ, కదిరి, రాయదుర్గం తదితర గ్రామాలనుండి వేలాది మంది కార్మికులు రోజు కూలీ కార్మికులు గ్రామాలను వదిలి తరలివెళ్లి పోతున్నారు. ఆయా గ్రామాలలో 50 శాతం ఇళ్ళకు తాళాలు ఉన్న పరిస్థితి ఉంది. వీరు బొంబాయి, కర్నాటక రాష్ట్రాలకు వెళుతున్నారు. అంతేకాక జిల్లాలో చిల్లర నేరాలు, దొంగతనాలు అధికంగా జరుగుతున్నాయి. మనుషులు నీతి కోల్పోయి ఇటువంటి పనులకు ఒడిగడుతున్నారు. ఇటువంటి దుర్భరమైన పరిస్థితులు మా జిల్లాలో ఉన్నాయి. వీటి విషయమై కూడా ప్రభుత్వం ఆలోచించాలి. ప్రపంచములోనే వేరుశెనగ అధికంగా పండే ప్రాంతం అనంతపూర్ జిల్లా. 15 లక్షల ఎకరాలలో వేరుశెనగ వేసినట్లు ప్రభుత్వ లెక్కల్లో ఉన్నా, మూట కూడా చేతికి రాని పరిస్థితులు ఉన్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా వస్తున్న అనావృష్టివల్ల అంతో ఇంతో ఋణభారము రైతుపై పడుతూనే ఉంది. రైతు వెన్నెముక విరుగుతోంది. తెలంగాణా రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారే కానీ రాయలసీమలో అటువంటి పరిస్థితులు లేవు కాబట్టి అక్కడ పరిస్థితి అంత భయంకరంగా లేదని ప్రభుత్వం భావించడం మంచిదికాదు. వందలాది సంవత్సరాలుగా కరువుని అనంతపూర్‌లో నిత్యజీవితంలో భాగంగా చేసుకొని ప్రజలు జీవిస్తున్నారు. మనసులో విషాదం దిగమింగుకొని బ్రతుకు సాగిస్తున్న రైతులు రాయలసీమ, అనంతపూర్‌వారిని తెలియజేస్తున్నాను. కరువు మా ఖర్మం అనుకొని ముందుకు వెళుతున్నాము. దీనిని అర్థం చేసుకొని ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాల్సి ఉందని తెలియజేస్తున్నాను. జిల్లాలోని మార్కెట్ యార్డులో పశువుల విక్రయాలు జరుగుతున్నాయి. కరువు దారుణంగా ఉన్నందునే రైతులు వాటిని విక్రయిస్తున్నారు. రైతుకే తినడానికి తిండిలేకపోతే ఇక పశువులకు పెట్టడం ఎలా జరుగుతుంది. ఇటువంటి దయనీయ పరిస్థితులు అనంతపురం జిల్లాలో ఉన్నాయి. పంటలకు తెగుళ్ళు వచ్చినప్పుడు వ్యవసాయ శాఖ. నేను ప్రత్యేకంగా వి అధికారిని అనడంలేదు. వ్యవసాయ శాఖ అధికార్లకు ఉన్న అవగాహనా లోపమువల్ల రైతాంగంని అప్రమత్తం చేయకపోవడంవల్ల పంటలు తీవ్రంగా నష్టపోవడం జరుగుతోంది. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులకు ప్రత్యేక శిక్షణను ఇచ్చి, రిఫ్రెషర్ కోర్సు కండక్టు చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

ఛైర్మన్:- ముగించండి.

చిన్నకారు రైతులు ఉపాధి కోల్పోతున్నారు. వ్యవసాయ రంగంలో ముఖ్యంగా ప్రత్తి రైతులకు నష్టపరిహారము అందజేసిన మాదిరిగా అనంతపూర్ జిల్లాలో కూడా రైతులకు ఇవ్వాలి. అనంతపూర్ జిల్లాలో విత్తనాలకు, క్రిమిసంహారక మందులకు సబ్సిడీ ఇస్తున్నామని అన్నారు. అది రైతులకు ఉపయోగపడడంలేదు. పామేడి మండలంలో ప్రత్తి పంట వేసి నష్టపోయారు. ఇతర ప్రాంతాలలో నష్టపరిహారం చెల్లించినట్లుగా వీరికి చెల్లించాలని కోరుతున్నాను. చీని చెట్లకు తెగుళ్ళు వచ్చాయి. ప్రత్యేక శ్రద్ధ కనిపించి వారు 5 నుండి 7 సంవత్సరాలు ఖర్చుచేసి నష్టపోయిన పరిస్థితి అక్కడ ఉంది. ఈ రైతాంగాన్ని కాపాడడానికి దేశ వ్యాప్తముగా ఉన్న ఎక్స్‌పర్ట్సుని పిలిపించి నూతన పద్ధతులను నేర్పించి ఆదుకోవాల్సిన అవసరం ఉందని నతెలియజేస్తున్నాను. వేరుశెనగకు సబ్సిడీ ఇవ్వాలని కూడా కోరుతున్నాను.

ఛైర్మన్:— కానీయండి.

శ్రీ పి. కేశవ్:— అనంతపూర్ జిల్లాలో త్రాగు నీటి సమస్య ఉంది. ఇంతవరకు త్రాగునీటి పథకాలపై ఖర్చు వేసింది కేవలం కోటి 92 లక్షల రూపాయలు మాత్రమే అని గుర్తు చేస్తున్నాను. అడుగుస్థాయిలో అనంతపూర్ జిల్లా ఉంది. మీరు ఆలోచించండి. ఇక్కడ త్రాగు నీరు లేదు. అయినా మీరు అన్ని జిల్లాలకు ఇచ్చినట్లుగా 50 లక్షల రూపాయలేకాకుండా ఇంకా అదనంగా కేటాయించాల్సిన అవసరం ఉంది. 250 మందికి ఒక బోర్‌వెల్ అన్న నిబంధనను అడ్డము పెట్టుకొని అదనంగా మంజూరు చేయలేమని అంటున్నారు. ఇక్కడ పరిస్థితి చూస్తే 250 మందికి ఒక బోర్‌వెల్ ఉపయోగించుకొందామని అనుకొన్నా అరగంట తరువాత నీరుపైకి రావడంలేదు. పరిస్థితిని అర్థము చేసుకొని నిబంధనలను సరళీకృతం చేసి అవసరమైనన్ని హ్యాండ్ బోర్స్‌ని డ్రిల్ చేయాలని కోరుతున్నాను. ఎండాకాలంలో అదనంగా మంజూరు చేసిన హ్యాండ్ బోర్స్ ఎన్నో కూడా తెలియజేయాలని కోరుతున్నాను. భగవాన్ సత్యసాయి బాబా, రాష్ట్ర ప్రభుత్వంకి ఇచ్చిన డబ్బులద్వారా మంచినీటి పథకాలు ఆపారు. విద్యుత్‌కనెక్షన్స్ లేకుండా ప్రాజెక్టులు ఇంకా నోచుకోలేదు. ఇవన్నీ ఉన్నాయని తెలియజేస్తున్నాను. సత్యసాయివారి తరఫున, ప్రభుత్వ డిపార్ట్‌మెంట్స్ తరఫున కో—ఆర్డినేషన్ లేకపోవడంవల్ల ఇప్పటివరకు మంచినీరు అందించలేని పరిస్థితులు ఉన్నాయి. అదే విధంగా సత్యసాయి స్కీమ్ అయిన తరువాత ప్రభుత్వం పంచాయితీకి నిధులు కేటాయించింది అవి రాకపోవడంవల్ల ఈ పథకాన్ని ఇంకా ప్రారంభించలేకపోతున్నారు. వీటి విషయమై ప్రభుత్వం ఏ చర్య తీసుకొంటుంది? చిన్న చిన్న పంచాయితీలలో లో ఓల్టేజీ మూలంగా మోటార్లు కాలిపోతున్నాయి. డిపార్ట్‌మెంట్‌వారు పంచాయితీ వారే భరించాలని అంటున్నారు. పంచాయితీలు హౌస్‌ట్యాక్స్ కూడా వసూలు చేయలేకపోతున్నాయి. ప్రభుత్వమే పంచాయితీలకు ముఖ్యంగా మంచి నీటి పథకాలకు, కాలిపోయిన మోటర్స్ రిపేర్స్‌కి తదితరాలకు నిధులు కేటాయించాలని తెలియజేస్తున్నాను.

ఛైర్మన్:— కానీయండి. ఇంకో 304 పై చర్చించాల్సి ఉంది.

శ్రీ పి. కేశవ్:- ఈ నోట్‌లో ఒక్కదానికి కూడా సమాధానంలేదు. త్రాగునీటి గురించి చిన్న చిన్న గ్రామ పంచాయితీలకు, కాలిపోయిన మోటార్స్‌కి ఋణాలు ఇచ్చి ఆదుకోవాలి. ఇరిగేషన్‌కి ప్రత్యేకంగా వ్యవసాయ కూలీలకు 12 కోట్ల రూపాయలు కేటాయించారు. దీంట్లో అధిక భాగం జీతభత్యాలకే ఎక్కువగా ఖర్చౌతోంది. రాయలకాలంలో నిర్మించిన చెరువుల నిర్వహణను మనం చేయలేకపోతున్నాము. 26 చెరువులు దెబ్బతిన్నాయి. 63 చెరువుల గోడలు బలహీనంగా ఉన్నాయి. అనంతపూర్ జిల్లా వర్షాధారంపై ఆధారపడిన జిల్లా కాబట్టి ప్రతి చెరువుని రక్షించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. మైనర్ ఇరిగేషన్‌కి నిధులు మంజూరు చేయాలి. కనీసం తెగిపోయిన చెరువులను, పాక్షికంగా దెబ్బతిన్న చెరువులను, రిపేర్ చేయాలని కోరుతున్నాను. అనంతపూర్ జిల్లాలో లో ఓల్టేజీ ఎక్కువగా ఉంది. ఇక్కడ మోటార్స్ కాలిపోతున్నాయి. విద్యుత్ బిల్లు చెల్లింపు ఆలస్యం జరిగితే అపరాధరుసుము అధికంగా వేస్తున్నారు. ఇది లేకుండా చూడాలి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, మీది ధర్మపరిపాలనా?

శ్రీ పి. కేశవ్:- అయ్యా దివాకరరెడ్డిగారు మీ విషయానికి వస్తా. మీ చిట్టా కూడా ఉంది.

(అంతరాయం)

ప్రభుత్వం ఉదారంగా లక్షలాది మందికి కరువు పెన్షన్స్ మంజూరు చేశారు. గతంలో ఏ ప్రభుత్వము అలా చర్యలు చేపట్టలేదు. ఇంకా కొంతకాలం కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కరువు బాధితులను కాపాడాల్సిన అవసరం ఉంది. ఇంకా ఎక్కువ కాలం
12-40 పొడిగించాలని కోరుతున్నాను. అనంతపురం జిల్లాకు కొంత అదనంగా కేటాయించ
మ. వలసిందిగా కోరుతున్నాను. అలాగే ఋణాల విషయంలో ఋణాల చెల్లింపును వాయిదా వేశారు. అలాగే వడ్డీగురించి అనంతపురం జిల్లా రైతులకు రిలీఫ్ యిప్పించాలని కోరుతున్నాను.

ఇక పశుగ్రాసం విషయంలో ఆ కేంద్రాలను ఏర్పాటు చేయాలని పంటల భీమా పథకం మహబూబ్‌నగర్ జిల్లాకు యివ్వాలని కేంద్ర ప్రభుత్వం తీర్మానం చేసింది. ఈ కొత్త ప్రభుత్వం అనంతపురం జిల్లాకు కూడా పంటల భీమా పథకం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. విత్తనాలను కూడా సబ్సిడీ క్రింద ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డిగారు కరువు గురించి చాలా చక్కగా మాట్లాడారు. వారు కనీసం అధికారంలో లేనప్పుడైనా వాస్తవాలను చెపుతారనుకున్నాను. కాని వారు కరువును రాజకీయం చేయాలని చూశారు. వారు టి.డి.పి. అధికారంలో వున్నప్పుడు రాయలసీమ పోరాట సమితి పేరిట మంచి నీటికోసం పోరాటం జరిపారు. మరి తమరు అధికారంలోకి

వచ్చినప్పుడు మంచినీటిని ఆ అయిదేళ్ళలో ఎంతమేరకు ఇచ్చారో చెప్పమనండి? ఈ టి.డి.పి. ప్రభుత్వం వచ్చినతరువాతే, తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికలప్పై మంచి నీటి నిమిత్తం ప్రాజెక్టులను ఏర్పాటు చేసిందని నేను గట్టిగా చెప్పగలను.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి:- మీరు వెన్నుపోటు పొడిచారు. వెన్నుపోటు ముఖ్యమంత్రిగారు, అనంతపురం జిల్లాకు కూడా వెన్నుపోటు పొడిచారు.

(అంతరాయం)

శ్రీ పి.కేశవ్:- అధ్యక్షా, నేను కంక్లూడ్ చేస్తున్నాను. అనంతపురం జిల్లాకు శాశ్వత ప్రాతిపదికన మంచినీటి నిమిత్తం పెద్దపెద్ద ప్రాజెక్టులను టి.డి.పి. ప్రభుత్వమే యిచ్చింది. ప్రజల పక్షాన వున్న పార్టీ మాది. ఫ్లడ్ ఫ్లోకెనాల్, లెఫ్ట్ కె.సి. కెనాల్, తదితర ప్రాజెక్టులకోసం ఎవరు ఎంతెంత ఖర్చు పెట్టారో అందరికీ తెలుసు. అధికార వ్యామోహంతో ఆనాడు అనంతపురానికి ...... ప్రజలకు వాస్తవాలు తెలుసు. వారికి మాట్లాడే నైతిక హక్కు లేదు. ప్రజల పక్షాన వున్న పార్టీ మాది.

శ్రీ టి.డి. నాగరాజారెడ్డి (నల్లమడ):- అధ్యక్షా, ఇంతవరకూ అనంతపురం జిల్లాలోని కరువును గూర్చి పలువురు సభ్యులు తమ దృష్టికి తెచ్చారు. మా అనంతపురం జిల్లాలో ముఖ్యంగా వేరుశనగ పంట ఎక్కువగా పండుతుంది. పంట బాగా వుంటే ఎకరానికి 15, 20 మూటలు వేరుశనగ పండుతుంది. ఈ సంవత్సరం కేవలం ఒకమూట మాత్రమే పండింది. ఆ విషయం అందరు సభ్యులూ చెప్పారు. విత్తనాలు కూడా లేని పరిస్థితి ఏర్పడింది. విత్తనాలను సకాలంలో ప్రభుత్వం సబ్సిడీ రేట్లకు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఆ సబ్సిడీ అన్నది కంటి తుడుపు చర్యగా కాకుండా సకాలంలో 50 శాతం వుండేలా యివ్వవలసిందిగా కోరుతున్నాను. విత్తనాలు జూన్, జూలై మాసాలలో వేయవలసి వుంటుంది. కానీ ప్రభుత్వం ఆగస్టు, సెప్టెంబర్‌లలో యిస్తున్నది. అలా కాకుండా సకాలంలో యిస్తే బాగుంటుంది. విత్తనాలు సకాలంలో రాకపోవడం మూలంగా రైతులు తిరిగి వాటిని మార్కెట్టుకు తరలిస్తున్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. రైతులను సకాలంలో ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. కరువు పరిస్థితులను సమీక్షించి చేయవలసిందిగా కోరుతున్నాను. వర్షాభావంవల్ల జంతువులు అనేక వ్యాధులకు గురి అవుతున్నాయి. వాటి సంరక్షణ కేంద్రాలలో అవసరమైన మందులు లేవు. పశువులకు గడ్డి నిమిత్తం విత్తనాలను యిస్తున్నాం అంటున్నారు. అవి ఎక్కడ యిస్తున్నారు? వాటిని ఎవరు ఎక్కడ పండిస్తున్నారు? మాకు ఈ విషయాలు తెలియడం లేదు. వ్యర్థమైన పథకాలను రద్దుచేసి పశువులకు మందులు అందించి, వాటిని సంరక్షించవలసిందిగా తమ ద్వారా సభాదృష్టికి, ఈ సభా దృష్టికి తెస్తున్నాను.

అంతేకాకుండా వున్న కొద్దిపాటి నీటితో యిక్కడ రైతులు మిర్చిలేక మల్బరీ పంటలను పండిస్తున్నారు. అవి ఈనాడు వ్యాధులకు గురి అవుతున్నాయి. అనంతపురం జిల్లాలో ఈ

పంటలకు మంగు వ్యాధి వస్తున్నది. వాటి నుండి రైతులను కాపాడాలంటే ప్రభుత్వం పెస్టిసైడ్స్‌ను సబ్సిడీకి యిచ్చి వారిని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. నిజానికి మల్బరీ సంవత్సరానికి 4, 5 పంటలు రావాలి. అలాంటిది ఈ వ్యాధుల మూలంగా ఒక్క పంట మాత్రమే దక్కుతున్నది. మార్కెట్ ఫెసిలిటీస్ లేక, సరైన ధరకు లేక పొరుగు రాష్ట్రాలకు దీనిని తీసుకుపోవలసి వస్తున్నది. దానిమీద టాక్స్ కట్టుకున్నా చేస్తున్నారు. కనీసం ఈ పంటపై రైతులకు టాక్స్ ఎగ్జంప్షన్ యిచ్చి వారు పంటను సరైన ధరకు అమ్ముకునే అవకాశం యివ్వవలసిందిగా, మార్కెట్ సౌకర్యాలను కల్పించవలసిందిగా తమ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అనంతపురం రైతులు రుణ భారంతో కృంగి పోతున్నారు. చాలా మంది రైతులు రుణాలు కట్టుకోలేని పరిస్థితిలో వున్నారు. కనుక రుణాలను రీ షెడ్యూలు చేయవలసిందిగా కోరుతున్నాను. నేను కూడా రైతు బిడ్డను. పెట్టుబడిలేని వారికి కొత్త రుణాలను యివ్వవలసిందిగా కోరుతున్నాను.

మంచి నీటి విషయంలో చూసినట్లయితే కొన్ని ప్రాంతాలలో సత్యసాయి పథకంద్వారా, ప్రభుత్వ నిధులద్వారా కొన్ని ప్రాంతాలను కవర్ చేయడం జరిగింది. కొన్ని ప్రాంతాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి. ఆ ప్రాంతాలకు యాక్షన్ ప్లాన్ ప్రకారం మంచి నీటి పథకాలను అమలు చేయవలసిందిగా కోరుతున్నాను. మా నియోజకవర్గంలో చాలా గ్రామాలు ఈ ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ గ్రామాలుగా వున్నాయి. వాటిని ఆదుకోవాలంటే కొత్త యాక్షన్ ప్లాన్ తయారుచేసి, దాని ప్రకారం ఆయా ప్రాంతాలలో మంచినీటిని కల్పించవలసిందిగాను, అక్కడి ప్రజలను ఆదుకోవలసిందిగానూ కోరుతున్నాను. కర్నాటకకు ప్రక్కనే వున్న ప్రాంతం కనుక, ప్రజలు దానితో పోల్చుకుని పనులకొరకు కర్నాటకకు తరలి వెళుతున్నారు. కనుక బార్డరు ఏరియాలలో పనులులేని రైతాంగానికి పనులు కల్పించి, వలసలను ఆపేందుకు ప్రయత్నించాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక ఈ ప్రాంతంలో మనుషులకు మలేరియా వంటి వ్యాధులు సోకుతున్నాయి. బస్సు సౌకర్యాలులేక, గ్రామాలనుండి వ్యాధిగ్రస్తులు పట్టణాలు చేరుకునేలాగా చనిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. కనుక బస్సు సౌకర్యాలను ఆయా గ్రామాలకు ఏర్పాటుచేసి, అక్కడి ప్రజానీకాన్ని ఆదుకోవలసిందిగా తమద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

12:50 మ. ఇతర జిల్లాల్లో వరల్డు బ్యాంకు సహాయంతో ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చుచేసి రోడ్లను బాగుచేస్తున్నారు. అనంతపురం జిల్లాలో కూడా వరల్డు బ్యాంకు ఎయిడ్ తీసుకొని గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేసి ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో హెల్తు క్యాంపు పెట్టి ప్రజల ఆరోగ్యం కాపాడాలని కోరుకొంటున్నాను. గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టనటువంటి కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేపట్టి చాలా ప్రాంతాలలో వాటర్‌షెడ్లును ఏర్పాటు చేయడం జరిగింది. అనంతపురం జిల్లాలో వాటర్‌షెడ్ల సంఖ్యను పెంచి చిన్న నీటి బిందువును కూడా ఆదాచేసి

క్షామపీడితం నుండి తప్పించి మా జిల్లా ప్రజలను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గాదె లింగప్ప:- అధ్యక్షా, ఈ రోజు అనంతపురం జిల్లాలో రైతు కూలీలు, రైతులు పడుతున్నటువంటి కష్టాలను ఒకసారి ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన బాధ్యత ఉంది. ఈ రోజు అనంతపురం జిల్లాలో వర్షపాతం పూర్తిగా తగ్గిపోయింది. ప్రధానంగా వేరుశనగ పంట వేస్తారు. వేరుశనగ పంట ఎకరానికి రెండు బస్తాలు అంటే ఔటర్న్ లేనివి ఒక బస్తాకు 20 కేజీలు చొప్పున రెండు బస్తాలకు 40 కేజీలు పండుతున్నది. వేరుశనగ ఒక ఎకరానికి 60 శేర్ల విత్తనాలు విత్తాలి. రైతు రూ. 1100/- ఖరీదు చేసే వేరుశనగ విత్తనాలు వేసి, వెయ్యి రూపాయల పైన ఎరువులు వేసి దాదాపు 2,500/-, 3 వేల రూపాయలు ఖర్చుపెడితే ఈ సంవత్సరం రైతుకు ఎకరానికి రూ. 500/- రూపాయల పంట మాత్రమే చేతికి వచ్చింది. పెనుకొండ నియోజకవర్గంలో మొన్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పర్యటించినప్పుడు రైతులు వేరుశనగ పంటను పీకనుకూడా పీకకుండా పశువులను మేపుకోడానికి పొలాలను అట్లానే వదిలిపెట్టారు. రైతు ఏవిధంగా నష్టపోయింది, ఏ విధంగా కష్టాలు పడుతున్నాడో ప్రభుత్వం ఒకసారి గమనించాలి. కరువు జిల్లాగా ప్రకటించిన తరువాత ఏ మండలానికి పోయినా వ్యవసాయ కూలీలకు కాని రైతులకు కాని ఊరట కల్పించే పద్ధతులు ప్రభుత్వం తీసుకున్న పాపాన అయితే ఎక్కడా కనిపించడంలేదు. త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉన్నది. సత్యసాయి వాటర్ స్కీమ్స్ వాళ్ళు చాలా ఖర్చు పెట్టి ఎన్నో స్కీమ్స్ టేకప్ చేశారు. ప్రభుత్వపరంగా టేకప్ చేసినటువంటి వాటర్ స్కీమ్స్‌కు విద్యుచ్ఛక్తి కనక్షన్సు ఇవ్వకపోవడంవలన త్రాగడానికి నీరు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అక్కడ వ్యవసాయ బావులు ఉన్నటువంటి రైతుల బావుల దగ్గర నీరు తీసుకొందామంటే వాళ్ళ పొలాలకే నీరు చాలక వాళ్ళు నీరు ఇవ్వమని అనే మాట అంటున్నట్లు కంప్లెయింట్సు వస్తున్నాయి. ప్లానింగ్ బోర్డు మీటింగ్‌లో కనీసం త్రాగు నీటికైన విద్యుత్ కనక్షన్ ఇస్తే మంచిగా ఉంటుందని మేము చెబితే నిధులు లేవనే కారణం చెబుతున్నారు. త్రాగునీటికే విద్యుత్ కనక్షన్ ఇవ్వకపోతే ప్రధానంగా కరువు జిల్లాలో వున్న రైతులను ఏవిధంగా ఆదుకొంటారు? ఏ డిపార్టుమెంటు వాళ్ళను అడిగినా నిధులు లేవనే కారణం స్పష్టంగా చెబుతున్నారు. ఈ రోజు అనంతపురం జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను ఏవిధంగా ఉపయోగిస్తున్నారో ఒకసారి గమనించినట్లయితే అవి పూర్తిగా దుర్వినియోగం అవుతావున్నాయి. ఫారెస్టు డిపార్టుమెంటుకు సంబంధించి 2 సంవత్సరాల క్రితం 3 కోట్ల రూపాయల డి.ఆర్.డి.ఎ. నిధుల ఫ్రాడ్ జరిగిందని చెప్పి శాసనసభలో కూడా వచ్చింది. ఇంతవరకు వీటిమీద తీసుకొన్నటువంటి చర్యలు అయితే ఏమి లేవు. వాటర్ షెడ్సు క్రింద సాయిల్ కన్సర్వేషన్ టేకప్ చేశారు. అక్కడ చేసినటువంటి పనివల్ల ఉపయోగంలేని పరిస్థితి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నుంచి కాని రాష్ట్ర ప్రభుత్వం నుంచి కాని వచ్చినటువంటి కాస్తో కూస్తో నిధులు కూడా సక్రమంగా ఉపయోగించక అక్కడ మొత్తం తీవ్రమైనటువంటి కరువుకు గురికావలసినటువంటి పరిస్థితి

రైతులకు వచ్చింది. ఇంతకుముందు నాగరాజారెడ్డిగారు మాట్లాడుతూ ఇంతకుముందు మాట్లాడిన వారు రైతు కుటుంబం నుంచి రాలేదు, నేను ఒక్కడినే వచ్చాను అని చెప్పారు. వారు వృత్తి రీత్యా అడ్వకేటు, రైతు కుటుంబం నుంచి వచ్చిన సంగతి అయితే నాకు తెలియదు. కానీ వ్యవసాయం చేయడానికి కనీసం మడక తోలడానికి అయినా వస్తుందా? లేదా? నేను పొలాలకు వెళ్ళాను, అప్పుడు చూసిన సందర్భంలో ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. వేరుశనగ పంటకు నాలుగుసార్లు మందులు కొట్టినా పురుగు కంట్రోల్ కాని పరిస్థితి వుంటే అక్కడ ఉన్నటువంటి రైతులు నా దృష్టికి తీసుకొని వస్తే నేను పర్సనల్‌గా వెళ్ళాను. 60 ఎం.ఎల్.వేసి ఒక డోస్‌పెడితే ఒక్క పురుగు కూడా చావలేదు. 90 ఎం.ఎల్. పెడితే అయినా చస్తుందేమో అని చూద్దామనుకొంటే ఒక్క పురుగు కూడా చావలేదు. 12 గంటలవరకు వుండి చూసి బేజారుపడి ఈ పురుగులు కంట్రోలు కావు దీనికి వేరే మార్గం చూద్దామని ఆలోచనచేసి డబ్బాలు చూస్తే ఇవి అన్నీ కల్తీ ఎరువులు, ఎరువులలో కల్తీ జరుగుతావున్నది. గతంలో రెవెన్యూ మంత్రిగారు, పంచాయితీరాజ్ మంత్రిగారు కరువు విషయాన్ని పరిశీలించడానికి అనంతపురం జిల్లాకు వచ్చారు. అక్కడ ఉన్నటువంటి కరువును తొలగించడానికి పరిష్కారం చేసేటటువంటి మార్గాలు ఏమీ కనిపించడంలేదు. మండల సమావేశాల్లో బోర్లు రిపేర్లు గురించి అడిగితే అక్కడ ఉన్నటువంటి డి.ఇ.లు కాని ఎ.ఇ.లు కాని బోర్ల మెకానిక్ లేరని చెబుతున్నారు. గతంలో మొబైల్ వ్యాన్‌లో 10 మంది బోర్లు మెకానిక్‌లు మెటీరియల్‌తోబాటు వచ్చి అక్కడక్కడ బోర్లు రిపేర్లు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ రోజు బోర్ల మెకానిక్‌లు లేరు, మొబైల్ వ్యాన్సులేవు, నిధులు లేవు. మీరు నిధులు కేటాయించే పరిస్థితి వుంటే మేము ఏమైనా చేయగల్గుతామనే పరిస్థితిలో అధికారులు మాట్లాడుతున్నారు. ఎస్.సి.లకు, బి.సి.లకు ఐ.డి.సి. వాళ్ళు బోర్లు వేశారు. బోర్లు వేస్తే విద్యుత్ కనక్షన్ ఇవ్వడం లేదు. నిధులు లేవని, మెటీరియల్ లేదని, పోల్సు లేవని విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటు వాళ్ళు చెప్పారు. రెండు మూడు సంవత్సరాలనుంచి బోర్లు వేసినా ఉపయోగంలేదు. ఈ ప్రభుత్వం చేస్తున్నట్లు వంటి విధానం చూస్తే తలాతోక లేని విధంగా వుంది. బోరు అయితే వేశారు కాని కరెంటు ఇవ్వడంలేదు. రైతు ఏవిధంగా బ్రతకాలో ప్రభుత్వం చెప్పాలని

1:00 మ. కోరుతున్నాను. అధ్యక్షా, ఈ రోజు ప్రకృతి వైపరీత్యాలవల్ల, వర్షాలు రాక రైతులు పంట విత్తనాలను కూడా విత్తుకోలేకపోతున్నారు. రూ. 30,000 నుండి రూ. 50,000 వరకు ఖర్చు చేసి బోర్‌వెల్స్, పైప్‌లైన్స్ సిద్ధంచేసుకుంటే ఎలక్ట్రిసిటీ కనక్షన్స్ మీద బ్యాన్ ఉందని ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. అనంతపురం జిల్లా ఇరిగేటెడ్ ఏరియా కాదు కాబట్టి గతంలో ఎన్.టి.ఆర్. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మా జిల్లాలో నెలకొన్న పరిస్థితులు చూడటానికి ఆయన వచ్చినప్పుడు మీరు ఏది అడుగుతారో అడగండని ఆయన అన్నారు. మా జిల్లా ఇరిగేషన్‌మీద ఆధారపడుతుంది కాబట్టి ఎలక్ట్రిసిటీ కనక్షన్స్ ఇవ్వాలని మేము కోరితే ఎన్నికావాలి, 25,000 కనక్షన్స్ కావాలి, 30,000 కనక్షన్స్ కావాలా అని ఆయన ఆ రోజు అడిగారు. ఇప్పటి ముఖ్యమంత్రి ఉపన్యాసం అయితే ఇస్తున్నారుగాని కరువుతో బాధపడుతున్న మా జిల్లాను పట్టించుకోవటం లేదు. ఇప్పటికైనా అనంతపురం మీద శాసనసభలో చర్చ చేయటం సంతోషకరం.

శ్రీ జి. వెంకటనాయుడు (ధర్మవరం):- అనంతపురం జిల్లాలో ఈనాడు కరువు చాలా దారుణ స్థితిలో ఉంది. అక్కడి ప్రజలందరూ వలసపోతున్నారు. వారిని ఆదుకోవలసిన అవసరం ఉంది. ఎంతోమంది రైతు కూలీలకు తినడానికి తిండి కూడా లేదు. వాందరినీ కూడా మనం ప్రభుత్వపరంగా ఆదుకోవలసిన అవసరం ఉంది. కనుక ఈ జిల్లాలో కరువు పనులు చేపట్టాల్సిన అవసరం ఏంత్నైనా ఉందని మీద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. ప్రతి గ్రామంలో కూడా ఏదో ఒక పని మొదలుపెట్టి అక్కడి రైతుకూలీలను ఆదుకొని వారికి ఉపాధి కల్పించవలసిన అవసరం ఉంది. సబ్సిడీ ధరలకిచ్చే బియ్యం కోటా ఈ సంవత్సరం పెంచి అక్కడి ప్రజలను ఆదుకోవాలని మీకు మనవిచేస్తున్నాను. పెట్టుబడి పెట్టి వేసిన పంటలు పోవటంవలన అక్కడి రైతులు నిలదొక్కుకోవటం కష్టంగా ఉంది. ఇటువంటి స్థితిలో ఉన్న వీరికి కరెంటు ఛార్జీలు కట్టాలంటే కష్టంగా ఉంది, బ్యాంక్ వడ్డీలు కూడా వారు కట్టలేని స్థితిలో ఉన్నారు. కనుక వడ్డీలు మాఫీ చేయాలి. కొన్ని శాశ్వత పరిష్కారాలు ఉన్నాయి. కరువు నివారణకు నేను ఇచ్చే సూచనలు మంత్రిగారు నోట్ చేసుకోవాలని కోరుతున్నాను. తుంగభద్ర నుండి మా జిల్లాకు ఎంతో కొంత వాటర్ వస్తుంది. కాలువల మెయింటెనెన్స్ సరిగా లేనందున నీరు వృథా అయి వందలు, వేల ఎకరాలకు నీరందటంలేదు. వర్షాలు ఎటూలేవు, కాలువ నీటితో పండించుకుందామన్నా కుదరటంలేదు. కరెంట్ కనక్షన్స్ ఇవ్వనందున మోటార్స్ రన్ అవటంలేదు, రైతులు ఎంతో ఇబ్బందిపడుతున్నారు. కనుక విద్యుత్ సప్లై సక్రమంగా చేసి అనంతపురం జిల్లాలోని రైతులు రెండు పంటలు పండించుకోవటానికి సహాకరించాలి. మరొక సూచన ఏమంటే మా జిల్లాలో పెన్నా నది, చిత్రావతి నది అనే రెండు నదులు ఉన్నాయి. వాటికి సబ్‌సర్ఫేస్ డ్యామ్స్ కట్టినట్లయితే గ్రౌండ్ వాటర్ ఇంప్రూవ్ అయి చాలా బోర్లలో ఉంటుంది. తద్వారా వేలాది రైతులకు ఉపాధి కల్పించటానికి అవకాశం ఉంటుంది. కనుక సబ్‌సర్ఫేస్ డ్యామ్స్ కట్టాలని కోరుతున్నాను. గతంలో చిత్రావతి నది చుట్టుప్రక్కల ప్రాంతాలలో నీరు లేకపోతే పులివెందుల బ్రాంచి కెనాల్ కట్టడంకోసం డయాఫ్రేమ్ వాల్ నిర్మించటం జరిగింది. దానివల్ల కొన్ని వేల బోర్లలో నీటిమట్టం పెరిగింది. మా జిల్లాలో ఉన్న రెండు నదులకూ సబ్‌సర్ఫేస్ డ్యామ్స్ కట్టి పేదరైతులు బోర్ల్‌ద్వారా వ్యవసాయం చేసుకొని అభివృద్ధి చెందటానికి సహాకరించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- ఈనాడు 304 నిబంధన క్రింద గౌరవ శాసనసభ్యులు అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి కరువు పరిస్థితిపై అనేక సూచనలు చేస్తూ మాట్లాడటం జరిగింది. ఈనాడు రాష్ట్రంలో ఎప్పుడూ లేనివిధంగా కరువు ఏర్పడిన విషయం మనందరకూ తెలుసు. అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి ప్రత్యేక పరిస్థితుల మూలంగా ఈ కరువు ప్రభావం ఆ జిల్లాపై తీవ్రంగా పడిందని తెలియచేస్తున్నాను. ఆ డిటెయిల్స్ అందరు గౌరవ సభ్యులకు అందచేశా. జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షాలు సరిగా పడనందున, పడిన వర్షం కూడా పద్ధతి ప్రకారం కాకుండా డ్రై స్పెల్‌లో పడటం మూలంగా రైతాంగం చాలా ఇబ్బంది పడ్డారని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి రాగానే అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ స్పందించింది. ఈ

జిల్లాలో 8,30,000 ఎకరాలు సాగుచేయాల్సి ఉండగా 6,95,000 మాత్రమే సాగుచేయటం జరిగింది. 1,34,000 హెక్టార్లలో అసలు విత్తనాలే వేయలేదు. ఈ జిల్లాలో గ్రౌండ్‌నట్ ప్రధాన పంటగా ఉంది. 86 శాతం మంది గ్రౌండ్‌నట్ వేస్తున్నారు, కొంతమంది కాటన్ కూడా పండిస్తున్నారు. ఈ సంవత్సరం గ్రౌండ్‌నట్‌ను కూడా సరిగా వేయలేకపోయారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ రిపోర్టు రాగానే ప్రభుత్వం జిల్లాలోని 66 మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించి 26-9-97నాడు ఒక జి.ఓ. కూడా ఇష్యూ చేశాము. ఆ తరువాత ప్రభుత్వపరంగా తీసుకోవలసిన చర్యలు ప్రభుత్వం తీసుకుంది. ప్రధానంగా రైతాంగాన్ని ఆదుకోవటానికి వారు తీసుకున్నటువంటి లోన్స్ రీషెడ్యూల్ చేసుకోవటానికి సత్వర చర్యలు తీసుకున్నాము. ల్యాండ్ రెవెన్యూగాని, లోన్స్‌గాని, సెస్సుగాని, స్పెషల్ ల్యాండ్ టాక్స్‌గాని పోస్ట్‌పోన్ చేశామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఆర్.బి.ఐ. గైడ్‌లైన్స్ ప్రకారంగా ఈనాడు జిల్లాలోని రైతాంగానికి కొంత ఊరట కల్పించటానికి 36,66,00,000 మరలా రీషెడ్యూల్ చేసి తక్కువ వడ్డీ రేటుకు రైతాంగానికి ఋణాలు ఇప్పించటం జరిగింది.
1.10 మ. అదేవిధంగా లాంగ్ టెర్మ్ లోన్స్ క్రింద రూ. 11 కోట్ల 89 లక్షలు యివ్వడం జరిగింది. ఈ విధంగా రూ. 43 కోట్ల 55 లక్షలు 33109 మంది రైతులకు యిచ్చి లాభం జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగింది. 1 లక్ష 44 వేల మంది రైతులకు రూ. 12 కోట్లను క్రాప్‌లోన్ క్రింద యివ్వడం జరిగింది. ఇదిగాకుండా డిసిసిబి వారు రూ.3.10 కోట్లను షీప్ బ్రీడింగ్‌కోసం, అదేవిధంగా రూ. 3.15 కోట్లను డెయిరీ యూనిట్స్‌కు ఫ్రెష్‌గా లోన్లను యివ్వడం జరిగింది. గౌరవ శాసనసభ్యులు తెలియజేసినట్లు అనంతపురం జిల్లాలో త్రాగునీటి సమస్య చాలా ఆందోళనకరంగా వుందనే విషయం ప్రభుత్వం దృష్టికిరాగా రూ. 23 లక్షల 80 వేలను ప్రత్యేక నిధుల క్రింద విడుదల చేశాము. అనంతపురం జిల్లాలోని పట్టణ ప్రాంతాలయిన అనంతపురానికి రూ. 9.50 లక్షలు, కదిరికు రూ. 7.15 లక్షలు, 7.35 లక్షలు ధర్మవరానికి, అదేవిధంగా గుంతకల్‌కు రూ. 6 లక్షలు, హిందూపురానికి రూ. 35 లక్షలు, తాడిపత్రికి రూ. 5 లక్షలు, రాయదుర్గానికి రూ. 5 లక్షలు చొప్పున త్రాగునీటికోసం సంబంధిత మున్సిపాలిటీలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగింది. అక్కడి పరిస్థితులకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ కొన్ని ప్రత్యేక ప్రోగ్రాములను ఎప్పటికపుడు తీసుకుంటున్నారు. కరువు నివారణకు తాత్కాలిక చర్యలు గాకుండా శాశ్వత పరిష్కారం కోసం కొన్ని ప్రత్యేకమయిన చర్యలను తీసుకోవాలని గౌరవసభ్యులు సూచనలు యివ్వడం జరిగింది. దాని ప్రకారం మూడు సంవత్సరాలకోసం (1997-98 నుంచి 2000 వరకు) గ్రామీణాభివృద్ధి శాఖవారు ఒక కంటిన్‌జెన్సీ ప్రోగ్రామును తయారు చేశారు. రూ. 117 కోట్లు వాటిపైన ఖర్చు చేయడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం రూ. 39 కోట్ల 31 లక్షల 43 వేల చొప్పున మూడు సంవత్సరాలలో ప్రోగ్రాములను చేపట్టడం జరుగుతుంది. దీనికి సంబంధించి యాక్షన్ ప్లాన్ కూడా తయారుచేశారు, అది గ్రౌండ్ చేయడం కూడా జరిగింది. ఈ సంవత్సరం రూ. 37.44 కోట్లతో ఇఎఎస్‌లోగాని, డిడిపిలోగాని, జెఆర్‌వై,

వరల్డ్‌బ్యాంకు వాటర్‌షెడ్ ప్రోగ్రాములోగాని, ఏఎస్ఎస్ లేకపోతే జె.పి. ఫండ్స్ క్రింద ఈ కార్యక్రమాలన్నీ చేపట్టడం జరుగుతుంది.

అదేవిధంగా వాటర్‌షెడ్ ప్రోగ్రామ్సును ఆ ప్రాంతంలో ఎక్కువగా తీసుకురావాలని గౌరవ శాసనసభ్యులు చెప్పారు. ఈ ప్రోగ్రాముకు ఎక్కువ నిధులు కేటాయించడమేగాకుండా, యింకా ఒక వంద వాటర్‌షెడ్సను ప్రత్యేకంగా యివ్వాలని కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది. గౌరవ సభ్యులు సీడ్ గురించి కూడా అడిగారు. మనం యిపుడు 3732 క్వింటాళ్ల సీడును సబ్సిడీపైన రూ. 1.32 కోట్లతో రైతాంగానికి యివ్వడం జరిగింది. దీనివల్ల 14673 చిన్న, సన్నకారు రైతులు లబ్ధి పొందారు. అదేవిధంగా రూ. 39.27 లక్షలతో కెమికల్సును కూడా 50 శాతం సబ్సిడీ పైన యివ్వడం జరిగింది.

అనంతపురం జిల్లాలోని పేద రైతాంగానికి సంబంధించి వృద్ధాప్య పింఛను కోసం ఒక జి.ఓ.ను జారీ చేసి, నెలకు రూ. 75 చొప్పున 22157 మందికి యివ్వడం జరిగింది. యిది మే నెలవరకు కొనసాగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అనంతపురం జిల్లాలో చాలా సందర్భాలలో డ్రౌట్ వస్తున్న సంగతి మనకందరకూ తెలుసు. మీరు కరువు పరిస్థితుల్లో ఎటువంటి చర్యలు చేపట్టలేదని యిందాక గౌరవసభ్యులు దివాకర్‌రెడ్డిగారు అన్నారు. మాకంటే ముందు మీరు కూడా అయిదు సంవత్సరాలు ప్రభుత్వంలో వున్నారు, ఎప్పుడైనా సరే యిన్ని బెనిఫిట్స్ ఒక్క జిల్లాకు యిచ్చారా? ఆ విషయాన్ని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఆ జిల్లాకు యింకా చాలా చేయవలసివుంది, చేసింది సరిపోదు. మనకు వున్నటువంటి పరిమిత నిధులతో, లిమిటేషన్లలో, ప్రభుత్వపరంగా ఎప్పటికపుడు జిల్లా యంత్రాంగం నుంచి రిపోర్టును పలు రకాలైన కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేపడుతోందని తెలియజేసుకుంటూ, ఒక్క హామీ మాత్రం యిస్తున్నాను, జిల్లాలో ఎక్కడా కూడా త్రాగునీటి సమస్య లేకుండా వుండేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. భగవాన్ సత్యసాయివాళ్లు చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి పవర్ కనెక్షన్స్ యివ్వాలని గౌరవ శాసనసభ్యులు కోరారు. దాదాపు 70 కనెక్షన్స్ దాకా యివ్వవలసి వుంటుందని అన్నారు, ఒక వారం పది రోజుల్లో కనెక్షన్స్ యిచ్చేట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గౌరవ సభ్యులు యిచ్చినటువంటి సూచనలను దృష్టిలో వుంచుకొని జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య లేకుండా ప్రభుత్వపరంగా ఎక్కువ నిధులను కేటాయించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను. మొన్ననే రూ. 50 లక్షలు అదనంగా యిచ్చాం. అవి సరిపోవు అనుకుంటే యింకా అదనంగా యివ్వడానికి మేము సిద్ధంగా వున్నాం. గౌరవ శాసనసభ్యులు యిచ్చినటువంటి సూచనలను దృష్టిలో వుంచుకొని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- అధ్యక్షా, మేము అడిగేది ఒక్కటే. అధికారంలో ఏ ప్రభుత్వం వున్నా ప్రతి సంవత్సరం మా ప్రాంతం కరువు ప్రాంతంగానే వుంటోంది. శాశ్వత కరువు నివారణ పథకం క్రింద, తుంగభద్ర ఫ్లడ్‌ఫ్లోకు, గౌరవ ముఖ్యమంత్రిగారు గత ఎం.పి. ఎన్నికలలో ఉరవకొండవద్ద హంద్రీ-నీవాకు శంకుస్థాపన చేశారు. దీనికి సంబంధించి ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించిన డబ్బు అంతా కలిపి రూ. 88 కోట్లు అయింది. యిందులో ఎంత ఖర్చు పెట్టారు, ఒరిజినల్ స్కీము ప్రకారం హంద్రీ-నీవా ప్రాజెక్టు చేపట్టడానికి ఎంత ఖర్చు చేశారు? కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌ను తేసుకురావడానికి మన ప్రభుత్వం ఏమయినా ప్రయత్నం చేస్తుందా? ఈ రెండింటికి సమాధానం చెప్పాలి.

అనంతపురం జిల్లా కరువు జిల్లా అని మీరందరూ ఒప్పుకున్నారు కాబట్టి, కరెంట్ కోత లేకుండా ఆ జిల్లాకు మినహాయింపు యిస్తారా? స్పెసిఫిక్‌గా ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

ఛైర్మన్:- రామకృష్ణగారు యిక మీరు మాట్లాడండి. అన్నింటికీ ఒకేసారి సమాధానం యిస్తారు.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు ఏమయినా ఏకసంతాగ్రాహియా? ముందు మేము అడిగిన వాటికి సమాధానం చెప్పమనండి సార్.

ఛైర్మన్:- మంత్రిగారు అన్నీ నోట్ చేసుకున్నారు. ఒకేసారి అన్నింటికీ రిప్లై యిస్తారు. రామకృష్ణగారు మీరు మాట్లాడండి. ఈ రోజు ఎజెండా యింకా పూర్తి కాలేదు, యింకా ఐటెమ్స్ వున్నాయి. మనం వున్న సమయాన్ని జాగ్రత్తగా వాడుకోవాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంతృప్తికరంగా మంత్రిగారు సమాధానం యివ్వాలి.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- ఎప్పుడూ ప్రభుత్వం వైపే చూస్తే ఎలా? ప్రతిపక్షంవైపు కూడా చూడాలి కదా, యిది చాలా ముఖ్యమైన విషయం, మంత్రిగారు సమాధానం యివ్వాలి.

శ్రీ కె. రామకృష్ణ:- మా జిల్లాలోని కరువు పరిస్థితిపై గౌరవసభ్యులు దివాకర్ రెడ్డిగారు శాశ్వత పరిష్కారం గురించి అడిగారు. ఆయన అడిగిన విషయం వాస్తవమే. దివాకర్‌రెడ్డిగారు ముఖ్యంగా హంద్రీ-నీవా, సమాంతర కాల్వ గురించి పాయింట్స్ రెయిజ్ చేశారు. మేము అడిగిన విషయాలన్నీ ముఖ్యమయినవి కాబట్టి, నేను మంత్రిగారిని

కోరేదేమంటే, ఈరోజు ఎలాగూ మా జిల్లాపరిషత్ ఛైర్మన్ వచ్చారు, జిల్లా ఎం.ఎల్.ఏ.లు కూడా వున్నారు. ఈ విషయానికి సంబంధించి ముఖ్యమంత్రిగారితో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఆవిధంగా ఒక మీటింగ్‌ను ఏర్పాటు చేయమని కోరుతున్నాను.

మంత్రిగారు మాట్లాడుతూ, మే నెలవరకు పింఛన్లు యిస్తున్నామని చెప్పారు. మే నెలవరకు యిస్తే కరువు పోతుందా? కరువు పోదుగాని మన అసెంబ్లీ సమావేశాలు మాత్రం అయిపోతాయి, మే నెలలో వర్షం కూడా రాదు, వర్షం వచ్చినా కరువు పోతుందా అంటే పోదు, కాబట్టి మీద్వారా కోరేదేమంటే 1999 జనవరి వరకు ఈ పింఛన్లు యిచ్చే కార్యక్రమాన్ని పొడిగిస్తారా?

ముఖ్యంగా మన వ్యవసాయ శాఖామంత్రి విద్యాధరరావుగార్కి విజ్ఞప్తి చేస్తున్నాను. పోయినసారి మంచి సీడ్‌ను సరఫరా చేశారు. కేవలం రెండు, రెండున్నర రూపాయలు సబ్సిడీ యిస్తే ఉపయోగంలేదు, నాలుగు వేలు, అయిదువేల టన్నులు యిస్తామంటే ఉపయోగంలేదు. వర్షం వస్తే, విత్తడానికి ఏ రైతు దగ్గర కూడా సరైన విత్తనాలు లేవు. రెండు లక్షల టన్నుల విత్తనాలు కావాలని, అందుకోసం రూ. 28 కోట్లు సబ్సిడీ కావాలని మా జిల్లా కలెక్టర్ ఒక నివేదికను ప్రభుత్వానికి పంపారు. కనీసం విత్తనాలు కూడా యివ్వకపోతే, రైతులు కరువుతో బాధపడడమే తప్ప వారికి వేరే మార్గంలేదు. వ్యవసాయ శాఖ మంత్రిగారు ప్రత్యేకంగా దీనికి సమాధానం చెప్పాలి.

పనులు పెట్టండి, ఉపాధి కల్పించండి. పనులు పెట్టకుండా ఏదో చేశామంటే ప్రయోజనంలేదు. బ్రిటీష్ కాలంలో కూడా కరువు పనులని, రోడ్ల పనులని మా ప్రాంతంలో చేపట్టేవారని యిప్పటికీ మా వాళ్ళు చెప్పుకుంటుంటారు. కేంద్రప్రభుత్వం వారు 'పనిలేని వాడు ఎవ్వడూ లేడని' బాహాటంగా ప్రచారం చేసినా, పనులు పెట్టకుండా, మండలానికి రూ.10 లక్షలు యిచ్చినా, ఏదో రెండు ఊర్లలో పనులుంటే, మిగతా 26 ఊర్లల్లో పస్తులతో మాడి చస్తున్నారు. కేవలం ఘాకు సమాధానం చెప్పడమేగాకుండా, ముఖ్యమంత్రిగారితో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయకపోతే దారుణ పరిస్థితులు ఏర్పడుతాయి. ఈ విషయాన్ని రాజకీయం చేయడం కూడా మంచిది కాదు అని మనవి చేస్తున్నాను.

1.20 మ. శ్రీ పి. కేశవ్:- అధ్యక్షా, నష్టపోయిన పత్తి రైతులకు నష్టపరిహారం అందించాలని అడిగాము, దానిమీద మంత్రిగారు ఎటువంటి వివరణ యివ్వలేదు. ప్రత్యేకంగా రెండు, మూడు మండలాల్లో తీవ్రంగా రైతులు నష్టపోయారు. పశుగ్రాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని కూడా అడిగాము, ఎటువంటి రిప్లై రాలేదు మంత్రిగారి దగ్గరనుంచి. కరువు పెన్షన్ విషయంలో అనంతపూర్ జిల్లాకు అదనంగా కోటా కావాలని అడిగాము. నష్టపోయిన పత్తి రైతులకు నష్టపరిహారం యివ్వాలన్నది ఒకటి, పశుగ్రాస

కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరాం, దీనిపై ప్రభుత్వ స్పందన ఏమిటి? కరువు పెన్షన్లను చాలా-ఉదారంగా యిచ్చారు. మరింత పెద్ద మనసుతో అనంతపూర్ జిల్లాకు యిస్తూ, దాన్ని ఎక్కువకాలం పొడిగిస్తారా? అని కూడా అడిగాము, అయితే మంత్రిగారి నుంచి ఎటువంటి రిప్లై రాలేదు. మంత్రిగారు విత్తనాలకోసం కోటి రూపాయలు సబ్సిడీ యిస్తామని చెప్పారు. గతంలో మంచి విత్తనాలు సరఫరా చేశారు. భవిష్యత్తులో సబ్సిడీతో విత్తనాలు యిస్తున్నారా? అనంతపూర్ జిల్లాకు విద్యుత్ రంగంలో డిపాజిట్లకు రాయితీలను కల్పించగలరా? వీటి మీద మంత్రిగారు రిప్లై యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా, అనంతపురం జిల్లా, ఈ రెండూ కూడా కరువు జిల్లాలుగా ప్రాముఖ్యతను సంపాదించుకున్నాయి. అక్కడ వున్నటువంటి బలహీన వర్గాలను ఉన్నత స్థాయికి తీసుకరావడానికి చర్యలు తీసుకోవాలి. ఈ కరువును శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం వారు ఎటువంటి చర్యలు తీసుకున్నారని అడిగాము. ఇపుడు నేను ఉదాహరణ చెప్పదలుచుకున్నాను. వ్యవసాయ రంగానికి 92–93లో 5.4 శాతం, 94–95లో 4.3 శాతం బడ్జెట్‌లో ఫిక్స్ చేస్తూ కేటాయింపు శాతాన్ని తగ్గించారు. వ్యవసాయ రంగానికి కేటాయింపులు పెంచాలి. బడ్జెట్‌లో 60 శాతానికి పెంచితేగానీ మనం ఈ రైతాంగాన్ని ఆదుకోలేము, శాశ్వతంగా ఈ కరువును పరిష్కరించ లేము. రైతులకు పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టాలి. మనం నిజంగా యివన్నీ చేసినట్లయితే, రైతులు సబ్సిడీ యివ్వమని, సహాయం చేయమని కోరరు. పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టమని కోరుతున్నాను. పారిశ్రామికంగా వచ్చే రూ. 14 వందల కోట్లను మనం కలెక్టు చేయలేకపోయాం. ఏఏ ప్రాంతాలను అయితే కరువు ప్రాంతాలుగా ప్రకటించారో, ఆ ప్రాంతాలలో రైతుల రుణాలను మాఫీ చేయాలి. ఆ విధంగా చేస్తారో, చేయరో చెప్పమనండి సార్.

ఛైర్మన్:- మినిష్టర్‌గారు యింతకు ముందే రిప్లై యిచ్చారు, ఆ సమయంలో మీరు లేరు మళ్ళీ యిపుడు మాట్లాడితే ఎలా?

(అంతరాయం)

మినిష్టర్‌గారూ మీరు సమాధానం చెప్పండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, బాల్‌రెడ్డిగారు మహబూబ్‌నగర్ జిల్లాను కూడా కరువు జిల్లాగా ప్రకటించమని చెబుతున్నట్లున్నారు, చెప్పనీయండి సార్. ఇందాక దివాకర్ రెడ్డిగారు, రామకృష్ణగారు ఫ్లడ్‌ఫ్లో కెనాల్ గురించి, హంద్రీ–నీవా ప్రాజెక్టు గురించి అడిగారు. హంద్రీ–నీవా గురించి నా సహచర మంత్రివర్యులతో సమాచారం తెప్పించుకొని చర్యలు తీసుకొంటాం, ఏదీ ఏమయినప్పటికీ యిచ్చిన హామీమీద ఈ ప్రభుత్వం నిలబడు తుందని మనవి చేసుకుంటున్నాను.

రామకృష్ణగారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారితో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయమని కోరారు. ముఖ్యమంత్రిగారి వీలునుబట్టి, ఆయన సమయాన్ని చూసుకొని మనం సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. పెన్షన్స్‌ను జనవరి వరకు ఎక్స్‌టెండ్ చేయమని వారు కోరడం జరిగింది. ప్రస్తుతం అయితే మే నెలవరకు యివ్వాలని అనుకున్నాం. ఈ విషయాన్ని రెవ్యూ చేసి అవసరమనుకుంటే తప్పకుండా ఎక్స్‌టెండ్ చేయడానికి ప్రయత్నించడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను.

సీడ్స్ గురించి అడిగారు, సీడ్స్ రైతులకు చాలా అవసరం, మీ జిల్లా కలెక్టర్ తన రిపోర్టులో కూడా ఈ విషయం మెన్షన్ చేశారు. దీనిపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రైతాంగానికి మంచి సీడ్స్‌ను సరఫరా చేయడం జరుగుతుంది. గతంలో కూడా మీరు చూశారు. అనంతపురం జిల్లాకు చక్కటి సీడ్స్‌ను సప్లై చేశాము, నేను ఆ జిల్లాకు వెళ్లినప్పుడు, ఆ జిల్లా రైతాంగం సీడ్స్ విషయంలో చాలా సంతోషంగా నాతో మాట్లాడారు, మంచి సీడ్స్ సరఫరా అయ్యాయని వారు చెప్పడం జరిగింది. తప్పకుండా ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

గౌరవసభ్యులు కేశవ్‌గారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని యితర ప్రాంతాలలో ప్రతి రైతులకు యిస్తున్నటువంటి రిలీఫ్‌ను అనంతపురం జిల్లా రైతులకు యివ్వాలని అడగడం జరిగింది. ఇతర ప్రాంతాలలో ఏవిధంగా అయితే రిలీఫ్ యిస్తున్నామో, అదేవిధంగా వారి జిల్లాకు కూడా ఎక్స్‌టెండ్ చేయడం జరుగుతుందని, వారికి తగిన సహాయం చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. క్యాటిల్ క్యాంప్స్ గురించి కలెక్టర్‌గారితో మాట్లాడాము. పశుగ్రాసం కావాలన్నా, క్యాంప్స్ నిర్వహించాలన్నా మాకు ఎటువంటి అభ్యంతరంలేదు. దానికి అవసరమయిన నిధులను జిల్లా కలెక్టర్‌కు మంజూరు చేశాం. కావాలంటూ అదనంగా నిధులను యిచ్చి ఆ పశువులను ఆదుకొంటామని తెలియజేస్తున్నాను. అదేవిధంగా పెన్షన్ కాలాన్ని ఎక్స్‌టెండ్ చేయమని, అదనంగా యివ్వమని కోరాము, వీలైనంతవరకు ఎక్స్‌టెండ్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

ఎలక్ట్రిసిటీ గురించి ఒక ప్రత్యేకమయిన ప్యాకేజీని వారు అడిగారు. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతాను.

బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ, బడ్జెట్ సంగతేమిటి? ఇన్స్యూరెన్స్ విషయం ఏమిటి, రైతాంగం సంగతేంటని అడిగారు. కేంద్రంలో యిపుడు మీ ప్రభుత్వం వచ్చింది. మీ ప్రభుత్వం ఈ ఇన్స్యూరెన్స్ స్కీమును ప్రవేశపెట్టాలని కోరుతున్నాం. ఈ విషయంలో మీరు తగిన విధంగా ప్రయత్నం చేయండి, దానితోబాటు మాతో సహకరించవలసిందిగా కోరుతున్నాను. అది రాష్ట్రానికి ప్రయోజనకరంగా కూడా వుంటుంది. మాట్లాడితే జాతీయ వాదం అంటారు, మేము మాట్లాడితే ప్రాంతీయవాదం అంటారు. ఈ జాతికి మీరు ఏ

1.30 మ. సహాయం చేయదలుచుకున్నారో దాన్ని చేయవలసిందిగా కోరుతున్నాను. అనంతపురం రైతాంగానికి, అనంతపురం ప్రజానీకానికి మా ప్రభుత్వపరంగా చేపట్టవలసిన అన్ని కార్యక్రమాలు చేపడతామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(అంతరాయం)

ఛైర్మన్:- 304 ఇంకొకటి ఉంది. ఎజెండా ప్రకారం పోతున్నాము. విఠల్‌రెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- మీరు వింటే కదా.....

(సభ్యులు శ్రీ గాదె లింగప్ప పోడియం దగ్గరకు వెళ్ళారు)

పేరులేకున్నా ఇచ్చాము, అంతవరకు తృప్తిపడాలి. ఆయన జవాబు చెప్పారు కదా, మీరు వెళ్ళి కూర్చోండి. బడ్జెటులో మాట్లాడండి. డిమాండ్సుపైన మాట్లాడండి. మినిస్టరుగారు పరిశీలన చేస్తామన్నారు. క్లారిఫికేషన్ చెప్పారు. ఇంకా నెల రోజులు టైము ఉంది. మీరు సీటు దగ్గరకు వెళ్ళండి.......

(సభ్యులు శ్రీ గాదె లింగప్ప పోడియం దగ్గరనుండి వారి సీటుకు వెళ్ళి కూర్చున్నారు)

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- మేము స్పెసిఫిక్‌గా రెండు ప్రశ్నలు అడిగాము.

శ్రీ డి. నాగేందర్:- మాట్లాడేటప్పుడు మైకు కట్ చేస్తారు ఇదేమి పద్ధతి?

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- అనంతపురం గురించి రెండు మాటలు అడిగాము. అనంతపురం కరువు జిల్లా అని ప్రభుత్వం కూడా అంగీకరించింది. అందుకని అనంతపురం జిల్లా రైతాంగానికి కరెంటు కోత నుండి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలి. ఫ్లడ్‌ఫ్లో కెనాల్, హంద్రీ-నీవా ప్రాజెక్టుకు ముఖ్యమంత్రిగారు ఉరవకొండలో ఫౌండేషన్ స్టోన్ వేసి, 30 టి.ఎం.సి.ల త్రాగునీరు, సాగునీరు ఇస్తామన్నారు. అలాగే రూ. 80 కోట్ల రూపాయలు ఇంతవరకూ బడ్జెటులో కేటాయింపులు చేశారు. ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. ఈ సంవత్సరం ఎంత ఖర్చు పెడతారు. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారా లేదా?

శ్రీ గాదె లింగప్ప:- అధ్యక్షా, అనంతపురం జిల్లావారు ఈ సంవత్సరం పూర్తిగా కరువు కాటకాలతో ఇబ్బంది పడుతున్నారు. కోపరేటివ్ రుణాలు ఉన్నాయి. వారు నోటీసులు

ఇచ్చి సామాన్లు బయటవేస్తామని ఇబ్బంది పెడుతున్నారు. రైతులకు తినడానికి తిండిలేదు. రైతులు కళ్ల నీళ్ళు పెట్టుకుంటున్నారు. దానికి సమాధానము చెప్పాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, దివాకర్‌రెడ్డిగారు నేను సమాధానం చెప్పేటప్పుడు వారిద్దరూ మాట్లాడుకుంటున్నారు. బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. మేజర్ ఇష్యూలు అడగాలి. ఫ్లడ్‌ఫ్లో కెనాల్, హంద్రీ నీవా గురించి డిమాండ్సు సమయంలో మంత్రివర్యులు తప్పనిసరిగా తెలియజేస్తారు. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని అప్పుడు చెప్పాము, ఇప్పుడు కూడ తెలియచేస్తున్నాను. కోపరేటివ్ లోన్సు గురించి అడిగారు. బ్యాంకుస్ రీసెటిల్‌మెంటు చేస్తున్నాయి. కోపరేటివ్ లోన్సుగురించి పరిశీలించి నాబార్డు వాళ్ళకు రీఫైనాన్సు గురించి కొన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయి. తప్పనిసరిగా వాటిని టేకప్ చేస్తాము త్వరలో వాటన్నింటిని పరిష్కారం చేస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- కోపరేటివ్ రుణాలు పోయిన సంవత్సరం, అంతకు ముందు సంవత్సరమని......

(అంతరాయం)

(2) మెదక్ జిల్లాలోని జిన్నారంలో దళితులు, బలహీనవర్గాలవారిపై దౌర్జన్యాల గురించి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, మెదక్ జిల్లా, జిన్నారం మండలంలోని మాదారం గ్రామంలో తేది 6-3-98నాడు ఎమ్.డి.ఓ.గారు ఆ గ్రామాన్ని సందర్శించారు. వారు డ్వాక్రా గ్రూప్‌కు చెందిన దళిత స్త్రీలను, మహిళా మండల స్త్రీలను సమావేశము ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో కాంగ్రెసు పేరుతో చెలామణి అవుతున్న ధశరధ్ సింగ్, ఇంకా ఇద్దరు, ముగ్గురు సింగులు బాగా త్రాగివెళ్ళి వాళ్ళను విపరీతంగా బూతులు తిడుతూ, ఆ సమావేశం నడవకుండా చేస్తే ఎమ్.డి.ఓ.గారు వాపస్ వెళ్ళిపోయారు. దళిత వర్గానికి చెందిన స్త్రీలు సి.ఐ.గారికి, రామచంద్రాపురం డి.ఎస్.పి.గారికి కూడ పిటీషన్ ఇవ్వడం జరిగింది. దానిమైన వారు ఆరవ తారీఖున అప్లికేషన్ ఇస్తే దాని ప్రస్తావనే లేదు. వారిమీద చర్యలు లేవు. దాని పర్యవసానంగా తే. 13-3-98 రాత్రి నాలుగు గంటలకు వారు నిద్రలో ఉన్నప్పుడు దళితులమీద, బలహీనవర్గాలమీద సత్యనారాయణ సింగ్, ప్రతాప్ సింగ్, బలరామ్ సింగ్, లక్ష్మణ్ సింగ్, యాదయ్య ఇంకా కొంతమంది వెళ్ళి, వారిమీద మారణాయుధాలతో (గొడ్డళ్ళు మొదలైన వాటితో) దాడిచేసి, దర్వాజాలు విరుగగొట్టి, వాళ్ళందరిని గాయ పరిచారు. గండయ్య అనే అతను ఒక ఇంటిలో దాక్కొని ఉంటే ఆ ఇంటిమీద దాడిచేసి, అతనిని బయటకు లాగి కొడితే అతను అన్‌కాన్షియస్ అయ్యాడు. ఆ సంఘటనలో మొత్తం 11 మంది గాయపడితే వారిని గాంధీ ఆసుపత్రికి తీసుకువెళ్ళడం జరిగింది. గండయ్య అనే వ్యక్తి మరణించాడు. 3, 4 రోజుల తరువాత రామయ్య అనే

వ్యక్తికూడా మరణించాడు. హోమ్ మినిస్టరుగారు వాళ్లను స్వయంగా చూడడం జరిగింది. ఆయన చనిపోయిన వారిని కూడా చూడడం జరిగింది. అయినప్పటికి పోలీసులు వాళ్లు తప్పుడు రిపోర్టు ఇచ్చారని అన్నారంటే, పోలీసు వ్యవస్థ ఎంత దిగజారిపోయిందో మీరు
1.40 మ. అర్థం చేసుకోవాలి. హోమ్ మినిస్టర్ దగ్గరే కూడ రిపోర్టు ఉన్నది. ఎంత దారుణం ఇది? విచారణ జరపకుండా, విశ్లేషణ చేయకుండా నామమాత్రంగా రిపోర్టు వ్రాసి పంపడం జరిగింది. హోం మినిస్టరుగారు స్వయంగా ఎస్.పి.కి చెప్పారు, వెంటనే ఆ గ్రామానికి వెళ్లి దళితవర్గాలపై, దళిత వర్గాల స్త్రీలపై ఎవరు దౌర్జన్యానికి పూనుకొన్నారో విచారణ చేసి వారిని అరెస్టు చేయండి అని నాముందే హోం మినిస్టరుగారు ఎస్.పి.కి చెప్పినా వారు వెంటనే అక్కడికి వెళ్లలేదు. వారు అక్కడికి ఎప్పుడు వెళ్లారంటే నేను రూల్ 304 క్రింద నోటీసు ఇచ్చిన తరువాత, ఇక్కడినుంచి మీరు డిపార్ట్‌మెంట్‌కు పంపిన తరువాత మాత్రమే అక్కడికి వెళ్లి విచారణ ప్రారంభించారు. ఇది ఎంత నిర్లక్ష్య భావమో పరిస్థితిని మీరు గమనించవలసిన అవసరం ఉంది. 11 మంది గొడ్డళ్లవేటుకు గురై, అందులో ఇద్దరు చనిపోతే ఇందులో ఏం వ్రాశారో చూడండి – షెడ్యూలు కులాల వారిపై దౌర్జన్యం జరిగిన సంఘటనలు ఏమీలేవట. ఏం రిపోర్టు ఇది? ఈ రకంగా ఎస్.పి.గారు రిపోర్టు ఇస్తారా? కలక్టరుగారు రిపోర్టు ఇస్తారా? బాధ్యతా రహితంగా ప్రవర్తించిన సి.ఐ.పై ఏం చర్య తీసుకొంటారు? సి.ఐ.గారికి, రామచంద్రాపురంలో వున్న డి.ఎస్.పి. బుచ్చిరెడ్డిగారి దగ్గరికి దళిత స్త్రీలు వెళ్లి మామీద అత్యాచారం చేశారని పిటిషన్ ఇస్తే ఇంతవరకూ దానిపై విచారణలేదు. 13వ తేదీనాడు అక్కడ జరిగిన దుర్ఘటనపై అధికారులు రిపోర్టు ఇవ్వడం జరిగింది. అందులో ఏమన్నారంటే షెడ్యూల్ కులాలపై దౌర్జన్యం జరిగిన సంఘటనలు ఏమీలేవు, సదరు గ్రామంలో ముఠా తగాదాలవల్ల షెడ్యూల్ కులాలకు చెందిన ఇద్దరు వ్యక్తులకు గాయాలు తగిలినందువల్ల మరణించారు అన్నారు. గాయాలు తగిలినందువల్ల మరిణించారా? ఏం రిపోర్టు ఇది? ఈ రిపోర్టు ఎట్లా ఇచ్చారు? హోం మినిస్టరుగారు స్వయంగా గాయపడ్డవారిని, చనిపోయినవారిని చూశారు. ఇంత జరిగినా రిపోర్టు ఈ విధంగా ఇచ్చారు కాబట్టి ఈ సంఘటనపై సంపూర్ణంగా విచారణ జరగవలసిన అవసరం ఉంది. నిర్లక్ష్యంగా వున్న పోలీసు అధికారులపై – సి.ఐ.పై, డి.ఎస్.పి.పై చర్య తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. దళిత వర్గాలవారు పిటిషన్ ఇచ్చినా దానిపై ఏ చర్యా తీసుకోలేదు. చనిపోయిన జంగయ్య, రాములు దళిత వర్గానికి చెందినవారు. దెబ్బలు తగిలిన రామయ్య, సత్యనారాయణ, నగేష్, సురేష్, రాములు, బాలాజీ సింగ్, మురళి, బాలయ్య – వీరిలో సుమారు 75 శాతం మంది దళిత వర్గానికి చెందినవారు. బలహీనవర్గాలకు చెందినవారు ముగ్గురు, నలుగురు మాత్రమే ఉన్నారు. 13వ తేదీనాడు దళిత స్త్రీలపై కూడా దౌర్జన్యం జరిగిందని పిటిషన్ ఇచ్చినా చర్య తీసుకోలేదు, దాని కాపీ నేను తీసుకొని పెట్టుకొన్నాను. దౌర్జన్యం ఎవరెవరు చేశారో నేను మీకు స్పష్టంగా చెప్పదలచుకొన్నాను. వారు ఏదోవిధంగా తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారు. అందువల్ల ఈ సంఘటనపై విచారణ జరిపేందుకు, నిజాలను తెలుసుకొనేందుకు ఎస్.సి. శాసనసభ్యులతో కూడిన ఎస్.సి. కమిటీని ఈ రెండు రోజులలో ఆ గ్రామానికి

పంపించండి అని నేను డిమాండ్ చేస్తున్నాను. ఇక హత్యకు గురైనవారి కుటుంబాలవారికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున, అదేవిధంగా గాయపడ్డవారికి కూడా హోం మినిస్టరుగారుగాని, ముఖ్యమంత్రిగారుగాని ఆర్థిక సహాయం ప్రకటించాలని కోరుతున్నాను. ఇకపోతే ఈ సంఘటనపై సి.బి.సి.డి.చే విచారణ జరిపించాలి. ఎస్.సి. కమిటీవారిని అక్కడికి పంపించి వాస్తవాలు తెలుసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే అక్కడి అధికారులు పక్షపాతం చూపిస్తున్నారు, రిపోర్ట్సు బాధితులకు వ్యతిరేకంగా వుంది, మనను మిస్‌లీడ్ చేస్తున్నారు. అని మనవిచేస్తున్నాను. అసలు ఈ సంఘటన ఎందుకు జరిగింది అంటే ఆ గ్రామ ప్రజలలోని దళితులు, బలహీన వర్గాలవారు 80 శాతంమంది తెలుగుదేశానికి ఓటు వేశారు, ఇది అక్కడి అగ్ర కులాలవారికి నచ్చడంలేదు, అందుకే దౌర్జన్యం చేయడం జరిగింది. కాంగ్రెస్ పేరుతో వెలమబి అయ్యేవారు ఈ దాడికి మూలకారకులు. అందువల్ల నేను జనార్ధన్‌రెడ్డిగారికి మనవి చేసేది ఏమిటంటే వారు కాంగ్రెస్‌వారు కాకపోవచ్చు. కాని కాంగ్రెస్ పేరుతో వెలమబి అవుతున్నారు. కాబట్టి ఈ హత్యలకు కారకులైన వారిపై కఠినమైన చర్య తీసుకోవలసిన అవసరం వుంది, వారిపై కఠినమైన చర్య తీసుకోవడమే కాక బాధితుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ, ఈ డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, నేను గవర్నమెంట్ ఇచ్చిన రిపోర్ట్సుమీదనే చెప్పదలుచుకొన్నాను. ఎందుకంటే అక్కడి ఫ్యాక్ట్సు ఏమిటో నాకు కూడా వివరాలు తెలియవు. గవర్నమెంట్ ఇచ్చిన రిపోర్ట్సులో ఏం పేర్కొన్నారంటే ఇద్దరూ నేరస్థులేనట. ఆయన చెప్పింది ఏమిటంటే ఇరు పక్షాల కార్యకర్తలూ అపరాధులే, వారిపై కేసులు నమోదు చేయడమైంది అన్నారు. చనిపోయినవారు దళితులు అంటారు, కొందరికి సింపుల్‌గా గాయాలు తగిలాయి అంటారు.- ఇలా చెప్పడంవల్లే అనుమానం వస్తున్నది. ఇద్దరు చనిపోయారు, వారికేమో సింపుల్‌గా ఇంజూరీస్ అయ్యాయి, ఇద్దరూ నేరస్థులే అని...

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా.......

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- వెంకటరెడ్డిగారు డైవర్ట్సు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అసలు ఇది ఎట్లా వుంది అంటే 'తమలపాకుతో నేనొకటంటే తలుపు చెక్కతో నే రెండంటా'. అని అన్నట్లుగా ఉంటే, అధ్య. ఇది సమానం అన్నట్లుగా వుంది ఈ తీర్పు. అందువల్ల అధికారులు కూడా ఈ రకంగా వ్రాయడం సవ్యంగాలేదు. నేను మంత్రిగారిని కోరేది ఒక్కటే. ఇక్కడినుంచి ఒక అధికారిని పంపించి వాస్తవాలేమిటో విచారణ జరిపించండి. ఇద్దరు దళితులు చనిపోయారు. షెడ్యూల్ కులాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు గాయాలు తగిలినందువల్ల మరణించారు అని చెపుతున్నారు. అయినాసరే ఇది షెడ్యూల్ కులాలమీద జరిగిన ఎట్రాసిటీస్‌కాదు అని మరో వైపు చెపుతున్నారు. "అంటే ఈ రకంగా మీరు

చెప్పడంలోనే పరస్పర విరుద్ధమైన లక్షణాలు ఉన్నాయి. అందువల్ల షెడ్యూల్ కులాల శాసనసభా కమిటీని అక్కడికి పంపి విచారణ జరపించండి అని విఠల్‌రెడ్డిగారు కోరుతున్నారు. అందువల్ల అట్లా విచారిస్తే అభ్యంతరం లేదు. కాదంటే సి.బి.సి.ఐ.డి.చే విచారణ జరిపించినా అభ్యంతరంలేదు. లేదంటే ఇక్కడినుంచి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను పంపించి విచారణ జరిపించినా బాగానే వుంటుంది. ఇద్దరు చనిపోయిన పరిస్థితులలో ఈ సంఘటనను మీరు సీరియస్‌గా తీసుకొన్నట్లు కనిపించడంలేదు. సీరియస్‌గా తీసుకోకపోవడం సవ్యంగాలేదు. వారికి దెబ్బ తగిలింది, వీరికి దెబ్బలు తగిలి చనిపోయారు – ఈ రెండూ సమానమే అని చెప్పే పద్ధతి సవ్యంగాలేదు. కాబట్టి దీనిని సీరియస్‌గా తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

1.50 మ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఎం.డి.ఓ.గారు వచ్చినప్పుడు రెండు వర్గాల వారు అక్కడికి వెళ్ళారు. కాంగ్రెసువారు, సి.పి.ఐ.వారు, వేరే పార్టీవారు కూడా వచ్చారు. అక్కడ ఎం.డి.ఓ.గారి దగ్గర చర్చలు జరిగిన తరువాత వెళ్ళిపోయారు. ఏదైనా కూడా విఠల్‌రెడ్డిగారు చెప్పింది ఏమిటంటే, హోం మినిష్టరుగారు ఎస్.పి.గారికి చెప్పారు. విఠల్‌రెడ్డిగారు చెప్పేది వింటె, కాంగ్రెసువారు కనిపించకుండా పోతారు. కొద్దిగా న్యాయం వుండాలి. ఇది కాంగ్రెసు, సి.పి.ఐ. రెండువర్గాల మధ్య జరిగిందని చెప్పడం జరిగింది. ఇందులో కాంగ్రెసువారు కూడా గాయపడ్డారు. నలుగురు గాంధీ హాస్పిటల్‌కు పోతే వారిని అడ్మిట్ చేసుకోకుండా ఔట్‌పేషంటుగా ట్రీట్‌మెంటు ఇచ్చి పంపించారు. సింపుల్ ఇంజూరీస్‌కాదు; సీరియస్ ఇంజూరీస్ అయ్యాయి. తలలు పగిలాయి. 28 మంది కాంగ్రెసు వారిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో దళితులు కూడా వున్నారు. దీనికి కలర్ ఇచ్చి ఎస్.సి., ఎస్.టి. ఎట్రాసిటీస్ క్రింద వేధించాలనే ప్రయత్నం చేస్తున్నారు. వేరే ఏమీకాదు. కాంగ్రెసు వారికి కూడా గాయాలు అయ్యాయి. దెబ్బలు తగిలాయి. 28 మందిని అరెస్టు చేశారు. ఇంకా 23 మందిని అరెస్టు చేస్తామంటున్నారు. సి.పి.ఐ. వారిని ఎవరిని అరెస్టు చేయలేదు. హోం మినిస్టరుగారు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. కందుకూరులో కూడా అదే గొడవ జరిగింది. మినిష్టరుగారు అక్కడికి వెళ్ళలేదు. లూటీలు జరిగితే ఇళ్ళు తగలబెడితే, నష్టం జరిగితే అక్కడికి వెళ్ళలేదు. ప్రెస్ కాన్ఫరెన్సులో – సెక్రటేరియట్‌లో చెప్పడం జరిగింది. కంప్లయింటు ఇవ్వలేదు కాబట్టి, నేను ఏమీ చేయలేదు అన్నారు. కాంగ్రెసు కార్యకర్తలపై దౌర్జన్యం జరిగింది. కొట్టడం జరిగింది. అరెస్టు చేయడం జరిగింది. వారిలో బీదవారున్నారు – హరిజనులున్నారు. నలుగురు గాయాలైనవారున్నారు. గాయాలు చేసిన సి.పి.ఐ.వారిని వెంటనే అరెస్టు చేయలేదు. దీనిని సీరియస్‌గా తీసుకోవాలి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– 302 కింద కేసు పెట్టారా లేదా? దేనికింద అరెస్టు చేశారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– స్పీకర్‌సార్, ఇప్పుడు మాకు ఏ అనుమానంగాని, భయంగానివుందో అది నిజమని రుజువు అయింది. విఠల్‌రెడ్డిగారు అంతా సవివరంగా చెప్పిన తరువాత శ్రీ జనార్ధన్‌రెడ్డిగారు దానికి తమ పద్ధతిలో తమ అభిప్రాయం చెప్పారు. ఏ రిపోర్టు అయితే పోలీసుశాఖ ద్వారా ప్రభుత్వానికి అందిందో ఆ రిపోర్టు నిష్పక్షపాతమైంది కాదు, అవాస్తవాలను చిత్రీకరించినట్లుగా వుంది. ఇరు పక్షాలమీద చర్య తీసుకుంటున్నామని 'మసిబూసి మారేడు కాయ చేసినట్లు' కనిపిస్తున్నది. మా ఛార్జి విఠల్‌రెడ్డిగారు స్పష్టంగా చెప్పారు. దళితులపై కక్షతో స్థానికులు కొంత మంది అన్యాయంగా, అక్రమంగా, అందులో, మహిళలపై దాడికి పూనుకున్న దీనిని యీ శాసనసభ చాలా సీరియస్‌గా తీసుకుని చర్చిస్తున్నప్పుడు మరి దాని గురించి ఏదో ఆషామాషీగా తీసుకోకూడదు. నలుగురిని, ముగ్గురిని అరెస్టు చేయండి; అనికాదు. దానికి మరింత ప్రాముఖ్యత వచ్చింది. వాస్తవంగా నేను కోరేది ఏమిటంటె, మా పార్టీ పక్షాన మీరు యీ రిపోర్టుపై ఆధారపడ కుండా సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరి పెట్టిస్తారా? మీరు ఎందుకు సోషల్‌వెల్ఫేర్ శాఖకు పంపించారు. జుడీషియల్ ఎంక్వయిరి పెట్టించండి? న్యాయం జరుగుతుంది; సత్యం బయట పడుతుంది. అప్పుడు తగిన కేసులు పెట్టండి? దళితులపై, బీదవారిపై ఇంత దుర్మార్గమైన హింస జరిగిన తరువాత – ఇద్దరి నిండు ప్రాణాలుపోయిన తరువాత, రాజకీయచర్చకు, అవకాశంలేదు. రాజకీయపార్టీలు, వీరిద్దరిని అరెస్టు చేయడంకాదు; ఏ పార్టీవారు అయినా కఠినంగా శిక్షించాలి. ఎంక్వయిరి ఏజెన్సీని మార్చేసి, అది సాధ్యం కాకుంటె, జుడీషియల్ ఎంక్వయిరి పెట్టించాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఎలక్షన్స్ జరిగిన తరువాత కొన్ని ఘర్షణలు జరుగుతూనే వుంటాయి. యీ ఘర్షణ అనేది ఎందుకు ప్రారంభం అయిందో ఎంక్వయిరి చేస్తేగాని తెలియదు. కాంగ్రెసువారుగాని, సి.పి.ఐ.వారు గాని కేవలం ఒక వర్గానికి నాయకత్వం వహిస్తారనడం పొరపాటు. ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు సర్యైందికాదని మేము కూడా స్పష్టంగా తెలియచేస్తున్నాము. ఎందుకంటె, దళితులు కాంగ్రెసులో, సి.పి.ఐ.లో, అన్నిపార్టీల్లో వుండవచ్చు. కాని అక్కడ జరిగిన సంఘటనను అర్థం చేసుకోవాలి. అందులో ఎవరి ప్రేరణ వుంది? ఎవరు యీ దళితులపై అత్యాచారాలు చేశారు; హత్యలు చేశారు; వారిని ఎందుకు అరెస్టు చేయలేదు అనేది స్పష్టంకావాలి. వారిపై పెట్టిన కేసులు స్పష్టంగా చెప్పలేదు. 302 – 307 కింద పెట్టారా? లేకపోతే ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీస్ కింద అరెస్టు చేశారా? సున్నితంగా ఆలోచించాలి. కొన్ని సందర్భాలలో దళితులపై అత్యాచారాలు జరుగుతున్నాయి. మిగతా గ్రామాల్లో కూడా కొట్టారని శ్రీ జనార్ధన్‌రెడ్డిగారు చెప్పారు. కందుకూరులో జరిగిన సంఘటన కూడా అదే. ఒకదగ్గర వారు బాధ్యులు; ఒక దగ్గర వీరు బాధ్యులు అవుతారు. వున్న వివరాలను డిపార్టుమెంటువారు సక్రమంగా ఇవ్వలేదు. హోం మినిష్టరుగారు తెలుపుతున్నప్పుడు యీ రిపోర్టు తప్పుగా వుండకూడదు. అసలు ఏరకంగా న్యాయం చేయించడానికి ప్రయత్నం చేస్తారు? దళితులకు న్యాయం చేయగలుగుతామా అని అడుగుతున్నాను. న్యాయం చేయలేని పరిస్థితి ఎంది. ఆ స్థానిక పోలీసు కుమ్మక్కు

అయిపోయింది. ఏ పార్టీ అని చెప్పదలచుకోలేదు. సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరి ఎందుకు జరిపించడంలేదు. ఎవరు అయినా అరెస్టు చేయాలి. వివరణ ఇచ్చినపుడు ఏవర్గానికి చెందిందో స్పష్టంగా చెప్పాలి. దళితులపై జరిగినదానికి సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరి వేయాలి వారిని అరెస్టు చేయాలి.

శ్రీ వంకా సత్యనారాయణ:- పాయింటు ఆఫ్ ఆర్డర్ - హోం మినిష్టరుగారు స్టేటుమెంటు ఇచ్చారుగాని, దీనిపై శ్రీహరిగారి పేరు వుంది...

శ్రీ ఎ. మాధవరెడ్డి:- బలహీనవర్గాలపై అత్యాచారం జరిగిందని క్వశ్చన్ వేశారు. దానిని సోషల్‌వెల్ఫేర్ డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫర్ చేశారు. వారు సమాధానం తయారు చేశారు. హోం డిపార్టుమెంటు రిప్లయి ఇవ్వాలి కాబట్టి నేను చెపుతున్నాను.

అధ్యక్షా, 13-03-1998 తేదీన సి.పి.ఐ. మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పరస్పరం ఒకరికొకరు ఘర్షణకు దిగారని మెదక్ జిల్లా కలెక్టరు తెలియజేసినట్లు గౌరవ సభ్యులకు తెలియజేయడమైనది. ఇరు పక్షాల కార్యకర్తలు అపరాధులే. వారిపై కేసులను నమోదు చేయడమైనది. సి.పి.ఐ.కు చెందిన 11 మంది కార్యకర్తలలో ఇద్దరు కార్యకర్తలు చికిత్స పొందుతూ ఉండగా మరణించారు. కాంగ్రెస్-ఐకు చెందిన నలుగురు వ్యక్తులకు స్వల్పగాయాలు తగిలినందువల్ల వారిని ఔట్ పేషెంట్‌ల క్రింద చికిత్స చేసి పంపించారు. కాంగ్రెస్-ఐకు చెందిన 28 మంది నిందితులను అరెస్టుచేసి జ్యుడిషియల్ కస్టడీకి పంపడమైనది. మిగిలిన 23 మంది నిందితులను పట్టుకోవడానికి చర్యలు చేపట్టడ మయింది. వారు పరారీలో ఉన్నారు. అయితే సి.పి.ఐ.కి చెందిన నిందితులెవరినీ ఇంతవరకు అరెస్టు చేయలేదు.

అందువల్ల షెడ్యూల్డ్ కులాలవారిపై దౌర్జన్యం జరిగిన సంఘటనలేవీలేవు. అయితే సదరు గ్రామంలో ముఠాతగాదాలవల్ల షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు గాయాలు తగిలినందువల్ల మరణించారు. వాస్తవానికి నిందితులలో కొంతమంది షెడ్యూల్డ్ కులాలవారికి చెందిన వారుకూడా ఉన్నారు.

పోలీసులు సమయానికి జోక్యం చేసుకొని, అవసరమైన చర్య తీసుకున్నారు. సదరు గ్రామంలో ప్రస్తుతం పరిస్థితి ప్రశాంతంగా ఉన్నది. పరిస్థితిని ఎప్పటి కప్పుడు గమనించడమౌతుంది.

2:00 మ. ఈ 304 రూల్ సందర్భంగా గౌరవ విఠల్‌రెడ్డిగారు, రాఘవరెడ్డిగారు, జనార్ధన్ రెడ్డిగారు, బాల్‌రెడ్డిగారు జరిగిన సంఘటన మీద చాలా విషయాలు వివరించారు. 13వ తేదీన జరిగింది. 14వ తేదీ ఉదయం విఠల్‌రెడ్డిగారు ఉదయం గం. 6.30 లకు నావద్దకు వచ్చి చెప్పడం జరిగింది. ఎస్.సి.లమీద దాడి జరిగింది, ఒకరు సీరియస్‌గా ఉన్నారు, హాస్పటల్‌లో జాయిన్ చేశారు అంటే నేను వెంటనే గాంధీ హాస్పటల్‌కు వెళ్ళాను.

ఒకరు అప్పటికే చనిపోయారు. మిగతా వారికి సీరియస్‌గా గాయాలు తగిలాయి. సంబంధిత డాక్టర్స్‌కు చికిత్స చెయ్యాలని చెప్పాను. సి.పి.ఐ. కార్యకర్తలను చూశారని, కాంగ్రెస్ వారిని చూడలేదని జనార్ధన్‌రెడ్డిగారు అన్నారు. అవుట్ పేషెంట్స్‌గా జాయిన్ చేశారని అన్నారు. వాస్తవంగా ఎవరున్నా, ఏ పార్టీ వారు ఉన్నా, చూసే బాధ్యత నా మీద ఉంది. అక్కడ సి.పి.ఐ.వారు మాత్రమే ఉన్నారు. చూడడం జరిగింది. అంతే తప్ప తెలుగుదేశం అనో, సి.పి.ఐ. అనో, కానంగ్రెస్ అనో చూడడంలేదు. జనార్దన్‌రెడ్డిగారికి తెలుసు. రెండున్నర సంవత్సరాలలో హోం మినిస్టర్‌గా నేను పక్షపాతవైఖరి చూపలేదు. అందుకే రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి చక్కగా ఉంది. కంట్రోల్‌లో ఉంది. మతకల్లోలాల విషయం చూస్తే వారి 5 సంవత్సరాల పరిపాలనను మా పాలనతో పోల్చి చూడమనండి. వారి పాలనలో హోం మినిస్టర్స్‌తో, నాతో పోల్చి చూడండి. ఆత్మవిమర్శ చేసుకోవాలి. గౌరవ సభ్యులు చెప్పారు. జరిగిన సంఘటన చూస్తే, లోకల్ పోలీసు న్యాయం చెయ్యడం లేదని, సి.బి.సి.ఐ.డి.కి ఇవ్వాలని అన్నారు. తప్పకుండా, వెంటనే సి.బి.సి.ఐ.డి.కి ట్రాన్స్‌ఫర్ చెయ్యడం జరిగింది. అన్నిపార్టీల సభ్యులు న్యాయం జరగాలని చెప్పారు. దానికోసం సి.బి.సి.ఐ.డి.కి ట్రాన్స్‌ఫర్ చేస్తాము. ఎస్.సి. వెల్‌ఫేర్ అసెంబ్లీ కమిటీ ఉంది. అంతా ఒప్పుకుంటే వారు అక్కడకు వెళ్లి చూడడానికి అభ్యంతరంలేదు. ఎస్.సి. అట్రాసిటీస్ యాక్టు క్రింద కాంపెన్‌సేషన్ ఆ కుటుంబాలకు ఇస్తాము. తప్పకుండా సి.బి.సి.ఐ.డి.కి ఇచ్చి న్యాయం జరిగేట్లు ఈ ప్రభుత్వం చూడడం జరుగుతుంది. 302 నేరం క్రింద కేసు బుక్ చేశాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రెండు వైపులా దళితులు ఉన్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఎస్.సి. అట్రాసిటీస్ యాక్టు క్రింద వారికి ఆర్థిక సహాయం చేస్తాము. మిగతా వసతులు కల్పిస్తాము.

ఛైర్మన్:- సభ రేపు ఉదయం గం. 9.00 వరకూ వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి 26.3.98 ఉదయం గం. 9.00లకు సమావేశం అయ్యేందుకుగాను మధ్యాహ్నం గం. 2.02 నిమిషాలకు వాయిదా పడింది.)

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."